R. S

పరమసంత్ పరమదయాల్

పండిత్ ఫకీర్‌చంద్‌జీ మహారాజ్

K. R.

N. Z. B.

# సత్సంగ సుధ

(నాలుగవ భాగం)

అనువాదం:

**జ్యోతిరాణి**

ప్రోత్సాహకులు:

**దయాల్ స్వరూప్ ఆనందరావు మహారాజ్**

**దయాల్ శివమంగళ్‌సింగ్ మహారాజ్**

పరమసంత్ పరమదయాల్
పండిత్ ఫకీర్‌చంద్‌జీ మహారాజ్

# సత్సంగ సుధ

## (నాలుగవ భాగం)

అనువాదం:

**జ్యోతిరాణి**

ప్రోత్సాహకులు:

**దయాల్ స్వరూప్ ఆనందరావు మహారాజ్**

**దయాల్ శివమంగళ్‌సింగ్ మహారాజ్**


ప్రతులకు :

**శివ సాహిత్య ప్రకాశన మండలి**

రాధాస్వామి సత్సంగ భవనం
ప్లాట్ నెం. 7, ఏ.ఓ.సి. గేట్, వెస్ట్ మారేడ్ పల్లి
సికింద్రాబాద్



దాతా దయాల్ మహర్షి శివవ్రత్‌లాల్ మహారాజ్



పరమసంత్ పరమదయాల్
పండిత్ ఫకీర్‌చంద్‌జీ మహారాజ్



దయాల్ ఆనందరావు మహారాజ్

# ఇందులో . . . .


| క్రమ సంఖ్య | అంశం | పేజి |
|---|---|---|
| 1. | మంగళాచరణం | [vii] |
| 2. | జ్ఞాన విచారం | [viii] |
| 3. | చేతావని | [viii] |
| 4. | మానవతా పతాకం | [ix] |
| 5. | ఆణిముత్యాలు | [xi] |
| 6. | మానసిక జీవనం | 1 |
| 7. | పరమదయాళుని ప్రబోధనలు | 3 |
| 8. | ప్రార్థన | 11 |
| 9. | రక్షాబంధనం | 14 |
| 10. | అనుభవ జ్ఞానప్రకాశం | 19 |
| 11. | తనువు, మను, అర్పణ చేయటం | 33 |
| 12. | శ్రేష్ఠమైన సంతానం | 39 |
| 13. | మనసా, వాచా, కాయా, కర్మణ, పవిత్రత (సత్‌సనాతనధర్మం) | 45 |
| 14. | ఎన్నికలు | 53 |
| 15. | బసంత పంచమి | 61 |

# మంగళాచరణము

మంగళం గురుదేవ మూరతి, మంగళం పదపంకజం
మంగళం అవ్యక్త అనుపమ, మంగళం భవగంజనం

మంగళం ధుర్ పద నివాసీ, మంగళం సత్ ఆసనం
మంగళం నిర్వాణ సద్గతి, మంగళం జనరంజనం

మంగళం జ్ఞానాస్వరూపమ, మంగళం ఆనంద రూప్
మంగళం చైతన్య సదనమ, మంగళం సత సత్యభూప్

మంగళం యోగేంద్ర మాయా, తీత మంగళ దాయకం
మంగళం సంసార సారమ అద్భుతం ముని నాయకం

మంగళం త్రైగుణ రహిత అపరోక్ష ప్రోక్ష నివాసనం
మంగళం త్రైకాల జ్ఞాతా మంగళం భవనాశనం

ఆది కారణ మూలకారణ మధ్య ఆది అనంతజో
మంగళం కరుణా సదన శుభ తత్వ పరమ జగత్ప్రభో

ఆప్ ప్రగటే ఇస్ జగత్ మే జీవ కాజ్ సుధారనే
శబ్ద నావ బనాయ సుందర జీవ దుఃఖిత ఉబార్నే

ప్రాణ్ తన్ మన్ కర్మ వాణీ సబ్ హై అర్పణ్ లీజియే
మైహూఁ శరణాగత తుమ్హారా దాస్ అప్నా కీజియే

రాధాస్వామీ రాధాస్వామీ రాధాస్వామీ జప్ సదా
త్యాగ్ జగ్‌కే మోహ ధంధే పావుఁ భక్తీ సంపదా

# దాతాదయాళ్ పరమదయాళ్ మహారాజ్‌ను ఉద్దేశించి ఇచ్చిన జ్ఞాన విచారం

ఫకీరా రూప్ తేరా అతి ప్యారా ॥

తూ సత్ చిత్ ఆనంద్ కీ మూరత్, తూ తీనోఁ సే న్యారా ।
తేరీ గతి మతి బుద్ధిన జానే, అటక్ రహీ మంఝ్ ధారా ॥ 1 ॥ ॥ ఫకీరా ॥

కరమ్ కియా సత్‌కీ చఢా ఘాటీ, చిత్‌మే వివేక్ విచారా ।
సత్త్ చిత్త్ ఆనంద విలాసా, చహుఁ దిస్ హరష్ పసారా ॥ 2 ॥ ॥ ఫకీరా ॥

తీన్ త్యాగ్ చౌథే కో ధారే, సో సబ్ కా ఆధారా ।
ద్వంద్వ జగత్ త్రిపుటి కీ త్రికుటీ, ఛోడ్ చలా ఘర్‌బారా ॥ 3 ॥ ॥ ఫకీరా ॥

నహీఁ తూ దోయ్ న తీన్ చార్ హై నహీఁ తూ సహస్ హజారా ।
ఏక్ ఏక్ హై ఏక్ ఏక్ హై జానే జానన్ హారా ॥ 4 ॥ ॥ ఫకీరా ॥

ఏక్ అనేక్ కహాఁ హై తుఝ్‌మే యహ భీ భూల్ వికారా ।
రాధాస్వామి దయా రూప్ లఖ్ అప్‌నా, తూ వ్యాపక్ సంసారా ॥ 5 ॥ ॥ ఫకీరా ॥

# చేతావని

తూతో ఆయా నర్ దేహీమే ధర్ ఫకీర్ కా భేశా ।
దుఃఖీ జీవ్ కో అంగ్ లగాకర్ లేజా గురు కీ దేశా॥ 1

తీన్ తాప్ సే జీవ దుఃఖీహై నిబల్ అబల్ అజ్ఞానీ ।
తేరా కామ్ దయా కా భాయీ నామ్ దాన్ దే దానీ ॥ 2

తేరా రూప్ హై అద్భుత్ అచరజ్ తేరీ ఉత్తమ దేహీ ।
జగ్ కళ్యాణ్ జగత్ మే ఆయా పరమదయాల్ సనేహీ ॥ 3

జో ఫకీర్ మోహే దర్శన్ దేవే అప్నా భాగ్ సరాహూఁ ।
అపనీ తన్ కీ చామ్ కీ జూతి పగ్ ఫకీర్ పహనావూ ॥ 4

మై నహీ రామ కృష్ణ కా సేవక్ ఈశ బ్రహ్మ నహీఁ జానూ ॥
మై ఫకీర్ కా నామ్ దివానా సబ్ సే బఢ్‌కర్ మానూ ॥ 5

# మానవతా పతాకం / మానవతా కే ఝండే . . .

మానవతా కే ఝుండే, కర్ జోడ్ కరే ప్రణామ్ ।

1. ప్రాణి మాత్ర్ కా ఏక్ నిశాన్ । మానవతా కీ శాన్ గుమాన్ ॥
ఏక్ మాలిక్ కీ సబ్ సంతాన్ । జుగ్ జుగ్ ఉడే ఊంచే అసమాన్ ॥
తూ ప్రాణ్ హై సబ్‌కా, తన్ మన్ ఆత్మ రామ్ ।
మానవతా కే ఝుండే కర్ జోడ్ కరే ప్రణామ్ ॥

2. వహ మాలిక్ అత్యంత మహాన్ । పా న సకా కోయీ ఉస్ కా థాన్ ॥
తుర్ఝుకో బాంటా టుకడే ఆన్ । మానవ కీ మానవ లే జాన్ ॥
అంధకార కే బస్ మే । బన్ గయే ధర్మ తమామ్ ।
మానవతా కే ఝుండే, కర్ జోడ్ కరే ప్రణామ్ ॥

3. జబ్ దేఖా తేరా యహ హాల్ । మా వసుంధరా హుయీ బేహాల్ ॥
దయా ఉమడీ పురుష అకాల్ । ప్రగటే జగ్ మే పరమ దయాల్ ॥
భూతల్ గాడా తుమ్ కో, మానవతా కే నామ్ ।
మానవతా కే ఝుండే, కర్ జోడ్ కరే ప్రణామ్ ॥

4. ఏ మానవ్ తూ మానవ్ బన్ । హిందూ ముసల్‌మాన్ న బన్ ॥
మాలిక్ బస్ రహా సబ్ తన్ । జన్ కీ సేవా కర్ సో జన్ ॥
నిజ పరివార్ కీ సేవా, భక్తి హై నిష్కామ్ ।
మానవతా కే ఝుండే, కర్ జోడ్ కరే ప్రణామ్ ॥

5. సచ్చరిత్రతా కే మార్గ్ ఆ । ఆశావాదీ ఖ్యాల్ బనా ॥
సహిత్ వివేక్ ధర్మ కమా । ఫిర్ మాలిక్ కో సకేగా పా ॥
జీ అవుర్ జీనే దో, తూ ఉడ్‌తా దే పైగామ్ ।
మానవతా కే ఝుండే, కర్ జోడ్ కరే ప్రణామ్ ॥

6. రంగ్ తీన్ సే శోభా వాన్ । బ్రహ్మ, జీవ్ అవుర్ మాయా జాన్ ।
సత్, చిత్ ఆనంద్ కీ ఖాన్ । భారత్ వర్ష్ కీ యహీ నిశాన్ ॥
నీచే ఇస్ కే ఆవే, జీవ త్రిలోకీ ధామ్ ।
మానవతా కే ఝుండే, కర్ జోడ్ కరే ప్రణామ్ ॥

7. చమకే సూరజ్ తీన్ కమాల్ । కబీర్ సాహెబ్, నానక్ కృపాల్ ॥
రాధాస్వామి శివ దయాల్ । మానవతా కా దియా ఖ్యాల్ ॥
భూలోక్ ఉడానా తుమ్ కో, యహ పరమదయాల్ కా కామ్ ।
మానవతా కే ఝుండే, కర్ జోడే కరే ప్రణామ్ ॥

8. యుగ్ యుగాంతర్ ఝుల్తా రహ । మానవ సేవా కర్తా రహ ॥
రాగ్ ఏక్తా గాతా రహ । దయా దయాల్ కీ పాతా రహ ॥
సుఖ్ పావే సంసారీ, దిన్ దిన్ ప్రాతః శామ్ ।
మానవతా కే ఝుండే, కర్ జోడ్ కరే ప్రణామ్ ॥

9. మానవతా కే సంత్ నే ఆ । ఇన్సాన్ బనో! ఆదేశ్ దియా ।
జీవన్ కీ ఆధార్ శిలా । రోగ్ సోగ్ కీ ఏక్ దవా ॥
సందేశ్ మేరా పహుంచాదో, దేశ్ దేశాంతర్ నగర్ గ్రామ్ ।
మానవతా కే ఝుండే, కర్ జోడ్ కరే ప్రణామ్ ॥

10. అద్భుత్ ఝుండా జగ్ మే ఆయా । ఇన్సాన్ బనో ఇస్ నామ్ ధరాయా ॥
జగ్ కల్యాణ కా రూప రచాయా । ఇసే సంత్ సతగురు, వక్త్ బనాయా ॥
ఆవో భాయీ బహనో, సబ్ కరే ఇసే ప్రణామ్ ।
మానవతా కే ఝుండే, కర్ జోడ్ కరే ప్రణామ ॥

# పరమదయాల్ మహారాజ్ ప్రతి సత్సంగంలోనూ పంచిన ఆణిముత్యాలు

1. సదా శుభసంకల్పం చేయాలి.

2. నీకెవరిమీద విశ్వాసం కుదిరితే వారి నొక్కరినే పరిపూర్ణంగా విశ్వసించు. ఈ రోజు దేవిని, రేపు రాముని, ఎల్లుండి కృష్ణుని లేదా బాబాజీని కొలిస్తే రెంటన చెడ్డ రేవడివి అవుతావు.

3. నీ స్వార్థం కోసం ఎవరినీ మోసం, దగా చేయకూడదు.

4. అన్యాయంగా ఇతరుల సొమ్ము కైవసం చేసుకోకూడదు.

5. ఎవరి తిండి వారే సంపాదించుకుని తినాలి.

6. స్త్రీలే జాతి నిర్మాతలు. సత్సంతానాన్ని కనండి.

7. సత్యమైన సత్పురుషుడైన సద్గురువు శరణు వేడుకోవాలి. దొంగ గురువుల నుండి తప్పించుకోవాలి.

8. నామం జపించే ముందు నీవు నిష్కల్మశుడవై, నిజాయితీపరుడవు కావాలి. మనసు పవిత్రంగా వుంచుకో. లేదా ఆ నామమే నిన్ను తినేస్తుంది. (నీయత్‌కో సాఫ్ రఖో).

9. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం అభ్యాసం చేయండి.

10. గురుచరణాలే ప్రకాశం. జ్ఞానం, బుద్ధి, వివేకాలే గురునామం. అంతరంలో ప్రకాశ దర్శనం చేసుకొనండి.

11. ప్రతి రోజూ దానం చేయండి. మీ పేదరికం దూరం అవుతుంది.

12. ఇళ్ళలో శాంతి నెలకొనేలా చూడండి. కలహాలు జరిగే ఇంట్లో ఏదో ఒక ఆపద, నష్టం సంభవిస్తుంది.

13. జైసా కరోగే వైసా భరోగే.

14. నీకేది లభించినా అది పూర్వజన్మలోనో లేదా ఇప్పటిజన్మలోనో చేసిన కర్మఫలమే తప్ప నిన్నెవ్వరూ సుఖపెట్టరు, కష్టపెట్టరు.

15. పూర్ణ విశ్వాసంతో గురువుని అంతరంగంలో దర్శింపచేసుకొని జనన మరణాల చక్రం నుండి విముక్తి పొంది నిజగృహానికి చేరడానికి యత్నించాలి.

16. నేనెవర్ని, ఎక్కడ నుండి వచ్చాను? ఎక్కడికి వెళ్తాను? అసలైన భగవంతుడెవరు? ఎక్కడుంటాడు? నిజగృహానికి నేనెలా చేరుకోగలను? అని ప్రతి మనిషీ ఆలోచించాలి.

17. గురువుని మనిషి అని భావించకు. ఆయన పరిపూర్ణ సర్వాధారుడైన పరమాత్ముడని భావిస్తేనే నీవు ఇహపరాలలో జయం పొందుతావు.

18. మానసిక, శారీరక బ్రహ్మచర్యాన్ని పాటించు.

19. మనస్సు, వాక్కు, కర్మల ద్వారా శుద్ధంగా పవిత్రంగా ఉండాలి.

20. మానవా! మనిషివి కమ్ము! ఇన్సాన్‌బనో !

21. క్షమ, ప్రేమ, శుభసంకల్పం, శరణాగతి, నిష్కామకర్మ, బ్రహ్మచర్య పాలన నిన్ను ఉద్ధరిస్తాయి.

22. సంత్ మతంలోకి రాదలిస్తే ముందుగా మాంసభోజనం, మద్యపానం, వ్యభిచారం, దొంగతనం వంటి అలవాట్లను విడిచిపెట్టు.

23. ఎవరికైనా బాకీ వుంటే వెంటనే ఇచ్చేయి. ఎగ్గొడితే ఆ పాపకర్మ నుండి నిన్ను ఏ దేవుడూ, ఏ గురువూ, ఏ సంత్ మహాత్ముడూ రక్షించలేడు. మరో జన్మలోనైనా ఈ ఋణాన్ని తీర్చుకోక తప్పదు.

24. సజ్జన సాంగత్యంలో ఉండాలి. మనమందరం ప్రకాశ స్వరూపులమే!

25. సత్యమైన పరమ తత్వాధారుని చేరుకోవాలనే తపన కలిగినవారే దుఃఖజీవులు, వారిని గురుదేశానికి తీసుకుపొమ్మని దాతా నన్ను ఆదేశించాడు.

# మానసిక జీవనం

# పరమదయాల్ ఫకీర్‌చంద్‌జీ మహారాజ్

# సత్సంగం

**(మనుష్యబనో-1972, సెప్టెంబర్ సంచిక నుండి)**

సంకల్పంతోనే భౌతిక పదార్థాల ఉత్పత్తి జరుగుతుంది. దేహం తయారైన తత్వాలతోనే మనసు కూడా తయారవుతుంది. దేహాన్ని తయారుచేసేవి స్థూలపదార్థాలైతే మనసును తయారుచేసే తత్వాలు సూక్ష్మపదార్థాలవి కావటమే రెండింటికీ గల తేడా. ఆహారం రుచిగా ఉందని ఎక్కువ తింటే ఆరోగ్యం పాడైపోతుంది. అదే విధంగా వ్యర్థమైన ఆలోచనలు, కామోత్తేజకరమైన విషయాలు మనసులోకి వస్తే మనస్సు రోగ గ్రస్తమవుతుంది. మనసును ఆరోగ్యంగా ఉంచడానికి ఉపాయంగా అజపాజప సాధనను సంతులు ఉపదేశించారు. ఆ సాధన ఫలితంగా తక్కువ ఆలోచించడం, శ్రేష్ఠమైన ఆలోచనలకే మనసులో తావివ్వడం సాధ్యపడుతుంది.

కామోత్తేజం కలిగించే ఆలోచనలలో నిమగ్నమై ఉండేవారు, మానసిక వ్యభిచారులు. అనవసరమైన అంశాల్ని మననం చేసేవారికి మానసికశాంతి దొరకదు. చిక్కులకు, ఆపదలకు గురవుతుంటారు.

'As you sow, so you reap' 'ఏ విత్తనం నాటితే దాని మొక్కలే ఉద్భవిస్తాయి'.... అన్న సామెత అక్షరాలా నిజం. ఇది ఎందరో మహానుభావులకి స్వానుభవానికి వచ్చింది. ఇక్కడ నాటటం అంటే ఆలోచించడమే. మెదడనే భూమిలో ఆలోచనా విచారాలే విత్తనాల వలె పనిచేస్తాయి. ఎటువంటి ఆలోచనలు మెదడులోకి రానిస్తే అటువంటి ఫలితాలనే పొందవలసి వస్తుంది.

ఇతరుల్ని ద్వేషించటం, చాడీలు చెప్పటం, పరులకి కీడు కలగాలని దుష్ట స్వభావంతో ఆలోచించటంవంటి వాటిని అంతరాంతరాలలో నాటినప్పుడు వాటి ఫలితాలు కూడా అనుభవించక తప్పదు. మానవుని కార్యకలాపాలకంటే అతని ఆలోచనలు, విచారాలే అధిక శక్తిమంతమైనవి. ఇవే స్థూల భౌతిక పదార్థాల్ని ఉత్పన్నం చేస్తాయి. అనుచిత, మలిన విచారాలకి మనసులో తావివ్వడమే ఆపదలు కలగడానికి కారణమని చెప్పి సంతులు కొన్ని నియమాలను రూపొందించారు.

(1) ఉత్తమమైన ఆలోచనా విచారాలకే మనసులో చోటివ్వాలి. (2) ప్రయోజనం కలిగించే అంశాల గురించే ఆలోచించాలి. (3) ఆకలి తీరే వరకే ఆహారం తీసుకోవాలి. (4) అవసరం ఉన్నంతవరకే పని చేయాలి. (5) నీ లక్ష్యం మేరకే, అవసరమైనంత వరకే ఆలోచించాలి.

నామాన్ని ఆశ్రయించిన వారు పై సిద్ధాంతాలను ఆచరించనప్పుడు వారికి ఏమీ లభించదు. అలాంటి వారు తమను తాము నష్టపరుచుకుంటూ, భ్రష్టుల్ని చేసుకుంటున్నారని చెప్పవచ్చు. ఎందుకంటే 'నామం' వలన ఇలాంటి వారి కోరికలు తీరవు. ఇందుకు తమ అజ్ఞానమే అసలు కారణమని తెలియక సంతుల వ్యక్తిత్వాన్ని, మహిమలని శంకించటం ప్రారంభిస్తారు. తిరస్కార భావనలతో గురువుల శిక్షణలపైనే ఆరోపణలు చేస్తారు. తప్పొప్పులు ఎంచుతారు. ఆలోచనా విచారాల సిద్ధాంతం ప్రకారం వారి ఆలోచనా విచారాలే వారిని నష్టపరుస్తాయి. ఆలోచనా విచారాలలో గల శక్తిని గురించి చాలా మందికి తెలియదు.

## జీవన శక్తి (బ్రహ్మచర్య) రక్షణ

శరీరాన్ని ఆరోగ్యవంతంగా, రోగాలకు దూరంగా, శాంతిమయ స్థితిలో ఉంచేందుకు కారణమైన జీవనశక్తిని అంటే బ్రహ్మ చర్యాన్ని వ్యర్థంగా నష్టపరచుకోకూడదు.

ఏ వ్యక్తి అయినా నామస్మరణ చేసినా, గురువుల దగ్గరికి వెళ్ళినా, వారి ఆదేశానుసారం అభ్యాసం చేసినా తన జీవనశక్తిని రక్షించుకోకుంటే శారీరక కష్టాలు దూరం కావు. ప్రాచీన కాలంలో వెలువడిన మహాగ్రంథాలు ఈ విషయాలనే సమర్థించటం గమనార్హం.

# పరమదయాళుని ప్రబోధనలు

(సాయీం కే సౌ-ఖ్యాల్ మనుష్యబనో-సెప్టెంబర్ 1993 సంచిక నుండి)

## 1. ఆలోచన

దృఢమైన, ప్రగాఢమైన ఆలోచన, భావన, సత్యమైన శ్రద్ధ, భక్తి, ప్రేమ, స్థిర సంకల్పం, దృఢవిశ్వాసం, తీవ్రమైనకాంక్షతో నువ్వే రూపంలో ఆరాధిస్తే ఆ రూపంలో భగవంతుడు నీకు దర్శనమిస్తాడు. నేను ఆరాధించిన రాముడు మానవ శరీరంలో నాకు కన్పించాలని నేను కోరుకునేవాణ్ణి. సంవత్సరాలతరబడి ఏడ్చేవాణ్ణి. ఆ భగవంతుడు నన్ను కరుణించి దాతాదయాల్ మహర్షి శివ్రవత్‌లాల్ జీ మహారాజ్ రూపంలో 1905లో నాకు దర్శనం ఇచ్చాడు. ఇదే విధంగా నీకు కూడా ఆ పరమపురుషుడు సాక్షాత్కరించవచ్చు.

" భావనా పక్కీ హో మన్ మే, పక్కా హీ విశ్వాస్ హో
క్యాం న అయిసే జన్‌కీ, ఇస్ జగ్ మే పూరీ ఆస్ హో
ఆస్ మే విశ్వాస్, అరు విశ్వాస్ విశ్వకీ ఆస్ హై
జిస్ మే యహ విశ్వాస్ హై, వహ కైసే జగ్ మే నిరాశ్ హో "

## 2. సంత్ మతం

రాధాస్వామి మతం లేదా సంత్ మతం అంటే ఏమిటి? కాంక్షల నుండి కాంక్షారాహిత్యులు కావటం - కోరికలనుండి విముక్తి పొంది నిష్కాములుగా మారటమే సంత్ మతం. శాస్త్రాలు కూడా ఇదే చెబుతాయి. ఇలాంటి దశలోనే జీవులు జనన మరణాల నుండి తప్పించుకోగలుగుతారు. ఇది మాటల గారడీ ఏ మాత్రం కాదు. మనస్ఫూర్తిగా కాంక్షారహితులు కావాలి. ఇలాంటి మానసిక నిష్కామతత్వమే, కాంక్షారాహిత్యమే ముక్తి. ఇది ఉచ్ఛస్థితి - మనసు ఉండని స్థితి. అక్కడ 'తనలో తానే' అన్న సూత్రం వర్తిస్తుంది. అదే సత్ పదం, అందుకే మనిషికి అవసరం.

" జిందగీ మే కర్‌లే అప్‌నీ, ఖ్వాహిశోన్ కా ఖాత్మా
వర్‌నా యహాం సే జాకే, ఆనా ఫిర్ ఉసే పడ్ జాయెగా,
జిసమ్ ఫానీ, దిల్ హై ఫానీ, రూహ ఫానీ హై అజీజ్
యహ సమఝ్ ఆయా తో హమ్ హై రాహ తో ఆరామ్ మే"

రాధాస్వామి మతం అంటే ఏమిటని ప్రశ్నించారు. వినండి! శరీరం, మనసు, ఆత్మ-సురత్‌ల జ్ఞానం ఉండని స్థితి, తన అస్తిత్వాన్ని మరిచిన స్థితిని పొందటమే రాధాస్వామి మత సారాంశం.

" సురత్ హుయీ అతి కర్ మగ్ నానీ ।
పురుష్ అనామీ జాయ్ సమానీ " ॥

## 3. విశ్వాసం

దాదాపు ప్రతి ప్రాణి మనసు లోనూ, అసత్యమే ఆధిక్యం చూపుతోంది. అందరిదీ దొంగ మనసే అనవచ్చు. దీనికి కారణం నూటికి నూరుపాళ్ళు మనిషి దేనిపైనా పరిపూర్ణ విశ్వాసం పెట్టుకోడు. ఒక వేళ సంపూర్ణ విశ్వాసం పెంచుకోవాలేగాని అతని అదృష్టాన్ని గురించి చెప్పేదేం ఉంటుంది? అందుకే అన్నారు,

" ఖుదా కే పాస్ హోనే కా, యకీం ముష్కిల్ సే ఆతా హై ।
బగరనా జబ్ ఖుదా హీ పాస్ హై, తో బేకసీ కైసీ " ॥

విశ్వసించండి ఆ పరమతత్వాధారుడు ఉన్నాడు ఉన్నాడు ఉన్నాడు.

## 4. నిర్ధారణ

'కరిహే సే భలా' భగవంతుడు ఏది చేసినా-మంచే చేస్తాడని నీ మనసులో నిర్ధారించుకో. నిశ్చయపర్చుకో. ఈ నిర్ధారణ, విశ్వాసం, నిశ్చయం వలన నీ ఇహలోక జీవనమూ, పరలోక జీవనమూ మెరుగవుతాయి.

" లోక్ అలోక్ పాంవూ సుఖ్ ధామా, చరణ్ శరణ్ దీజే విశ్రామా "

కాని మనసు చంచలమైనది. సులభంగా విశ్వాసం తెచ్చుకోదు. అందుకే మనిషి ఆ పరమతత్వాధారుని ఏదో ఒక రూపంలో అర్చించి ఆయనకి సంపూర్ణశరణాగతుడు కావాలి. ఈ శరీరం ఉన్నంత వరకు సుఖదుఃఖాలు విడిచిపెట్టక నీడలా అంటిపెట్టుకుని ఉంటాయి. ఏ వ్యక్తీ వీటి నుండి తప్పించుకోజాలడు. మనం నిత్యజీవితంలో ఎన్నో సంఘటనలను చూస్తుంటాం. పిల్లలేమైనా తప్పులు చేస్తుంటే పెద్దవాళ్ళు కోప్పడతారు. కాని దానిని పిల్లలు తప్పుగా భావిస్తారా? నిజానికి భావించకూడదు. ఇదే విధంగా ప్రపంచంలో ఉంటున్నప్పుడు మనిషికి అత్యధికంగా కష్టాలు ముంచుకొస్తే ఆ సృష్టి కర్త భగవంతుని కరుణా రహితుడని అనుకోవలసిన అవసరం లేదు. గాభరా పడవలసిన అవసరం అంతకంటే లేదు. ఎందుకంటే నువ్వు కూడా ఏదో తప్పు చేసే ఉంటావు. సాధన వలన జీవనం మెరుగుపడే వీలుంది. ఆ తరువాత గొప్పగా, ఉన్నత స్థితికి మారే వీలుంది.

" జైసా ఖ్యాల్, వైసా హాల్ - జైసీ దృష్టి, వైసీ సృష్టి "..... నీ భావాలు, విచారాలు, దృష్టి ఎలా ఎలా మారుతూ ఉంటాయో నీ సృష్టి కూడా అలాగే

తయారవుతూ ఉంటుంది. అది మంచైనా కావచ్చు, చెడైనా కావచ్చు. అందుకే నీభావాలు, విచారాలు, ఆలోచనలు చెడుగా ఉండరాదు. మనిషి ఎప్పుడూ దుష్టమైన ఆలోచనలు చేయకూడదు. చెడుగా ఆలోచించకూడదు. విచార్లాల్లోకి వచ్చిన విషయాలే సత్యమై తీరుతాయి. మనిషి భావనల్లో, విచారాల్లో, ప్రేమా సుహృద్భావం ఉండటం చాలా అవసరం. ఇతరులు నీ పై చెడు భావనలు పెంచుకున్నా, నీ ఆంతర్యంలో ప్రేమ ఉండటం వల్ల నీవు సృష్టించుకున్న వాతావరణం సుఖదాయకం, ఆనంద దాయకం అవుతుంది.

" జో తో(కూ( కాన్టా బోయే, తాహి బోయ్ తూ ఫూల్
తో కూ( ఫూల్ కే ఫల్ హై వాకూ( హై త్రిశూల్ "

## 5. ధర్మపంథ

ధార్మిక దృష్టి కోణం నుండి మరియు వాస్తవిక దృష్టి కోణం నుండి చూస్తే రాధాస్వామి (సంత్) మతం మరియు సనాతన ధర్మం రెండు వేర్వేరు సంప్రదాయాలు కావు. అన్నీ ఒక్కటే! ఇలాంటి స్థితిలో పరస్పరం ఏదో ఒక సంప్రదాయం లేదా ధర్మం పాటిస్తూ ధార్మిక పక్షపాతాన్నో లేక అయిష్టాన్నో పెంచుకోవద్దు. మనుషుల్నీ, మనసుల్నీ విడదీసేవి ఈ మత విభేదాలే!

## 6. అతను అజ్ఞాని, మూర్ఖుడు

ఒక సత్సంగి తన గురువు దగ్గరికి వెళ్తున్నాడు. దార్లో ఒక వ్యక్తి కలిసి, 'ఆ గురువు దగ్గరికి ఎందుకెళ్తుంటావు?' అతనికి ఏమీ తెలియదు. వట్టి మూర్ఖుడు. సిద్ధి శక్తులూ లేవు. జ్ఞానం, ధ్యానం వంటివేవీ లేవు. నా గురువు బుద్ధిమంతుడు, నిపుణుడు. అతని సాంగత్యంలో నేనెంత నైపుణ్యత సాధించానో చూడు" అన్నాడు. సత్సంగి అన్ని మాటలు విని, "మిత్రమా! నేను నా గురువు దగ్గరికి ఒకే ఒక్క కారణంగా వెళ్తుంటాను. ఆయన ఎవరికీ అపకారం చెయ్యడు. ఎవర్నీ తక్కువ చేసీ, కించ పరుస్తూ మాట్లాడడు. తనను తాను ప్రశంసించుకోడు. తన అనుభవాలే విన్పిస్తుంటాడు. అందుకే నాకు ఆయనపై శ్రద్ధా, విశ్వాసం ఉన్నాయి'' అంటూ జవాబు చెప్పాడు. అవతలి వ్యక్తి సిగ్గుతో ముఖం వంచుకుని మౌనంగా వెళ్ళిపోయాడు.

## 7. అజ్ఞానం

రాధాస్వామి మతంలోని వాస్తవిక శిక్షణల గాలి కూడా సోకని అజ్ఞానుల్ని చూస్తుంటాం. వీరు తమను తాము యోగ్యులమనుకుని తమ అజ్ఞానం కారణంగా నాతోనూ విరోధం పెంచుకుంటారు. నేను వారి మూర్ఖత్వాన్ని చూసి నవ్వుకుంటాను.

మౌనంగా ఉండిపోయి వారి గురించి పట్టించుకోను. అన్నీ వింటాను సహిస్తాను. అంతే! అయితే అవసరం వచ్చినప్పుడు, అవకాశం దొరికినప్పుడు వారి ఈ మూర్ఖత్వాన్ని వ్యతిరేకిస్తాను. ధాని వలన వీరు సరైన దారిలో పడాలని, తమ తప్పును తెలుసుకోవాలని అనుకుంటాను. వీళ్ళు ఈ సంత్ మతం శిక్షణల వలన లాభాన్వితం కావాలని నా అభిప్రాయం, ఆకాంక్ష.

" దేఖోఁ తో హోషియార్ కోయీ నామ్ కా నహీఁ
హర్ శఖ్ సమఝ్‌తా హై కి మై హోషియార్ హూఁ "

## 8. మనసు - మస్తిష్కాలకు చికిత్స

**మ**నసు మస్తిష్కాలు ఆరోగ్యంగా వుండాలంటే దానికి శ్రేష్టమైన ఉపాయం ఒకటుంది. మనిషి ఎల్లవేళలా ఏదో ఒక పనిలో నిమగ్నం కావాలి. ఈ సంలగ్నత వల్ల అతను పుష్టివంతుడూ, శక్తిశాలీ అవుతాడు. రాబోయే కాలంలో తన ఆరోగ్యస్థితిని మెరుగ్గా ఉంచుకోవటంలో సఫలుడవుతాడు. వాటితో సరిగ్గా పనిచేయించుకోకుంటే సమయాని కంటే ముందే ఆరోగ్యం నిర్వీర్యం, బలహీనం అవుతుంది. పని లేనందు వలన అనేకప్రకారాల వ్యాధులతో రోగగ్రస్తమై ఉంటుంది. పని లేనందు వలన కలిగే దుష్పరిణామాలు ఇంతవరకే పరిమితం కావు. నిరుద్యోగం వలన, పని లేనందువలన మనిషి తన చరిత్ర, శిష్టాచార దశను కూడా స్థిమితంగా, స్థిరంగా ఉంచుకోజాలడు. కొన్ని సార్లు 'మానవత' మనిషి అనే పదం స్థాయినుండి కూడా దిగజారే ప్రమాదం ఉంది.

మనలో చాలా మందికీ అంటే మధ్యతరగతి వాళ్ళకి పని చెయ్యక తప్పని పరిస్థితులు వుంటాయి కాబట్టి పని చేస్తుంటాం. పనిచేయటం నామోషీ అనుకునే వాళ్ళు ఉన్నారు. ఇంతకంటే బాధాకరమైన విషయం ఇంకేం ఉంటుంది? ప్రకృతిలోని ప్రతి అణువూ చైతన్యవంతమైనది. ప్రతివారూ పనిలో నిమగ్నం కావాలని ప్రకృతి ఆదేశం ఇస్తున్నట్లే అన్పిస్తుంటుంది. అందుకే మనం సమాజంలో ఏ శ్రేణికి చెందినవారమైనా ఏదో ఒక పని చెయ్యటం, పనిలో నిమగ్నం కావటం అత్యంత ఆవశ్యకం. ఇందులో ఏ మాత్రం పొరపాటుజరిగినా మనసు, మస్తిష్కాలకు సూక్ష్మమయ్యే అవకాశం లభించదు. సునిశితత్వం రాజాలదు. పరమాత్ముని సృష్టిలోని మూలఅంశాన్ని మన జీవనం యొక్క అసలు లక్ష్యాన్ని, అర్థం చేసుకోలేదు.

సూరజ్ చాంద్ ఫలక్ అవుర్ తారే, ఖాక్ బాద్ అవుర్ ఆతిశ్ సబ్ ।
తేరే లియే కామ్ హై కర్‌తే, ఛూటే తేరా సంజోతా సబ్ ॥

సబ్ కర్‌తే హైం తేరీ ఖిద్మత్ దిలోజాన్ సే రోజో శవ్ ।
సమర్ఝ గరజ్ కో ఇనకీ ప్యారే, తూభీ కామ్ మే లగ్ అబ్ ॥

కామ్ మే మసరూఫ్ రహనా రాత్ దిన్, జిందగీ నకారా హై బే కామ్ బిన్ ।
జిందగీ హై కామ యహ హో కామ్ మే దేఖ్‌నా జాయే నహో ఆరామ్ మే ॥

## 9. లక్ష్యం - ధ్యేయం

గూడు పగలగానే పక్షి బయటికి వచ్చి ఆకాశంలోకి పోతుంది. స్వేచ్ఛను పొందుతుంది. అదే విధంగా మనిషి తన నిజస్వరూపాన్ని, తన నిజస్థితిని, తన పుట్టుకను, భౌతిక శరీరాన్ని అర్థం చేసుకోగలిగితే అతని మనసులో ప్రాపంచిక విచారాలు దూరం అవుతాయి. ఆత్మపరమాత్మ రూపి ఆకాశంలోకి ఎగిరి విచిత్ర దశలో పరివర్తితం అవుతుంది.

## 10. ద్వేషం మరియు ప్రేమ

ఏ వ్యక్తినైనా ద్వేషిస్తే అది తిరిగి నీ దగ్గరికే వస్తుందని జ్ఞాపకం ఉంచుకో ఎంతగా నువ్వు ఇతరులకి కీడు చెడు కలగాలని అనుకుంటావో అంతే హాని నీకు కలుగుతుంది. నీ ఆలోచనా విచారాలు అపవిత్రం అవుతాయి. అప్పుడు మనసు మలినం అవుతుంది. నీ జీవనం అపవిత్రం, నికృష్టం అవుతుంది.

ఇళ్ళల్లో పరస్పరం కలహించుకుని స్త్రీ పురుషులు ఒకరితో ఒకరు మాట్లాడుకోవటం మానేస్తుంటారు. ద్వేషం చేసిన గాయం వీరి మనసుల్ని ఎంతగా బాధిస్తాయో వీరిని అడగండి! ఇలాంటి దుర్వ్యవహారాలకు లోనై ఎందరో వ్యక్తులు కష్టాలపాలవుతుంటారు. ద్వేషించటం వలననే మనిషి మనసు, మస్తిష్కాల యోగ్యతకు, ఆరోగ్యానికి భారీగా దెబ్బ తగులుతుంది. గాయం అవుతుంది. మానవత్వం నుండి దిగజారే భయం ఉంటుంది. అందుకే నిన్నెవరైనా ద్వేషిస్తే వారిని ప్రేమించు. ఇది చాలా శ్రేష్ఠమైన పద్ధతి. నీ జీవనం ఇప్పుడున్న దాని కంటే ఎంతో ఉన్నతంగా మారుతుంది. చిత్తం ప్రసన్నంగా ఉంటుంది. నీవు దైవత్వాన్ని పొందుతుంటావు. నిన్ను నీవు రాగాద్వేషాలనుండి రక్షించుకో. ఇవి నిన్ను కురూపిని చేస్తాయి. ప్రేమ అనురాగాల వలన ప్రేమాస్పద విచారాలు, ఆలోచనలు నీ వైపుకు వస్తాయి. నీ మనసును పవిత్రం చేస్తాయి. జీవనం ప్రసన్నతా పూర్వకంగా, సుఖమయంగా గడుస్తుంది. లేదా దుఃఖమయమవుతుంది.

## 11. జగత్కళ్యాణం

విధి నాకు జగత్ కళ్యాణం పనిని అంటే జగత్తు శ్రేయస్సు కోసం విధి నిర్వహించవలసిన బాధ్యత అప్పగించింది. నా నిజ జీవితంలో జరిగిన సంఘటనలను, నా అనుభవాల ఆధారంగా నేను అర్థం చేసుకున్న అంశాల్నే బోధిస్తుంటాను. పేరు ప్రతిష్ఠలు సంపాదించుకోవాలని గానీ, ఆశ్రమాలు నిర్మించుకోవాలనిగాని, ధనం, గౌరవాలు లభించాలని గానీ నాకు ఆశ లేదు. ఏ సంప్రదాయానికీ నేను అనుయాయుణ్ణి కాను. పక్షపాతిని కాను. నేను ఆ పరమతత్వాన్ని, ఆధారాన్ని, అకాల్, అనామ్ పదమును దాతాదయాల్ మహర్షి నుండి శుద్ధ స్వరూపంలో నా విశ్వాసానుసారం నమ్మాను. ఆయన నాలోని భ్రమలని, అజ్ఞానాన్ని దూరం చెయ్యడానికి ఓ ఆట ఆడాడు. నా భ్రమలు, సంశయాలు, సందేహాలు, అజ్ఞానం దూరం చెయ్యడానికి దాతా నాకీ ఆచార్య పదవిని ఇచ్చాడు. అవి తొలగిపోయాయి. నేనిప్పుడు అన్ని బంధనాల నుండి విముక్తుడినయ్యాను. నాకెంతో మేలు జరిగింది. కనుక జగతికి కూడా జరిగే అవకాశం ఉంది.

## 12. నా ప్రయత్నం, భావం

మనిషి తనను తాను తెలుసుకోవాలన్నది నా ప్రయత్నం. ప్రపంచంలో ఉంటూ జీవన్ముక్త లేదా విదేహ స్థితిలో ఉంటూ ఆనందమయంగా, నిర్భయంగా, నిశ్చింతగా ఉండాలని నా భావం. నేను నా జీవితమంతా సత్యమార్గంలోనే గడిపాను. ప్రతి ఒక్క వ్యక్తీ చైతన్య బిందువేనన్న నిర్ధారణకి వచ్చానిప్పుడు. ఈ చైతన్య బిందువునే సంతులు సురత్ అంటారు. ఇది ఒక గొప్ప పరమతత్వం, సర్వాధారం. ఇదే సమస్త గో, గోచర దృశ్యాలనుండి అదృశ్యాలనుండి విడివడిన వస్తువు అనగా వీటికి సంబంధించని వస్తువు. మనిషి చైతన్య బిందువు. స్వాభావిక, దైవలీల వలన ప్రకటమవుతాడు. అందులోనే విలీనమవుతాడు. ఈ చైతన్యపు బిందువు పైనే ఈ ప్రకృతి యొక్క భిన్న భిన్న పరదాలు, అవరణలు వస్తాయి. మనిషి ఈపరదాలలో అనగా, శరీరంలో ఉంటూ సుఖ దుఃఖాలు, శోకహర్షాలు మొదలైనవి అనుభవిస్తాడు. సత్సంగ, సాధనల వల్ల ఆ పరదాలు కరిగిపోతాయి. మనిషికి తన నిజరూప జ్ఞానం అవుతుంది. ఆ సమయంలో అతను జీవన్ముక్త అవస్థ, లేక విదేహ స్థితిలోకి వస్తాడు. దానితో పాటే ప్రకృతి జ్ఞానం కలిగితే ఈ జ్ఞానం వలన తన శారీరక, మానసిక, గృహ సంబంధ, సామాజిక, రాజనైతిక జీవనాన్ని ఉచ్ఛతరం చేసుకోగలుగుతాడు.

## 13. దాతా దయాలుని వాణి

ఏ వస్తువునైనా బాగా పరిశీలించి చూడమని దాతాదయాల్ చెప్పేవాడు. నా భార్య అనారోగ్యంతో ఉన్నప్పుడు నేను ఆమెను తీసుకుని తరచుగా డాక్టర్ దగ్గరికి వెళ్ళేవాణ్ణి. అక్కడికి ఆరు నెలల పసికందుల్నీ, ఒకటి, రెండేళ్ళ పిల్లల్నీ ఎత్తుకుని వచ్చేవాళ్ళు తల్లిదండ్రులు. వారిని చూసి నాలో ఆలోచనలెన్నో కలిగేవి. నా భార్య ఏదైనా చెడుకర్మ చేసిందేమో దాని ఫలితంగా రోగగ్రస్తురాలైందనుకునే వాణ్ణి ఇన్నాళ్ళు. మరి ఈ చిన్నారులేం పాపం చేశారని ఈ అనారోగ్య బాధ కలుగుతోంది? అనుకునే వాణ్ణి. క్రమంగా దీనికి కూడా నాకు సమాధానం లభించింది. బహుశా ఇది వాళ్ళు చేసుకున్న ప్రారబ్దకర్మ అయి ఉంటుంది. ఈ కర్మల్ని నమ్మకుంటే ఇదంతా ఆ సృష్టికర్త లీల అనైనా నమ్మాలి. కర్మఫలం లేదా సృష్టికర్త లీల ఏదో ఒకటి కారణం!

## 14. నేను అజ్ఞానిని

ఒకప్పుడు నాలో అజ్ఞానం ఉండేది. బాల్యావస్థలో జరిగిన వివాహం కారణంగా మనసు చంచలమై ఉండేది. అందుకే దాతాదయాల్ ఉపదేశాల్ని అర్థం చేసుకోలేకపోయాను. దాతా నన్ను సునిశితంగా పరిశీలించి ఇతను నిజానికి సత్యమైన బాటపై నడిచే సత్యవంతుడు. కాని మనసు చంచలత్వం కారణంగా అసలు విషయం ఇతనికి బోధపడటం లేదని అర్థం చేసుకుని నాకీ గురుపదవిని ఇచ్చాడు. 1916లో ఐదు పైసలు, ఒక కొబ్బరికాయ నాచేతిలో పెట్టి నమస్కరించాడు. నేనేదో మహాపురుషుణ్ణని మీరనుకుంటారు. కాని అసలు విషయం అది కాదు. ఆయన నన్ను సరైన దారిలో నడిపేందుకు ఈ రకంగా వ్యవహరించాడు. "ఫకీర్! నువ్వెవర్నీ తీరం చేర్చగలనని అనుకోవద్దు. నీకు రాధాస్వామి ధామ నివాసం ఇప్పించగల సద్గురువు నీకు సత్సంగీయుల రూపంలో దొరుకుతాడు".... అన్నాడు - నేను ఆచార్య పదవిని స్వీకరించాను. నేను కాలం-మాయ భ్రమల నుండి బయట పడ లేదని ఈ గురుత్వం అప్పగించబడింది.

## 15. కాలం - మాయ

బుద్ధి, ఆలోచనా విచారాలు, భావాలు మొదలైన వాటి పేరే మాయ. ఆ భావాలు ధార్మికమైనవైనా కావచ్చు. భక్తివైనా కావచ్చు. మంచివైనా కావచ్చు. చెడువైనా కావచ్చు. మన లోపలి భావాలు, విచారాలు, ఆశలు, భక్తి ప్రేమలు అన్నీ మాయలోనివే. దాతాదయాల్ దీనిని ఇలా వ్యాఖ్యానించాడు.

'కొలిచే వస్తువు పేరే బుద్ధి. అది మంచిదీ, చెడుదీ కూడా' !

## 16. నేను కాలం మాయల నుండి ఎలా బయటపడగలిగాను?

నేను దాతాదయాల్‌ని ప్రేమించేవాణ్ణి. అందుకే ఆయనకి హారతులిచ్చేవాణ్ణి పువ్వులు, రూపాయలు అర్పించాను. సింహాసనం, బంగారు కిరీటం, వెండి హుక్కా చేయించాను. ఇవన్నీ మాయ వలన చేసిన పనులే. మాయకు మరో రూపాలే! నేను వాటి నుండి బయట పడలేకపోయాను. నేను దాతాదయాల్ రూపాన్నే సమస్తం సర్వం అనుకుని దాన్నే విపరీతంగా ప్రేమించేవాణ్ణి. అందుకే ఈ మాయ చక్ర పరిభ్రమణం నుండి బయటపడడానికి నాకీ సత్సంగ బాధ్యతలు అప్పగించబడ్డాయి. నేనెలా బయటపడగలిగాను? నన్ను బయటపడవేసిన వాళ్లు సత్సంగీయులే! ఎలా? రోజూ నాకు మీ నుండి వేలాది ఉత్తరాలు వస్తుంటాయి. నేను తమకు అంతరంలో దర్శనమిచ్చానని రాస్తారు. కొందరికి నేను ఔషధాలు కూడా ఇస్తుంటానట, చెబుతుంటానట. కొందరికి అభ్యాసంలో పైకి నడిపిస్తుంటానట! కానీ నేనెవరి ఆంతర్యంలోకీ వెళ్ళలేదు, వెళ్ళను.

## 17. మాయ వల కఠినమైనది

ఇహ లోక పదార్థాల పట్ల ఆసక్తి పెంచుకునే మనిషి ఈ చక్రంలో నుండి బయటపడడానికి, తప్పించుకోవడానికి అర్హుడుకాడు. అశాంతితో దుఃఖితుడై ఉన్న వ్యక్తి లేదా జనన మరణాలు, కాలం, మాయల చక్రం నుండి తప్పించుకోవాలనుకుంటున్న వ్యక్తే దీనికి అర్హుడు. సురత్ ఇతర పదార్థాలతో బాంధవ్యం, వ్యామోహం కలిగి ఉన్నంతవరకు అది కాలం-మాయల చక్రం నుండి బయటపడజాలదు. అభ్యాస సమయంలో మనసు సంకల్పాల్ని లేవదీస్తూ ఉంటుంది. ఆ సమయంలో అనేక రూపాలు ఏర్పడుతుంటాయి. గురువుదీ,రామునిదీ, కృష్ణునిదీ, నానక్‌దీ,..... ఇలా ఎన్నెన్నో..... ఎందరెందరితో సంబంధం ఏర్పర్చుకుంటే ఆ భావం ఆకృతులు ఏర్పడుతుంటాయి. ఆరూపాల్ని మనస్సు ఏర్పరుస్తుంది, తయారుచేస్తుంది. మనం మనసులో 'రూపం' ఏర్పర్చుకుని అందులోనే చిక్కుబడిపోతాం. ఎందుకంటే మనకు "సారజ్ఞానం" లేదా "జ్ఞానసారం" ప్రాప్తించలేదు. దీని నుండి అది వేరైనది, భిన్నమైనదని అనుకుంటాం. మరి ఇక జనన మరణాల నుండి ఎలా తప్పించుకోగలం? రాధాస్వామి దయాల్, కబీర్, ఋషుల శిక్షణలు ఇలా చెబుతున్నాయి. నిన్ను నీవు నీదే నిజరూపంతో అయిన కలసి ఉండేలా చూసుకో. కల్పనలో ఏ రూపాన్నైతే నీవు ఏర్పర్చుకుంటావో దాని నుండి దూరంగా, వేరుగా ఉండాలి. లేదా ఏ సురత్ కీ విముక్తి-రక్షణ లేదు. ఇది 84 లక్షల యోనుల చక్రం.

# ప్రార్థన

## పరమదయాల్ ఫకీర్‌చంద్‌జీ మహారాజ్

## అమూల్య వచనములు

( మానవమందిర్ నుండి )

పరమేశ్వరుని కృప, వరదానం కోరేవారు నిరాశ పడకూడదు. ప్రభువు దగ్గర ఏ విషయానికీ లోటు లేదు. విశ్వాసం పెంచుకుని అంతరాన్ని శుద్ధి చేసుకోవాలి. ఇక ఆయన కృప, దయ లభించవనడానికే కారణమూ లేదు. ద్వారం-తలుపును తట్టండి తెరుచుకుంటాయి. అడగండి - లభిస్తుంది. దొరకకుంటే, ఏమైనా లోటు వుంటే అది నీకు అడగటం తెలీదనే అనుకోవచ్చు.

ఒక లక్ష్యాన్ని నిశ్చయం చేసుకో. ఒక 'ఆదర్శం' సహాయం తీసుకో. అతన్ని పరిపూర్ణుడుగా నమ్ముకో. అహంకారాన్ని విడిచి పెట్టు. 'నేను' అనే దాన్ని దూరంగా తొలగించు. అహాన్ని విడిచి నమ్రత, దీనతతో ఆయన ఎదుట మస్తకాన్ని వంచు. శ్రద్ధ శరణాగతి మార్గమును స్వీకరించు.ఆయన అధీనుడవు కావటం నేర్చుకో. చిన్న పిల్లలు తల్లిని ఆశ్రయించినట్లు ఆయన్ని ఆశ్రయించు. నీ కోరిక, ఎవరికీ హాని కలిగించనిదైతే తప్పక నెరవేరుతుంది. నీ మనసులో నమ్రత, శరణాగతి భావం ఉంటే కృప అనే మేఘం కరిగి దయావృష్టిని కురిపిస్తుంది. గురునానక్ ఇలా అన్నారు.

" బడే బడే హంకారియే నానక్ గర్బ్ గలే"

అహంకారాన్ని, 'నేను' అనే భావనను తొలగించుకున్న వారే తరించారు.

నమ్రత, దీనతా పూర్వకంగా నీ ఆరాధ్యదైవం ఎదుట ప్రార్థన చేస్తే అది బంగారానికి పుటం పెట్టినట్లు ఉంటుంది. ఆ ప్రార్థన అవశ్యం సిద్ధిస్తుంది. చిత్తం శుద్ధిగా ఉంటేనే కోరిక ఫలిస్తుంది. చిత్తం మలినమై ఉంటే కూడా కోరిక ఫలిస్తుంది. కానీ దాని చెడు ప్రభావం నుండి ఎవరూ తప్పించుకోలేరు.

ప్రార్థన ఒక విచిత్రమైన అంశం. హృదయపూర్వకంగా ప్రార్థన చేయాలి. దైవంపై అచంచల విశ్వాసం ఉండాలి. విశ్వాసంలో గొప్ప శక్తి ఉంది. ప్రార్థించేటప్పుడు హృదయం ద్రవిస్తే, కళ్ళ నుండి కన్నీరు కురిస్తే వివశుడివని రుజువవుతుంది. ఏదో ఒక అద్భుతం జరిగిపోతుంది. నీ కోరిక ఫలిస్తుంది.

ప్రార్థన చేసేటప్పుడు మనసు శుద్ధిగా, పరిశుభ్రంగా ఉండాలి. కళ్ళు మూసుకుని ఉండాలి. ఆరాధ్యదైవం వినా మరొక ఆలోచన చిత్తంలో ఉండకూడదు. ఆరాధ్యదైవం అస్తిత్వం కన్నుల్లో ప్రత్యక్షం కావాలి. ఆయన్ని సర్వవ్యాపకుడని భావించి ప్రార్థించాలి.

చారిత్రాత్మక ఉదంతం ఒకటి చెబుతాను. బాబర్ పాదుషా ప్రార్థించాడు. జబ్బుపడ్డ అతని కొడుకు హుమయూన్ ఆరోగ్యవంతుడయ్యాడు. కొడుకుకు బదులుగా బాబర్ తనువు చాలించాడు. ఇది జరిగిన సంఘటన. నీ ఆరాధ్యదైవానికి చెవులు, కన్నులు, నీ భావనలను అర్థం చేసుకునే మనసు ఉన్నాయని విశ్వాసం పెంచుకో. ఆయన పూర్ణుడు. ఆయన వింటాడు. దానిని పూర్తి చేసేటందుకు తత్పరుడై సిద్ధంగా ఉంటాడు.

ఆయన దయాలుడు. కృపాలుడు. తన భక్తుల కష్టాల్ని సహించలేడు. వారి దుఃఖాలు చూసి, హాహాకారం వినగానే వెంటనే వస్తాడు. దుఃఖాలు, కష్టాల్ని నివారిస్తాడు. విశ్వాసం కల వారి ప్రార్థన వింటాడు. కబీర్ సాహెబ్ ఇలా అన్నారు.

**" దాస్ దుఃఖీ, తో మై దుఃఖీ**
**ఆది అంత్ తిహు కాల్ ।**
**ఛిన్ ఏక్ మే ప్రకట్ హో**
**పల్ మే కరూఁ నిహాల్ ". ॥**

ఆయన వింటాడు. అవశ్యం వింటాడు. ఉన్నఫళంగా వింటాడు. కానీ ఆయన్ని పిలవటం ఎలాగో మనకు తెలియదు. మనసులో ప్రేమ, విశ్వాసం లేదు. ప్రార్థనలో సత్యసంధత లేదు. హృదయంలో పరిశుభ్రత లేదు. కష్టాలు, దుఃఖాలు వివశులను చేశాయి. అహంకారాన్ని వదలలేదు. దీని పరిణామం ఏమవుతుంది? ఆయన్ని మననుండి దూరంగా ఉన్నాడని భావిస్తున్నాం.

పరాయి వాడనుకున్నాం, మందిరం, మజ్జిద్ లను గురించిన ఆలోచనలే చేశాం. ఫలితంగా ఏం జరిగింది?

జ్ఞాపకం ఉంచుకో! ఆయన ఎల్లవేళలా నీ దగ్గరే ఉన్నాడు. నీ హృదయం లోపల నీ శ్వాసలో శ్వాసగా అతి చేరువగా ఉన్నాడు. ఆయన నీవాడు. పిలిచి చూడు! పరుగెత్తుకుంటూ వస్తాడు. క్షణంలో కష్టాన్ని పారదోలుతాడు. ఎలాగైతే

**" దియా చీర్ ద్రౌపది కో ।**
**గాయే జమాయీ నా మే కే ॥**

**పుకార్ సున్ పథారే యహ వహ ।**
**సునీ మీరాబాయి కీ " ॥**

ద్రౌపదికి చీరలిచ్చి రక్షించినట్లు, మీరాబాయి మొరలాలించినట్లు సంరక్షిస్తాడు. ఆయన నీవాడు. నీవు ఆయన వాడివి. ఆయన సముద్రుడు. నీవు బిందువువి. సముద్రము సమస్త శక్తి బిందువు వెంటే వుంటుంది. ఆయన్ని నీలోనే వెదకు. ఆశపెంచుకో. విశ్వాసం పెంచుకో ఆయన నీ సమస్త దుఃఖాలు దూరం చేస్తాడు. ఆయన సమర్థుడు. దుఃఖాల్ని తొలగించే శక్తి గలవాడు.

**" దిల్ కా హుజ్‌రా సాఫ్ కర్ ।**
**జానాఁ కే బిఠానే కే లియే ॥**
**ధ్యాన్ గైరోఁ కా హటా ।**
**ఉస్ కో రిఝానే కే లియే ॥ "**

ఔషధాలు పనిచేయక, బాహ్య ప్రయత్నాలు వ్యర్థమైనప్పుడు, ఏ సహాయమూ ఇక దొరకనప్పుడు ఆశీస్సు, ప్రార్థనల ప్రభావమే పనిచేస్తుంది.

**" కామ్ జబ హోతా నహీ తద్‌బీర్ సే ।**
**హో తీ హై ముష్కిల్ కుశాయీ మెహరే పీర్ సే ॥**

జ్ఞాపకం ఉంచుకోండి. నిరాశ వ్యాపించి ఆశ సన్నగిల్లి ఎటు చూసినా చీకటే కన్పించినప్పుడు మనిషి విశ్వాసం పెంచుకోవటం వినా మరో మార్గం లేదు. ఆశీస్సులు, ప్రార్థన మనిషికి ఎంతగానో సహాయపడతాయి.

# రక్షా బంధనం

## పరమదయాల్ ఫకీర్‌చంద్‌జీ మహారాజ్

## సత్సంగం

### (మనుష్యబనో-సెప్టెంబర్ 19 సంచిక నుండి)

గురు కీజే మేరీ సహాయ్, బిపాతే సే తడప్ రహీ ॥

రోగ్ సోగ్ సే అతి ఘబరానీ, చిత్ మే ఛాయీ హై హైరానీ ।
ఛూటన్ కీ కోయీ విధి నహీం జానీ, కాలకరమ్ భర్ మాయా ॥ 1

నా జానూ క్యా కరమ్ కమాయే, జీవన్ కష్ట క్లేశ్ బితాయే ।
ఛిన్ భర్ సుక్ఖ్ చైన్ నహి పాయే, హియ జియా నిత్ ఆకులాయే ॥ 2

రాధాస్వామి దీన దయాలా, కాటో అపనీ కా జంజాలా ।
అపనీ బలదే కరో నిహాలా, గునుగావూం లౌలాయే ॥ 3

నేడు రక్షాబంధనం. ఈ రోజున సాధారణంగా హిందువులలో అక్కచెల్లెళ్ళు తమ అన్నదమ్ములకు రాఖీ కడతారు. వీరు వారిని ప్రత్యేకంగా వారిని జీవనంలో రక్షించాలని దీని ఉద్దేశం.

ప్రతి సంవత్సరం ఈ సందర్భాన్ని పురస్కరించుకుని సత్సంగీయులు శ్రద్ధా, విశ్వాసాలతో నాకు రాఖీలు కడతారు, పంపుతారు. దీనిని పెద్ద కర్తవ్యంగా బాధ్యతగా భావిస్తాను. సంతు సద్గురు పదవిని నిబల, అబల, అజ్ఞానీ జీవులకు సహాయ మందించాలని జగత్ కళ్యాణ భావంతో దాతా దయాల్‌జీ నాకు ఇచ్చాడు. గురువు ఎలా రక్షిస్తాడని ఆలోచిస్తుంటాను. ధనాఢ్యుడు ఎవరికైనా ధనం ఇచ్చి సహాయపడతాడు. శక్తివంతులు, శక్తితో సాయపడతారు. గురువేం చేస్తాడు? దీనికి సమాధానం చెప్పబోయే ముందు దాతాదయాల్ జీ నాకెలాంటి సహాయం చేశాడు అని నేను నా ఆత్మను ప్రశ్నిస్తాను.

గురురక్షణ అంటే నాకు బోధపడిందేమిటంటే **“గురు రక్షా జాకే సంగ్ నాహీం, తాకో కాల్ కరమ్ భరమాహీ”** అన్నారు స్వామీజీ మహారాజ్.

గురువు రక్షణ లభించిన వారిపై మానవీయ జీవనకాలంలో జరుగుతున్న పరివర్తన, దాని ప్రభావం ఉండదు. మనవీ, మన సంబంధీకులవీ, ఇతరులవీ కర్మ పరిణామాల్ను, సుఖదుఃఖాల ప్రభావాలు, గురువు దయవలన ఈ మనిషిపై ప్రసరించవు. ఇదే గురువు ఇచ్చే రక్ష. గురుమతాన్ని అర్థం చేసుకున్న వారిని సుఖదుఃఖాలు భ్రమలలో పడదోసి బాధించవు. ఈశ్వరుడని, పరమేశ్వరుడని భగవంతుని విశ్వసించేవాణ్ణి. గురువే సర్వస్వమనే స్థలానికి నన్ను నా కర్మనో, దైవేచ్ఛనో లాక్కువెళ్ళింది. ఈశ్వరుని కంటే, పరమేశ్వరుని కంటే, భగవంతుని కంటే ఉన్నతమైన స్థానంలో గురువు పదవి ఉంది. నాజీవనంలో ఈ సమస్యను పరిష్కరించడానికే సమయమంతా గడిపాను. నిర్భయుడినై చెబుతున్నాను. గురు పదవి ఈశ్వరుడు, పరమేశ్వరుడు, భగవంతుడు, బ్రహ్మస్థానాల కంటే పెద్దది, గొప్పది. దీనికి ప్రమాణమేమిటని ఎవరైనా అడగవచ్చు. నేను జవాబు చెబుతాను. ఈ లోకంలో ఏది జరిగినా కొంత మన కర్మలననుసరించి జరుగుతుంది. మరికొంత భగవదేచ్ఛ ననుసరించి జరుగుతుంది. జ్యోతిష్యం గురించి మనకు తెలుసు. ఈ తారాగణం ప్రభావం ప్రతి వస్తువూ పైనా ప్రసరిస్తుంది. గ్రహాల చలనం, ప్రభావం వలననే వరదలు, భూకంపాలు వస్తుంటాయి. ప్రపంచంలో ఏదో ఒకటి జరుగుతూనే ఉంటుంది. ఈ భగవంతుడు లేదా ఈశ్వరుడు, తారాగణం ఏమిటి? ఇవి ప్రాణులకి శాంతినిస్తాయి.

ఈ తారాగణాల పరిక్రమణమే ఈశ్వరుని పరిక్రమణం అనవచ్చు. ఎందుకంటే జ్యోతిశ్శాస్త్రం ప్రకారం ఈశ్వరుడు తొమ్మిది గ్రహాలలో వ్యాపించి ఉన్నాడు. ఆలోచించండి! మెదడును ఉపయోగించండి.

ఇది కాలచక్రం. ఇది ఎవరినీ విడిచిపెట్టదు. చరిత్రను చదవండి. ప్రపంచంలో ఎన్నో సంభవిస్తుంటాయి. మహాభారతం జరిగింది. యాదవకులం నాశనమైంది. పాకిస్తాన్, హిందుస్తాన్‌ల స్థితి ఏమైంది? ఇదంతా ఎవరు చేశారు? మన కర్మలు. మనకర్మల్ని అనగా ఈ మానవ కర్మలను ఆ సర్వవ్యాపి కర్మల అంతర్గతాలేనని భావిస్తాను. గురువు ఏం చేస్తాడు? గురువు ఈ లోకంలో ఉపాయం, యుక్తి, విధి, వివేకం, తెలివి ప్రసాదిస్తాడు. దీని వలన ఈ కాల చక్రాన్ని అడ్డగించడానికి వీలవుతుంది.

కాలచక్రాన్ని అడ్డగించటం అంటే ఏమిటి? ఈ పరివర్తన శీలమైన ప్రపంచంలో ఉంటూ ప్రాణులు దాని ప్రభావాల నుండి ప్రభావితం కారు. అంటే దాని ప్రభావానికి లోబడరన్న మాట. ఏది జరగాల్సి ఉందో అది జరుగుతూనే ఉంటుంది. గురువుదయను

పొందినవారు ఈ ప్రపంచంలోఉంటూ తమకు ఎదురయ్యే సుఖదుఃఖాల్ని పట్టించుకోరు. ఎందుకు? అలాంటి వారికి అంతరంలో ఓ కేంద్రం లభించింది. అక్కడ మనసుని నిల్పుకున్న వారు ఏ బాహ్య ప్రభావానికీ లొంగిపోరు. ఆ కేంద్రప్రాప్తికి అక్కడ స్థిరపడేటందుకు దోహదపడే దాని పేరే నామదానం. నామం శబ్దం, ధ్వని కాదు. మన సురత్ స్థిరపడే స్థానమే నామం యొక్క కేంద్రం. దాతా దయాల్ ఓ శబ్ద్ రాశారు.

**" వాహీ హుయే ఉస్ దిన్, జిస్ దిన్ చిత్ సే గురుకా నామ్. లియా "** ॥

ఇది గురువు దయ. గురువు నామం ఇస్తాడు. ఏ నామం ఇస్తాడు? నాకు ఏ నామం లభించింది? నాకు నా గురువు రాధాస్వామి నామమిచ్చాడు. దీని ఆధారంతో సురత్‌ను శబ్దంతో జోడించి, దానిని వినడం, అక్కడ స్థిరపడటం జరగాలి. తరువాత ఏం అవుతుంది? సురత్ శబ్దంలోకి వెళ్ళిపోయాక మనసు అక్కడ ఉండదు. ప్రపంచంలోని సుఖదుఃఖాలు మనసుపై ప్రభావం చూపుతాయి. మనసు వలయం నుండి, మనసు చక్రం నుండి జీవుడు విడివడి సురత్ శబ్ద్‌లోకి వెళ్ళిపోయాడు. గనుక అతన్ని సుఖదుఃఖాలు, కష్ట నష్టాలు బాధించవు. ఇక ప్రపంచంలో ఏది జరిగినా ఈ మనసు వలయంలో జరుగుతుంది. జరగవలసింది జరిగితీరుతుందన్న ఉదాసీనత్వం వలన సమస్యల ప్రభావం అభ్యాసికునిపై పడదు. అభ్యాసికునికి ఒక సమస్య సమస్యవలె అనిపించదు. ఇదేగురువు దయ. గురువు చేసే రక్ష. గురువు ఎలా రక్షిస్తాడు? సత్సంగంలో తన అమృత వచనాల ద్వారా ప్రాణికి సార తత్వరహస్యం, సారజ్ఞానం, సర్వతత్వాల గూఢ రహస్య వాస్తవిక మర్మం చెబుతాడు. ఆలోచనా విచారాలు, సంకల్పాల చిక్కులో ఉన్న ఆ మనసుకు వివేకం ఇచ్చి, బుద్ధి ఇచ్చి, జ్ఞానం ఇచ్చి, శాంతిని ప్రసాదిస్తాడు. ప్రపంచం మొదలైనప్పటి నుండి ఈ పరిక్రమణం సదా నిర్విరామంగా నడుస్తూనే ఉంది. గురువు దయ ఇంతే! ప్రపంచంలో ఉంటూ జీవులకు అసలైన తెలివి, బుద్ధి, వివేకం, యధార్థమైన జ్ఞానం ఇచ్చి జీవన్ముక్త స్థితిలో ఉండే విధానాన్ని చూపుతాడు. ఇదే గురు రక్ష.

సంత్ సద్గురువునై మానవజాతికి ఏం చేశావని నన్ను నేను ప్రశ్నించుకుంటాను. నా విధిని నిర్వహించాననే నా అంతరాత్మ సమాధానం చెబుతున్నది. నేను చెప్పిన దానిని ఇతరులు అర్థం చేసుకోకుంటే అది నా అపరాధం కాదు. సత్సంగానికి వచ్చేవారు పరమార్థం కోసం వస్తున్నారా? సాంసారిక వస్తువుల కోసం వస్తున్నారు. వారి వారి విశ్వాసాల వలన, వారి మనసు, కర్మల వలన, కోరికల వలన ఎవరి పనులైనా నెరవేరితే దాని కీర్తి, నా కిచ్చి నా పేరును ఢంకా మోగించారు. ఇది వారి భ్రమ, అజ్ఞానం. శారీరిక, మానసిక బ్రహ్మచర్యం పాటిస్తూ ఇళ్ళలో శాంతి నెలకొల్పుతూ

సత్సంతానం ఉత్పన్నం చేయమని జీవించే రహస్యం బోధించి ఆధ్యాత్మికతను విప్పి చెప్పాను. కనుక అభ్యాసం సమస్యలలో, చిక్కులలో, నామం యొక్క వివాదాల్లో చిక్కుబడిన వారిని శుద్ధి చేశాను. వారి మార్గం సులభతరం చేశాను. నాకు దాతా దయాల్ దయతో లభించిన వివేకం, అనుభవం, బుద్ధి, తెలివి మీకు వివరించాను.

ఈనాడు రక్షాబంధన పర్వం. నాకు రాఖీ కట్టిన వారికీ, రాఖీ పంపిన వారికీ చెప్పదలచుకుంటున్నాను. నా విచారాలను అర్థం చేసుకునేందుకు ప్రయత్నించండి. నా రచనలను ఏకాగ్రతతో చదవండి. వినండి. మళ్ళీ వాటిని స్మరించుకోండి. మనసులో తర్కించుకుని, ఆలోచించే ప్రయత్నం చేయండి. శుభ సంకల్పమస్తు నియమాన్ని పాటించండి. మీ రూపం యొక్క జ్ఞానాన్ని ప్రాప్తింపజేసుకోండి. మీ అంతరంలోని నామానికే శబ్ద బ్రహ్మ అని పేరు పెట్టారు. దీనిని అంతర్ముఖులై వినేందుకు ప్రయత్నించండి. సుఖదుఃఖాలు, జనన మరణాలు ఇవన్నీ మీ కర్మలననుసరించి కలుగుతుంటాయి. ఇందులో ఎక్కువగా తారాగణ ప్రభావం, పై లోకాల రేడియేషన్ పరిణామం ఉంటుంది. నా దగ్గర సత్యమైన, నిజమైన హితం ఉంది. శుభభావనలున్నాయి. సత్యమైన జ్ఞానం ఇస్తాను. ఇంతకంటే ఎక్కువగా నేను గురువునయ్యో, మోసగాడినయ్యో చెయ్యదలచుకోలేదు. గురు పదవి పట్ల నాకు వ్యామోహం లేదు. నన్ను మీరంతా గురువుగా భావించాలనీ, పూజించాలనీ, కానుకలర్పించాలనీ నాకు ఏ కోశానా కోరిక లేదు.

గురుమతం అంటే ఏమిటి? దీనికి మహాత్యం ఎందుకు ఇవ్వబడింది? అనే అన్వేషణలో నా జీవితం గడిచింది. రాధాస్వామి మతం నుండి - గురు మతం నుండి నాకు బోధపడినదాన్ని, నా అనుభవంలోకి వచ్చిన దాన్ని చెబుతానని ప్రతినచేశాను. అదే చెబుతాను. రోచకమైన, భయానకమైన, ప్రచారాలు లేవు. సత్యాన్ని ఘోషిస్తున్నానంతే! అందరూ గురు పరాయణులు కావాలని నేను హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను. ఈశ్వర సృష్టిలో (కాలకర్మలననుసరించి) సుఖంగా జీవనం గడుపుతూ, తన నిజగృహానికి వెళ్ళిపోవాలి. మన నిజగృహం ఎక్కడుందో నాకు తెలుసు. అయినా ఇంకా శరీరంలో ఉన్నాను. నేనీ శరీరాన్ని విడిచాక ఆ నిజగృహం చేరుకుని దాని గురించి, సత్యధామం గురించి మరింత వివరంగా చెప్పగలిగే శక్తి సామర్థ్యాల్ని భగవంతుడునాకివ్వాలని ఉంది. ప్రస్తుతం శరీరంలో ఉంటూ నాకు కలిగిన నిజ అనుభవాల్ని చెబుతున్నాను.

" అర్థ్ లియా అవుర్ ధర్మ లియా మోక్ష లియా కామ్ లియా "

నాలుగు చేతిలో కొచ్చాయి.

గురువు ఏం ఇస్తాడు? శాంతిని ప్రసాదిస్తాడు. గురువు దయ ఏమిటి? శాంతి. ఇదే సనాతన ధర్మం "ఓం శాంతి శాంతి శాంతి" అని చెబుతోంది.

**" జీతేజీ యశ్ కీర్తి ప్రతిష్ఠా అవుర్ పీఛే సత్ ధామ్ లియా "'**

" జీతే జీ ప్రతిష్ఠా" అన్నాడు.

అది నాకు దొరికింది. ప్రపంచంలో దొరకని వస్తువంటూ లేదు. అర్థం, ధనం, ప్రతిష్ఠ, చివరికి జీవన్ముక్తస్థితి అన్నీ దొరికాయి. మరణించాక సత్యధామం ఉంది. దీని నిర్ణయం మృత్యు పర్యంతం జరుగుతుంది. సత్యధామానికి వెళ్తానా లేదా అని చెప్పాలని నాకు ప్రబలమైన కోరిక ఉంది. ఈ రోజు మీరు రాఖీ కట్టారు. నేను నా కర్తవ్యం పూర్తి చేశాను. ఇక మీ ఇష్టం.

నోట్ :- సత్సంగం తరువాత మాస్టర్ మోహన్‌లాల్ జీ పరమదయాల్ మహరాజ్‌ని ప్రశ్నించాడు. ఇలా. "మీరు మా కర్మలను అనగా మానవకర్మలను ఒప్పుకుంటూ భగవంతుని కర్మలకి మహత్వం ఇచ్చారు. దానిని వ్యాఖ్యానించండి" అని -

ఒకటి మన కర్మ. మరొక కర్మ ప్రకృతి కర్మ. వరదలు, భూకంపాలు విశేషంగా గ్రహాల కారణంగా సంభవిస్తాయి. అప్పుడప్పుడు ఈ ప్రపంచంలో చెలరేగే అలలు ఉంటాయి. అవి ఎంత ప్రబలంగా ఉంటాయంటే మానవుని తన కర్మల నుండి అచేతనుని చేసి తమ ప్రవాహంలో కొట్టుకుపోయేలా చేస్తాయి. గురుజ్ఞానం లభించిన వారు, తమ నామ కేంద్రంపై స్థిరంగా ఉన్నవారు అందులో కొట్టుకుపోరు. గురు నామం, జ్ఞానం సాయంతో బాహ్యకర్మలు, కాల ప్రభావాలు, కర్తా పురుషుని లీలలు ఆ ప్రవాహంలో కొట్టుకుపోవు. ఇదే గురువు దయ, గురువు మహిమ.

సద్గురువు అందరికీ శుభాలు కలిగించనీ....

**అందరికీ శాంతి - అందరికీ రాధాస్వామి.**

# అనుభవ జ్ఞాన ప్రకాశ్
# పరమదయాల్ ఫకీర్‌చంద్‌జీ మహారాజ్
# సత్సంగం

(లక్ష్మీనారాయణ మందిరం, సికింద్రాబాద్. తేది: 25-1-1972)

రాధాస్వామి!

## శబ్ద్

నహీం మై జానతా హూ కౌన్ హూం, ఔర్ క్యాం యహాం ఆయా ।
పడా క్యాం కాల్ కీ ఫాంసీ మే, క్యాం మాయా నే భరమాయా ॥

ఇధర్ భట్‌కా ఉధర్ భర్‌మా, కోయీ యహ భేద్ బతలాయే ।
బహుత్ పూఛా కిసీనే మేరీ, యహ గుత్థీ న సులఝాయా ॥

పఢీ పోథీ గయా తీరథ్, కియా జప తప రహా బన్ మే ।
న సన్యాసీ ఉదాసీ ఔర్, బనవాసీ నే సమఝాయా ॥

న నికలా కామ్ తబ్ మన్ మే, ఉదాసీ ఆగయీ మేరే ।
చరణ రాధాస్వామీ కే పకడే, గురునే తబ యహ బతలాయా ॥

నహీం మాయా అలగ్ తుఝ్‌సే, యహీ మాయా తేరీ బుద్ధీ హై ।
సమయ హై కాల్ మాయా బస్, సమయ సే ఆప ఘబరాయా ॥

సురత్ కో సాథ్ ఘట్ మే ధంస్ , కియా కర్ శబ్ద కా సాధన్
తో యహ సమఝేగా తూ చేతన్ హై, యహ చేతన్ చేతనా భాయా ॥

సులభ్ తబ్ హోగయీ గుత్థీ సమఝ్ నిజ్ రూపకీ ఆయీ ।
సుఖీ హువా రాధాస్వామీ సంగ్ మే, సత గురు కే గున్ గాయా ॥

**రాధాస్వామీ !**

నేనీ పనిని మీ కోసం చేయటం లేదు. నేను నా కర్మ అనుభవిస్తున్నాను. చిన్నప్పటినుండీ లోకాన్ని చూస్తున్నాను. దాని ప్రభావం మేధస్సుపై పడింది. ఆ

ప్రభావాలకు వశుడినై ఆ సర్వాధారుని అన్వేషిస్తున్నాను. నా తండ్రి పేదవాడు. కఠోరచిత్త వృత్తి గలవాడు. నా వివాహం చిన్న వయసులో జరిగింది. నా భార్యకు కాళ్ళ నొప్పులు ఉండేవి. ఏడు సంవత్సరాలు ఆస్పత్రిలో ఉంది. ఆమె దుఃఖకారణంగా నేను కూడా వ్యాకులతతో ఉండేవాడిని. భగవంతుడు దొరికితే బాధలన్నీ నశిస్తాయని వినేవాణ్ణి. కాని ఇప్పుడు నా అనుభవం ఇందుకు విరుద్ధంగా ఉంది. నేను వస్తుండగా నా సత్సంగీ సోదరుడు, హుజూరాబాద్ నివాసి పదమ్ సింహ్ జ్ఞాపకానికి వచ్చాడు. చివరి రోజుల్లో అతనికి పక్షవాతం వచ్చి మాట్లాడలేకపోయాడు. అతనెంతటి ప్రేమ మూర్తో గుర్తొచ్చింది. అక్కడ సత్సంగ భవనానికి పునాది వేసిందాయనే! ఈ జ్ఞాపకాలతో, ఆలోచనలతో రాత్రి గడిచింది. ఈ ప్రపంచం తన ప్రభావం చూపకుండా ఎవరినీ విడిచిపెట్టలేదు. భక్తులు, సంతులు అందరూ దుఃఖాలనుభవిస్తూనే ఉన్నారు. బాబా సావన్ సింహ్‌జీ మహారాజ్ పరిస్థితి అంత్యదశలో ఎలా తయారైంది? రామాయణం రాసిన సంత్ తులసీదాస్ మూడు సంవత్సరాలు వ్యాధి పీడితుడయ్యాడు. సంత్ పల్‌టూ సాహెబ్ ఇలా అన్నారు.

**సాధో హమ్ వహాఁ కే బాసీ, ।**
**జహాఁ పహుఁ చే నహీఁ అవినాశీ ॥**

ఈయన బ్రతికి ఉండగానే సాధువులు ఈయన్ని ఎత్తి మరిగే నూనెలో పడవేశారు. నేను సత్యాన్వేషిని. సత్యం తెలుసుకోవాలనే ప్రబలమైన కోరిక గలవాడిని ప్రపంచంలో ఎక్కడైనా సుఖం ఉందా? లోకంలోని జంజాటాలలో మీరు చిక్కుబడి ఉన్నారు. దీని పరిణామం ఏమవుతుందో తెలియదు.

ఇవాళ పుస్తకం తెరవగానే వచ్చిన శబ్దం ఇది.

**నహీఁ మై జాన్‌తా హూఁ కౌన్ హూఁ,**
**ఔర్ క్యాఁ యహాఁ ఆయా ।**
**పడ క్యాఁ కాల్ కీ ఫాఁసీ మే,**
**క్యాఁ మాయా నే భర్‌మాయా ॥**

వ్యాపారస్థుడు తన కోసం వ్యాపారం చేసినట్లే నేను నా కోసమే భగవంతుని అన్వేషించాను. పని చేశాను. ఒక వ్యక్తి తన కోసమే ఏదైనా పనిని ప్రారంభించినా దీని వలన వేల మంది లాభం పొందుతారు. షావుకార్లు మిల్లును తమ లాభాల కోసమే ప్రారంభిస్తారు. అందులో వేలాదిమంది పని చేస్తారు. ఎందరికో జీవనోపాధి దొరుకుతుంది. నేనునా కోసం చేసిన పని వలన ఇతరులకి లాభం కలిగితే అహో భాగ్యం! అదృష్టం. ఏం చెప్పాలి? ఇప్పుడే ఒక వ్యక్తి వచ్చి, "బాబాజీ! మీ ప్రసాదంతో

ఐదేళ్ళుగా నన్ను బాధిస్తున్న టి.బి. వ్యాధి దూరమైంది" అన్నాడు. ఇందులో నా ప్రమేయమేమీ లేదని నేను చెబుతున్నాను. ఇదే మరొకరైతే తన గొప్పేనని ప్రశంసలందుకునే వారు.

భండారాకు డయబెటీస్ ఉంది. ఈమె నాకు తెలుసు. కాని ఈ టి.బి. వ్యక్తి ఎవరో నాకు తెలియదు. అతను నావద్దకి వచ్చాడు. నేను సత్సంగం చేస్తున్నాను. సత్సంగంలో వివేకం ఇవ్వబడుతుంది.

" బిన్ సత్సంగ్ వివేక్ న హోయీ
రామ కృపా బిన్ సులభ్ న సోయీ "

" సత్సంగము వినా వివేకము రాదు ।
రామకృపా వినా అది సులభము కాదు !! "

సత్సంగములో సత్యమైన బుద్ధి, తెలివి అందించబడుతుంది. దీని వలన నీ జీవితం ఆనందంగా గడుస్తుంది!

నహీం మై జానతా హూ కౌన్ హూం, ఔర్ క్యాం యహాం ఆయా ।
పడా క్యాం కాల్ కీ ఫాంసీ మే, క్యోం మాయా నే భరమాయా ॥

ఇధర్ భట్కా ఉధర్ భర్మా, కోయీ యహ భేద్ బతలాయా ।
బహుత్ పూఛా కిసీ నే ం మేరీ, యహ గుత్థీ న సులఝాయా ॥

పఢీ పోథీ గయా తీరథ్, కియా జప తప రహా బన్ మే ।
న సన్యాసీ ఉదాసీ ఔర్, బనవాసీ నే సమఝాయా ॥

ఏడేళ్ళ ప్రాయం నుంచే ప్రారంభమైన నా ఈ అన్వేషణ జీవితమంతా సాగింది. మొదట్లో నాకు రాధాస్వామి మతం అర్థమయ్యేది కాదు. నేను హిందువును, రాముణ్ణీ, బ్రహ్మనూ విశ్వసించే వాణ్ణి. గొప్ప గొప్ప భక్తులు సైతం అనేక కష్టాల్ని సహించటం చూశాక భక్తుడవటం వల్ల లాభమేముంది అన్పించింది. భక్తులై కూడా దుఃఖాల్ని భరించవలసి వచ్చినప్పుడు భక్తులుగానే ఎందుకు ఉండాలి. ఎవరైనా ఏ పనైనా చేస్తున్నారంటే దాని నుండి ఏదో ఒక ప్రయోజనం ఆశించే చేస్తారు. లాభం లేని పని ఎవరూ చేయరు. మనం చేస్తున్న పని వలన ఆశించిన ప్రయోజనం సమకూరకుంటే మరి ఆ పనిని చేయటం వలన లాభం ఏముంది? మీ వలన నాకు శాంతి లభించింది. అందుకే మీరు నా సత్యమైన సద్గురువులు. " నీకు రాధాస్వామి దయాలుని దర్శనం ఈ సత్సంగీయుల రూపంలో లభిస్తుంది." అని దాతాదయాల్

నాకే పనిని అప్పగిస్తూ చెప్పారు. నాకు ఎట్లా లభించిందో మీకు తెలుసు. ఈ భండారో డయాబెటిస్‌ను దూరం చేసిందెవరు? ఈమె విశ్వాసము, కర్మ అంతే! అందుకే నేను స్పష్టంగా వర్ణిస్తున్నాను. బాబాసావన్ సింహ, దాతాదయాల్ జీ ఇంత స్పష్టంగా వర్ణించలేదు. దాతాదయాల్ తన పుస్తకాల్లో ఎంతో స్పష్టంగా రాసి వెళ్ళారు. కానీ నోటితో చెప్పలేదు? ఆ విషయం ఆయనకే తెలియాలి. నేనెందుకు స్పష్టంగా చెబుతున్నాను? నేను చూస్తున్నా - పదంసింహ ఇంతగా సత్సంగం, సేవ చేసినా కూడా ఈ వృద్ధాప్యంలో పక్షవాతం వల్ల బాధపడుతున్నాడు. మనం అనుభవిస్తున్న సుఖదుఃఖాలు మన కర్మ ఫలితాలే లేదా ఈ ప్రపంచాన్ని విరచించినతని దయ ఫలితాలే అని చెప్పవచ్చు.

చూడు! పాకిస్తాన్, హిందుస్తాన్‌ల మధ్య జరిగిన పోట్లాటలో ఎందరో స్త్రీలపై ఘోరమైన అత్యాచారాలు జరిగాయి. ఇవి వింటూ ఉంటే వెంట్రుకలు నిక్కపొడుచుకుంటాయి. పాకిస్తాన్ సైనికులు సాధారణ ప్రజానీకంపై అత్యాచారాలు జరిపారు. ఇలాంటివన్నీ ఎందుకు జరుగుతున్నాయి? ఇవన్నీ మనం చేసుకున్న కర్మల వల్లనే అని స్పష్టపడుతోంది. మన కర్మలైనా కారణమవుతున్నాయి. లేదా ఈ ప్రపంచాన్ని సృష్టించిన సృష్టికర్త చేసిన అపరాధమైనా కావాలి. ఆయన ప్రపంచాన్ని సృష్టించి మనని ఆపదలలో పడదోశాడు. ఎందరెందరో స్త్రీలు, పిల్లలూ ఏ తప్పు చేయకపోయినా మాటల్లో చెప్పలేని దుర్దశను అనుభవించారు. ఇవి వారి పూర్వజన్మ కర్మ ఫలితాలేమో? ఇలాంటివి చూసి భయభ్రాంతుణ్ణవుతాను. "గురుపదవి"పై వ్యామోహంతో సత్యానికి ముసుగుకప్పి అసలు విషయం మీకు చెప్పకపోతే మీ నుండి కుహనా గౌరవాన్ని, మర్యాదను పొందితే నేనెక్కడికి పోవాల్సి వస్తుంది? నేనిచ్చిన ప్రసాదం వలన కొడుకు పుట్టాడొకరికి. మరొకరికి టి.బి. తగ్గింది. అది చేసింది నేనేనని చెబితే, నా ప్రభావం వల్లనే మీకు మంచి జరిగిందని ఇతర గురువుల్లా చెబితే నాచుట్టూ జనం పెరుగుతారు. డబ్బులు దొరుకుతాయి. చూడండి. వ్యాస్ వాళ్ళొస్తారు. వాళ్ళ చుట్టూ లక్షలాది మంది పోగవుతారు. ఆనంద్‌పూర్ వాళ్ళొస్తారు. వారి చుట్టూ లక్షల మంది చేరతారు. సత్యమైన మనిషి దగ్గరికి ఎవరూ రారు. ఎందుకంటే ఏ విషయాన్నైనా నేను స్పష్టంగా చెబుతాను. నా నిజ అనుభవాలనే వివరిస్తాను. ఓ ప్రాపంచీకులారా! ఇక్కడ రెండు అంశాలున్నాయి. మన కర్మలు, లేదా భగవంతుని దయ. నీవు నీ కర్మలని సరి చేసుకో. ప్రపంచంలో ఉంటూ నీ ఆచరణను సరిదిద్దుకో. నీ నడవడికను శుద్ధి చేసుకో. మెరుగుపరచుకో. అభిప్రాయాలని స్వచ్ఛంగా ఉండేలా చూసుకో.

నీ స్వార్థం కోసం ఎవరికీ దగా చేయకు. నష్టం కలిగించకు. మోసగించకు అత్యాచారాలు చేయడం వదిలిపెట్టు. లేకుంటే కర్మ చక్రం నుండి తప్పించుకోలేవు. కష్టాలు రాకూడదనుకుంటే అది అసంభవమే అవుతుంది. ఏ శక్తీ నీ కర్మ ఫలితాల బారి నుండి నిన్ను తప్పించదు. ఈ సంగతే నాకు స్పష్టంగా అర్థమైంది. అందుకే నీవు నీ నడవడికను పవిత్రంగా, శుద్ధిగా ఉంచుకో. మీరొస్తారు. నేను తిమ్మిని బమ్మిని చేయను. మోసాలు చేయను. విషయాన్ని స్పష్టంగా చెప్పటం వల్ల నాకు కలిగే నష్టం ఏమిటి? తక్కువ మంది నా దగ్గరికి వస్తారు. నేనొకవేళ ఇతరుల్లా దగా మోసం చేస్తే కావలసినంత ధనం సంపాదించగలను. మీకేది లభించినా అది మీ కర్మమే! దాని ఫలితమే! కార్యం, కర్మం సంకల్పం వలన తయారవుతుంది. సంకల్పంలో దృఢత్వం లేనంతవరకు మీ కర్మ ఏర్పడదు. సంకల్ప దృఢత్వం పేరే విశ్వాసం. మీ విశ్వాసం నా పైనే ఉంచాల్సిన అవసరం లేదు. మీలో శక్తి ఉంది. శ్రేష్ఠుడు, ఉన్నతుడు అని మీరనుకున్న వ్యక్తిపై విశ్వాసం పెంచుకోవచ్చు. నీవు నీ పైనే విశ్వాసం పెంచుకో. వ్యక్తులపై విశ్వాసం కుదరకపోతే రాముణ్ణి విశ్వసించు. కృష్ణుని విశ్వసించు. లేదా నీ గురువుపై విశ్వాసం పెట్టుకో. చెప్పవలసిందేదో స్పష్టంగా చెబుతున్నాను. నేనే కాదు ప్రపంచంలో ఏ గురువూ నీకేం ఇవ్వడు, నీకేది దొరికినా అది నీ విశ్వాసం వల్లనే లభిస్తుంది. నీ శ్రద్ధ, ఆచరణల వలన లభిస్తుంది. నీ కర్మ వలన లభిస్తుంది. అయితే నీ కర్మలో దృఢత్వం ఉండటం తప్పని సరి. ఇది నా నిజ అనుభవం. ఇప్పుడు మీరొచ్చారు. రెండు సత్సంగాలు ఏర్పాటు చేశారు. నేను వృద్ధుణ్ణి ఎక్కువ సేపు చెప్పటం కుదరదు. దృఢ నిశ్చయం, దృఢవిశ్వాసం పెట్టుకోండి. నీవెవరిని విశ్వసిస్తే ఆయన నీ దగ్గరే ఉన్నాడనుకో. గురువు హోషియార్ పూర్‌లో లేడు, బనారస్‌లో లేడు. నీ దగ్గరే ఉంటాడు. ఈ వాక్యాన్ని విశ్వసించాలంటే పూర్ణ నిశ్చయం ఉండాలి. జీవునికి పూర్ణ పురుషుని సత్సంగం చాలా అవసరం. ఆయన సాంగత్యంలో ఉన్నప్పుడే సద్గురువు లేదా భగవంతుడు లేదా యజమాని నీఅంతరంలోనే ఉన్నాడన్న విషయ జీవునికి బోధపడుతుంది. ఆయన బయట ఎక్కడా లేడు.

ఈశ్వరయ్యా! మీరు నన్ను ప్రేమిస్తుంటారు. మీరంతా షావుకార్లు. మీరు ట్రస్ట్ ఏర్పాటు చేశారు. ఇందులో నుండి ప్రతి యేడూ బైసాఖికి వెయ్యి రూపాయలు మానవతా మందిరానికి ఇస్తారు. 500/- రూపాయలు రాధాస్వామి జనరల్ సత్సంగ్, హన్మకొండ వారికి ఇస్తారు. ఇది బాగుంది. కానీ నేను మీతో సత్యం చెప్పక, వాస్తవాన్ని మరుగుబెట్టి, సత్యసంధతతో వ్యవహరించక, మీ సేవను స్వీకరిస్తే అది నన్ను పతనం చేస్తుంది. నేను స్పష్టంగా అన్నీ వర్ణన చేశాను గనుక నా ఆత్మకు మీ సేవ స్వీకరించిన దోషం అంటదు.

సంత్ సద్గురు హోదాతో నా విధిని పూర్తిగా నిర్వర్తిస్తాను. సత్యమైన జ్ఞానం పేరే సద్గురువు. సత్యమైన జ్ఞానాన్ని మీకు ఇచ్చిపోతాను. మీరు మీ ఈ కర్మతో సంసార చక్రంలో సుఖంగా ఉండేవీల్లుంది. మీరు మీ కర్మను సరిచేసుకోండి. కర్మలోకే అన్నీ వస్తాయి. 'కర్మ'లో అన్నిటికంటే ముందుగా నడవడిని సరిగ్గా ఉంచుకోవాలి. మంచి బుద్ధితో, నిజాయితీని అలవర్చుకోవాలి. నేనెన్నో సార్లు ఆలోచిస్తుంటాను. ఇది నాకర్మ కాకుంటే ఇంకెవరి కర్మయినా కావచ్చు. ఇంకా మరేదైనా శక్తి ఉంటే దాన్ని సంతులు ప్రారబ్ధం అనీ, యముడనీ, కాలుడనీ అంటారు. మరి ఇందులో మన దోషం ఏముంది? ఆయనెలా చేస్తాడో విరచిస్తాడో దాన్ని మనం అనుభవించాలి. ఈ ప్రపంచపు, జీవన జంజాటంలో ఉండాలని అనుకునే వారెవరు? తూర్పు పాకిస్తాన్ లేదా బంగ్లాదేశ్‌లో ఏం జరిగింది? ఇంట్లో ప్రశాంతంగా ఉండాలనే అందరూ కోరుకున్నారు. కానీ అత్యాచారం నుండి తప్పించుకోలేకపోయారు. తప్పించుకునే ఉపాయం తెలియలేదు. ఏదేశంలో అత్యాచారాలు జరుగుతాయో అక్కడి నుండి వెళ్ళిపోవాలి. ఆ దేశం దేశం కాదు. ఇదే విధంగా ఇది శరీర దేశం, మనస్సు దేశం. పూర్వ జన్మానివీ, ఈ జన్మలోవీ నీ కర్మలు. వీటినుండి విముక్తి పొందటం చాలా కష్టం. ఇది మన దేశం కాదు. మన రాజ్యం కాదు. అందుకే నీవు శబ్ద స్వరూపువి అయ్యేలా, ప్రకాశంలో నివసించగలిగేలా సాధన చెయ్యాలి. సాధన వల్లనే నీ జన్మ మరణాల సమస్త కర్మలు సమాప్తం అవుతాయి.

పడా క్యాఁ కాల్ కీ ఫాఁసీ మే, క్యాఁ మాయా నే భర్‌మాయా ॥

నేను భ్రమల్లోనే ఉండేవాణ్ణి. ఆర్తిగా మనవి చేశాను. ఆర్తనాదం చేశాను. దాతాదయాలుని చరణాలలోనికి వెళ్ళాను. ఆయన నేనెవరినో, ఎక్కడి నుండి వచ్చానో, ఎందుకు వచ్చానో బోధించాడు. నాతో విధి ఈ ఆట ఆడిస్తున్నది. నేను గురువునీ కాదు మహాత్ముడినీ కాను. నాకు ఈ విషయం బోధించడానికే నాకీ గురుత్వాన్ని ప్రసాదించాడాయన. నేనెవరినో నాకు అర్థం అయింది. మీలో ప్రకటిస్తున్న నా రూపం గురించి నాకు తెలియదు. ఆ వచ్చింది నేను కాదు. అసలు రహస్యం బోధపడింది. నాలాంటి స్పష్ట వక్తను, సత్య మనిషిని మీరు గుర్తిస్తున్నారు. గౌరవిస్తున్నారు. ఇది మీరుచేసే పెద్ద ఉపకారం. మీ దయ. కానీ నా స్పష్టవాణిని విన్పించుకునే వారెవరూ లేరు. ఎక్కడెక్కడ మీరు చూస్తున్నారో, పరుగులు పెడుతున్నారో అక్కడంతా దగా, మోసమే ఉంది. అంతటా కపటమే ఉంది. కోట్లాది రూపాయలు నీళ్ళలా ఖర్చవుతున్నాయి? ఎందుకు? అంత్య సమయంలో గురువువచ్చి నిన్ను తీసుకుపోతాడన్న

ఒకేఒక్క భావనతో ఉద్దేశ్యంతో అంతే. ఆ ఒక్క ఊహతో, కల్పితంతో మొత్తం ప్రపంచాన్ని మూర్ఖులనుగా చేశారు. ఆ విషయం ఔనని నేనెలా అంగీకరిస్తాను?

తను ఎవరి అంత్య సమయంలోనూ వాళ్ళ దగ్గరికి వెళ్ళనని, వెళ్ళలేదని బాబా చరన్ సింహ ఒప్పుకున్నాడు. సంత్ కృపాల్‌సింగ్ ఒప్పుకున్నాడు. భాయినందూ సింహ ఇక్కడే కూర్చున్నాడు. ఇతను కూడా తను ఎవరి మరణ సమయంలోనూ వెళ్ళలేదని చెప్పాడు. సత్యమైన విషయాన్ని ఎవరూ ప్రజల ముందు స్పష్టంగా చెప్పరు. మీరుకూడా సత్యాన్ని యథార్థాన్ని వినడానికి సిద్ధంగా లేరు. ఉజ్జయిన్‌లో 85-90 సంవత్సరాల వృద్ధురాలు ఉండేది. ఆమెకు అంత్యఘడియలు సమీపించాయి. చుట్టూ రాధాస్వామి మతస్థులు ఏకత్రితం అయ్యారు. (సంత్)వాణి పఠనం జరుగుతుంది. అందరూ రాధాస్వామి రాధాస్వామి అని జపిస్తున్నారు. ఆమె అనసాగింది. బాబా సావన్ సింగ్‌జీ వచ్చాడు. బాబా జగత్ సింహజీ వచ్చాడు. బాబా ఫకీర్ వచ్చాడు. వీళ్ళంతా ప్రకాశంలో కూర్చుని ఉన్నారు. ఎదురుగా ఓ తోట ఉంది. ఆ తోటలో ఓ అందమైన కుటీరం ఉంది. అది నా కోసమే! నా గురువు నన్ను అక్కడికి తీసుకువెళ్తాడు అంటూ ఆమె రాధాస్వామి, రాధాస్వామి అని నామస్మరణ చేస్తుండగానే ప్రాణం పోయింది. ఏమిటి సంగతి? నేనెందుకు మీకు పదే పదే చెబుతున్నాను. నీ జీవితం శాశ్వతంగా కాలం, మాయల చక్రం నుండి బయటపడాలనే చెబుతున్నాను. నీకు బయటపడాలని ఉంటే బయటపడు. సుఖదుఃఖాల నుండి విముక్తి పొందుతావు.

ఈ బూరుగు ఈశ్వరయ్య గారిని చూడండి! ఈయనకి మోకాళ్ళనొప్పులు. ఇక్కడ సుఖదుఃఖాల బారి నుండి ఎవరుతప్పించుకోగలిగారు? సుఖదుఃఖాల నుండి తప్పించుకోదలచిన వారి కోసమే నా సత్సంగం. కొందరు ధనం కావాలని వస్తారు. మరికొందరు పుత్రుడు కావాలని అడుగుతారు. ఇలాంటి వారి కోసం నేను సత్సంగం చేయటం లేదు. వాళ్ళకి ఒక్కటే చెబుతాను. మీకు ఎవరిపై విశ్వాసం ఉంటే వారిని పరిపూర్ణంగా నమ్ముకోండి. నీకు పుత్రుడు కలుగుతాడు. ధనం దొరుకుతుంది. ఇది నీ అచంచల శ్రద్ధా విశ్వాసాలపై ఆధారపడి ఉంది. నీ విశ్వాసం దృఢమైతే నీ కోరిక ఫలిస్తుంది. హుజూరాబాద్‌లో పదం సింగ్‌ను చూశాక నేను వణికిపోయాను. నేను సత్యప్రియుడను. మోసం, దగాలంటే భయపడతాను. నా మాటల్లో సత్యముందని ఎవరికైనా అన్పిస్తే, దీని వలన ప్రజలకు లాభం కలుగుతుందని ఎవరికైనా అన్పించి సహాయపడితే పడనీ లేకుంటే లేదు. నాకు ఒకరు సహాయపడే అవసరం కూడా లేదు. నేను ప్రాణాల్ని రక్షించుకోవాలనుకుంటాను. మనిషికి తన కర్మఫలం మంచిది కావాలంటే అతను తన నడవడిని, నిజాయితీని శుద్ధిగా ఉంచుకుని కర్మలను

పవిత్రంగా ఉంచుకోవాలి. తన స్వార్థం కోసం ఎవరినీ కష్టపెట్టరాదు. ఎవరి హక్కునూ దోచుకోకూడదు. ఎవరినీ మోసగించకూడదు. ఇది పూర్తిగా మనవశంలో లేదన్పిస్తుంది. వెనక ఏదో శక్తి నీతో ఆ పని చేయిస్తుంటుంది. జీవన విధానం సరళంగా ఉన్న ఊళ్ళో నివసించు. కాలం, మాయల ప్రభావం ఉన్న చోటి నుండి పారిపో. దీని నుండి బయటపడే సరళమైన ఉపాయం నామదానం. అది మీకు ఇస్తున్నాను. నానోటి నుండి ఏది పలుకుతున్నానో అదే నామదానం. జీవన పర్యంతం రామ రామ, రాధాస్వామి, రాధాస్వామి అని వర్ణాత్మక నామాన్ని నాలుకతో జపిస్తే లాభం లేదు. ఈ విషయాన్ని ఎవరూ చెప్పరు. మన అంతరంలో సతతం ధ్వనిస్తుండే శబ్దం ఉంది. అది ధ్వన్యాత్మక నామం. దీనిని శబ్ద బ్రహ్మ అంటారు. నీవు ఈ శబ్ద బ్రహ్మ సహాయం తీసుకో. నీవు బాబా ఫకీరును నమ్ముకుంటే ఈ జన్మ మరణ చక్రం నుండి బయటపడలేవు. ఎందుకు? మరణించేవారి దగ్గరికి నేను పోనే లేదు. అంత్య సమయంలో రాముడొస్తాడు. బాబా సావన్‌సింగ్ వచ్చాడు. దాతాదయాల్ వచ్చాడు. వీరంతా వచ్చి జన్మ మరణ చక్రం నుండి రక్షిస్తారంటే ఎలా నమ్మగలను? అయితే ఒక్కటి నిజం! ఈ రూపాలు ఆ సమయంలో ఎదుటికి రావటం వలన మరో మంచి జన్మ లభించవచ్చు. దీని కారణంగా సంత్ మండలంలోకి వెళ్తావు. నీకు అసలైన నామం ప్రాప్తిస్తుంది. కష్టాల నుండి శాశ్వతంగా తప్పించుకోవాలనుకుంటే నామసాధన చేయాలి.

నిన్నటి నుండి నా మనసు ఎంతో ప్రభావానికి లోనైంది. నేను పదం సింగ్‌ను చూశాను. ఆయన నా గురుభాయి. ఎంతోప్రేమ మనిషి. ఆయన్ని నేను గౌరవిస్తాను, ప్రేమిస్తాను. తనజీవితమంతా రాముడిని, దాతాదయాల్‌ని పూజించాడు. ప్రేమించాడు. ఇప్పుడు వృద్ధుడయ్యాడు. వివశుడయ్యాడు. దీని వలన మనకు ఏం ఋజువవుతోంది? మనిషి కర్మలు ఫలితమివ్వడానికి వచ్చినప్పుడు అతను వివశుడవుతాడు.

ఎవరైనా సాధువుకు, ఫకీరుకు భోజనం పెట్టినందువలన, అతనికి బట్టలివ్వటం వలన నీవు జనన మరణ చక్రం నుండి బయటపడలేవు. దాని నుండి బయటపడదలిస్తే నీ అంతరంలోని ప్రకాశ, శబ్ద రూపమైన బ్రహ్మను అందుకో. దీని వలన నీ అంత్య సమయంలో నీ ఎదుటికి ప్రకాశం వస్తుంది. శబ్ద స్వరూప దర్శనం అవుతుంది. నీ సురత్ ఈ బ్రహ్మ దేశంలో అనగా శబ్ద బ్రహ్మలోకి వెళ్ళిపోవాలి. అప్పుడు జనన మరణ చక్రం నుండి బయటపడతావు. ఈ విషయాన్నే రాధాస్వామి మతం చెబుతోంది. సనాతన ధర్మం చెబుతోంది. మీరు గరుడ పురాణం చదవండి. అందులో స్పష్టంగా రాశారు. మరణ సమయంలో సురత్ శబ్ద బ్రహ్మం అనగా

పారబ్రహ్మం నుండి వెళ్ళిపోతేనే రాకపోకల వలయం సమాప్తమవుతుంది. నేను మీకు అర్థం కావాలని ఎంతో స్పష్టంగా చెబుతున్నాను. సత్యపదం, సత్యాల వర్ణనను, చేయడంలో నా మస్తిష్కంలో ఉన్న శబ్దాల ఆధారంగా ఏదీ వదలకుండా చెప్పాను. అయినా నీ చిత్తవృత్తి, నీ మనసు ఇటువైపు రాకుంటే ఎవరేం చేయగలరు? ఇటు వైపు వచ్చేవారు ప్రత్యేకతగల వారు (విశేష జీవులు) కొందరే ఈ మార్గంలోకి వస్తారు. కొందరే ఇటువైపు అనగా పరమార్థం వైపు వస్తారు. ఇతరుల కోసం పరమార్థం అవసరం లేదు-వాళ్ళు మందిరాలకు వస్తే మంచిదే. దానం చేస్తే మంచిదే! తల్లిదండ్రుల సేవ, సాధువుల సత్సంగం చేయండి! మంచిదే! వీటివలన కనీసం నీ ప్రపంచం బాగుపడుతుంది. సుఖంతో పాటు దుఃఖం, దుఃఖంతో కలిసి సుఖం, మృత్యువుతో కలిసి జీవనం, జీవనంతో కలిసి మృత్యువు కలిసి పయనిస్తాయి.

**" నహీఁ మై జానతా హూఁ కౌన్ హూఁ, ఔర్ క్యాఁ యహా ఆయా ।**
**చరణ రాధాస్వామి కే పకడా, గురునే తజ్ యహ బతలాయా" ॥**

దాతాదయాల్ రాసి ఇచ్చిన ఈ శబ్దం నాకు బోధపడేది కాదు. బుద్ధి వివేకాల జ్ఞానం నా బుద్ధికి అందటం లేదని గమనించాక దాతాదయాల్ ఒక పని చేశాడు. నాకు బాగా జ్ఞాపకం ఉంది. 1919లో నేను బస్రా బాగ్దాద్ నుండి వచ్చి ఆయన పాదాలపై వాలి ఏడ్చేశాను. నన్ను అసలు గృహానికి చేర్చమని వేడుకోసాగాను. "సరే! రేపు ఉదయం నిన్ను నీ ఇంటికి చేర్పిస్తాను....." అన్నారాయన. మర్నాటి ఉదయం వెళ్ళి ఆయన చరణాలకు మొక్కాను. "ఫకీర్ ! నా ఆజ్ఞను పాటించు" అన్నారాయన.

"మహారాజ్! ఏమిటి ఆజ్ఞ" అన్నాను వినయంగా.

"నామదానం ఇవ్వు. సత్సంగాలు చేస్తూ ఉండు! నీకు సత్యమైన సద్గురువు సత్సంగీయుల రూపంలో దొరుకుతాడు".... అన్నారు దాతా. ఆ క్షణాలలో నాకు కొంచెం ఏడుపు వచ్చింది. కొంచెం సంతోషమన్పించింది. ఆయనన్నాడు... "ఫకీర్! కాస్సేపు నవ్వుతావు! కాస్సేపు ఏడుస్తావు. నీకు సంతోషం కలుగుతోందా? దుఃఖమా? అయితే ఎందుకో చెప్పు" అన్నారాయన.

"మహారాజ్! మీరు నాకీ పనిని అప్పగించారు. నాకు ఏమీ రాదు. నేనే ఏడుస్తూ తిరుగుతుంటాను. ఇవాళ మీరు నాకీ బాధ్యత అప్పగించేసరికి నేనేదో గొప్ప వాణ్ణయ్యానన్న భావన, అహంకారం కలిగి సంతోషించాను" అన్నాను. అది విని దాతాదయాల్, "బేవకూఫ్! నేను చెప్పే దాన్ని పాటించు సత్సంగం వలన నీకు బుద్ధి, వివేకం వస్తుంది" అన్నారు.

చనిపోయిన దుర్గాబాయి నా సత్యసద్గురువు. ఈమె అంత్యసమయంలో ఉండగా తనను తీసుకుపోవడానికి బాబా ఫకీర్ వచ్చాడని చెప్పింది. మరి బాబా ఫకీర్ వెళ్ళాడా? లేదు. ఇలాగే అంతరంలో కన్పించిన రూపాలన్నీ నిజమే అనుకునేవాణ్ణి. దేవి వచ్చిందని, కృష్ణుడు వచ్చాడనీ, ఈ రూపం రాముడిదనీ, ఈ రూపం దాతాదయాలునిదనీ అనుకునేవాణ్ణి. మరి మీ అనుభవాల వలన నాకళ్ళు తెరుచుకున్నాయి. వాస్తవం బోధపడింది. అందుకే నా సత్య సద్గురువులు మీరే! మీకు నేను శుభభావనలు ఇస్తాను. గురు స్వరూపులని భావించి నమస్కరిస్తాను. ఎందుకంటే నా రూపం మీ అంతరంలో ప్రత్యక్షమవుతుంది. అది నేను కాదు అనే జ్ఞానం నాకు మీ వల్లనే కలిగింది. నా కళ్ళు తెరుచుకున్నాయి. ఇక మీ కళ్ళు కూడా తెరుచుకోవాలని కోరుతుంటాను. మీ కళ్ళు తెరుచుకుంటే మీరు మీమీ అసలు ఇళ్ళకి చేరుకోవచ్చు. ఈ కర్మ బంధనాలనుండి బయటపడవచ్చు. మీ అంతరంలో ప్రకాశం, శబ్దాల్ని గ్రహించాలి. సద్గురువు యొక్క సత్యమైన చరణాలే ప్రకాశం. సద్గురువు అసలు రూపం శబ్దం.

ఇదే విషయాన్ని రాధాస్వామి మతం చెబుతోంది. హిందూ ధర్మశాస్త్రాలు కూడా చెబుతున్నాయి. శబ్ద బ్రహ్మ, పారబ్రహ్మ. రాధాస్వామి మతం కొత్త మతమేం కాదు. ఇది సనాతన ధర్మ ప్రాచీనశిక్షణకు ప్రతిరూపమే. నేను పాతమద్యాన్ని కొత్త సీసాలో నింపి అందిస్తున్నాను. సంప్రదాయవాదులు తమ తమ పెద్దరికం, గొప్పదనం కోసం ఇలాంటి శబ్దాలు పలికారు. దీని వలన ఇతర ధర్మాల ఖండన, విమర్శ అవుతుంది. మానవ వంశాన్ని పంచుకున్నారు. నేను మీకు అన్ని రకాలుగానూ నిరూపించాను. మీరు ఈ ప్రపంచంలోని దుఃఖాలనుండి శాశ్వతంగా విముక్తి పొందాలనుకుంటే ఎన్ని దానాలు చేసినా, ఉపకారాలు చేసినా ప్రయోజనం లేదు. నేనెందరో 10 నంబర్ బద్మాష్‌లని చూచాను. మాంసం తింటారు. మద్యం తాగుతారు. వ్యభిచరిస్తారు. అలాంటి వారు చనిపోవడానికి రెండు నిమిషాలు పట్టదు. ఈ ప్రపంచాన్ని ఏమనగలం? ఏది మేలు? ఏది కీడు? ఏదీ అంతు బట్టదు. ఇది ఈ లోకం లీల. కొన్ని సార్లు ఇలాంటి తేడాలు చూస్తుంటే బుద్ధి పనిచేయదు. మీరొస్తారు నా విధిని పూర్తి చేసే బాధ్యత నాపైన ఉంది.

**" తూతో ఆయా నరదేహీ మే ధర్ ఫకీర్ కీ బేషా**
**దుఃఖీ జీవకో అంగలగాకర్ లేజా గురుకీ దేశా "**

గురువు దేశం అంటే ఏమిటి?

**" పిండ, అండ ఔర్ బ్రహ్మాండ్ సే న్యారా వహ హై దేశ హమారా! "**

శబ్ద ప్రకాశాల భాండాగారమే గురు దేశం. అక్కడికి వెళ్ళడానికి సరళ విధి, ఉపాయం నేను చూపుతాను. కానీ అక్కడికి వెళ్ళటం నీకు కష్టమన్పిస్తుంది. దీనికి అర్థం నువ్వింకా ప్రపంచంలో దుఃఖితుడివి కాలేదనే! తూర్పు బంగ్లా వాళ్ళు అక్కడ ఉంటూ దుఃఖాల పాలపడ్డారు. అప్పుడే వాళ్ళు తమ ఇళ్ళు వదిలి పారిపోయి భారతదేశానికి వచ్చారు. అక్కడ ప్రమాదం పొంచి ఉందని వాళ్ళకి అర్థమయ్యే సరికి ఇక్కడికి పరుగెత్తుకు వచ్చారు. ఈ ప్రపంచం దుఃఖాల నిలయం అని మీకింకా బోధపడటం లేదు. విరక్తి కలగటం లేదు. అది బోధపడ్డాకే ఈ ప్రపంచం నుండి పారిపోవాలనీ, సురక్షిత స్థానానికి చేరుకోవాలని మీకు తహతహకలుగుతుంది. నిరీక్షించండి. సమయం వస్తుంది. తనకు తానుగా ఈ మార్గంలో నడవని మనిషిని ప్రకృతి శిక్షిస్తుంది. శిక్షించటమంటే భయపెడుతుందని అర్థం. మనం భగవంతుని అంశలం. నీవు నీ తల్లి అంశానివి. నీవు ఆమె శరీరానివి. ఆమె రక్తానివి. పిల్లలు తప్పు చేస్తే తల్లి కొడుతుంది. అంతమాత్రాన తల్లి హృదయంలో పిల్లల పట్ల ప్రేమ లేనట్లే అనుకుంటామా? తల్లి తన సంతానాన్ని ఎందుకు దండిస్తుంది? సరైన మార్గంలో నడవాలని శిక్షిస్తుంది. ఒక వేళ ఇతరులెవరైనా తన పిల్లల్ని కొడితే ఆ తల్లి సహిస్తుందా? తను కొట్టడానికి వెనుకాడదు. ఎందుకు తను నిన్ను దండిస్తున్నది? నీ పై ప్రేమ ఉంది కాబట్టి, నీవు ఆజ్ఞకారివి కావాలని ఆమె కోరుకుంటుంది. ఈ శరీరం ఈ కాలుని దేశంలో దుఃఖం పొందటం తప్పనిసరి. ఎందుకంటే ఇది మన తల్లి ప్రేమ. శబ్ద సురత్‌ను తన వెంట తీసుకుపోవాలని తలుస్తుంది. ఈ ప్రపంచంలో సుఖదుఃఖాలు ఎవరికి వస్తే వారు ధన్యులు. వీరికి తమ జీవనాన్ని మార్చుకునే అవకాశం లభిస్తుంది. నాకు దారిచూపే గురువు లభించాడు కనుక నేను బయటపడగలిగాను. దయ దాతాదయాల్‌దే అయినా నేను మిమ్మల్ని దాతాదయాలురని భావిస్తాను. సురత్ రూపంలో మీరే సద్గురువు స్వరూపాలు అసలు రూపాలు.

దాతాదయాలుని శబ్దం ఉంది. దీని వలన మీకు విశ్వాసం పెరుగుతుంది.

**ఘట్ మే దర్శన్ పావోగే, సందేహ కుఛ్ ఇస్ మే నహీ ।**
**మైతో ఘట్ మే హూం తుమ్హారే, ఢూన్ఢలో ముఝ్‌కో వహీం ॥**

**శబ్ద్ సున్‌తే హో మేరా, అంతర్‌మే చిత్ కో సాధ్ కర్ ।**
**సురత్ మేరా రూప హై, ఇస్ కో సమఝ్‌లేనా యహీం ॥**

సూక్ష్మ హూఁ స్థూల్ హూఁ కారణ హూఁ, కారణ సే పరే ।
దేఖ దృష్టి కో జమాకర్, అపనే అంతర్ మే కహీఁ ॥

చాహ జబ దర్శన్ కీ హోగీ, దేఖలోగే ఆప తుమ్ ।
జాగతేమే సోతేమే సంధ్యామే, మైహూఁ సబకహీ ॥

రాధాస్వామీ ధామ్ మే సేవక్, హూఁ రాధాస్వామీ కా ।
మేలా మేలా రామ్ మే, ఇస్ కీ పరఖ్ ఆయీ నహీఁ ॥

ఫకీర్‌చంద్‌ను గురువనీ, ఈయన హోషియార్‌పూర్‌లో ఉంటాడనీ మీరనుకుంటే పొరపాటు పడుతున్నట్లే! ఫకీర్‌చంద్, సత్యమైన గురువు చిరునామాను సత్సంగంలో ఇస్తాడంతే! అందుకే ఫకీర్‌చంద్ సత్సంగం వినటం వలన అసలు గురువు చిరునామా దొరుకుతుంది. దాతాదయాల్ అసలు గురువు చిరునామా ఇచ్చాడు. ఆయన తన పుస్తకాల్లో స్పష్టంగా రాశాడు. కానీ ఆ విషయం మనకు బోధపడలేదు.

ఘట్ మే దర్షన్ పావోగే, సందేహ కుఛ్ ఇస్ మే నహీఁ ।
మైతో ఘట్ మే హూఁ, తుమ్హారే ధూన్ఢ్‌లో ముఝ్‌కో వహీ ॥

దాతాదయాల్ నాతో ఒక ఆట ఆడాడు. నన్ను ఆడించాడు. ఇది దాతాదయాలుని శబ్దం. మరి సత్య సద్గురువు ఎవరు?

నీవు గురువుల చుట్టూ తిరుగుతుంటావు. ఫకీర్ చంద్ దగ్గరికి వస్తుంటావు. నీవు గౌరవం కోసం, ధనం కోసం, ఇంటి కోసం ప్రయత్నిస్తుంటావు. నీకు దొరికేదంతా నీ కర్మ ఫలం. నీవు ఏది నాటావో దాని ఫలం పొందుతున్నావు. ఒకవేళ నీవు ధనం కావాలంటే ధనం ఇవ్వు. గౌరవం కావాలంటే ఇతరుల్ని గౌరవించు. ప్రేమ కావాలనుకుంటే ఇతరులకి ప్రేమనందించు. నువ్వు ఏది ఇస్తే అది దొరుకుతుంది. ఇవ్వని వారు ఏం తీసుకుంటారు? నా ఆత్మపై ఇప్పుడే బాధ్యత బరువు లేదు. దాతాదయాల్ తన పని తాను నడిపిస్తాడు. నేను నిశ్చింతగా ఉంటాను.

శబ్ద సున్‌తే హో మేరా, అంతర్ మే చిత్ కో సాధకర్
సురత్ మేరా రూపహై, ఇస్‌కో సమఝ్‌లేనా యహీ ॥

నీవు అసలైన సద్గురువు, సర్వాధారుని అంశానివి. నీవు ఏది ఎంత కోరితే అంత నీకు లభిస్తుంది.

**సూక్ష్మ హూఁ స్థూలహూఁ, కారణ హూఁ కారణ్ సే పరే ।**
**దేఖ దృష్టి కో జమాకర్, అప్నే అంతర్ మే కహీ ॥**

నీవు సద్గురువుని నీలోనే చూడాలనుకుంటే సాధన చేయి. ప్రపంచం ఫకీర్‌చంద్ వెంటపడి ఉంది. లోకాన్ని మోసగించిన మహాత్ములు కష్టాలనుభవించారు. దాతా దయాల్ (రాయటంలో) రచనలలో ఏ లోపం చేయలేదు. ఏదీ వదలి పెట్టలేదు. చెప్పటంలో నేను ఏదీ వదిలిపెట్టలేదు. విషయాన్ని స్పష్టంగా చెబుతాను. మీకు ఇష్టమైతే మానవతా మందిరానికి నాలుగు పైసాలివ్వండి. లేకుంటే లేదు. నేను ప్రపంచాన్ని దగా చెయ్యదలచుకోలేదు. ఇది నాలుగు రోజుల ప్రపంచం, మోసం చేస్తే నేను ఏమైపోతాను? ఎక్కడికి వెళ్తాను? నువ్వేది చేస్తే నీకు అదే లభిస్తుంది. మంచి చేస్తే మంచి, చెడు చేస్తే చెడు. అందుకే నీవు నీ మనసును శుద్ధిగా ఉంచుకో.

**చాహ జబ్ దర్శన్ కీ హోగీ, దేఖ్‌లోగే ఆప తుమ్ ।**
**జాగతే మే సోతే మే, సంధ్యా మే మై హూఁ సబ్ కహీఁ ॥**

సత్‌గురువు నీకు జాగ్రదవస్థలో లభిస్తాడు. నీవు రాధాస్వామి దయాలుని అసలైన అంశానివి. పూర్వం నీవు చేసిన కర్మలను నీవు అవశ్యం అనుభవించాల్సిందే! అధికంగా అభ్యాసం చేస్తే ఎక్కువ ధనం దొరుకుతుందనుకోవద్దు. నీవేం ఇచ్చావో నీకు అదే లభిస్తుంది.

**రాధాస్వామి ధామ్ మే, సేవక్ హూఁ రాధాస్వామీ కా ।**
**మేల్ మేలా రామ్ మే, సచ్చీ సమఝ్ ఆయీ నహీఁ ॥**

ఈ మేలారామ్ సత్సంగి బస్రా బాగ్దాద్‌లో ఉండేవాడు. దాతాదయాల్ ఈయన ఉత్తరానికి జవాబు రాశాడు. నేను దాన్ని చదివాను. దీని అర్థం ఏమిటో నాకు బోధపడలేదు. అందుకే నేను స్పష్టంగా వర్ణన చేశాను. ఎందుకంటే మీరు నాకు గౌరవం, మర్యాద ఇవ్వాలనే స్వార్థమేదీ లేదు. మీరు నమ్మండి, నమ్మకపోండి. నా మేధస్సును ప్రకృతి ఇలాగే రూపొందించి పెట్టింది.

ఇలా స్పష్టంగా చెప్పేవారిని లోకం మూర్ఖుడనుకుంటుంది. నేను గురుమతానికి విరోధిని కాను. లోకులు అర్థం చేసుకోరు. ప్రపంచంలో ఎవరు ఎలాంటి వారో వారి నుండి అటువంటి రేడియేషన్ వెలువడుతూ ఉంటుంది. ఎవరి ప్రకృతి ఎలా ఉందో దాని ప్రకారమే అతని ఆచరణ ఉంటుంది. మరి ఈ ప్రపంచంలో శాంతి ఎందుకు లేదు? ఇక్కడ సత్యప్రియుడైన మనిషి, సత్యాన్ని ఇష్టపడే మనిషి ఎవరూలేరు. అందుకే ఇవాల్టి వరకు ఏ మహాత్ముడూ నీకు సత్యాన్ని వర్ణించలేదు. మీరు

గృహస్థులు. నీవు నీ పొట్ట కోసం, లేదా ఇతర వ్యవహారాల కోసం దగా, మోసం చేస్తుంటావు. ఇదొక లోకాచారం. మహాత్ముల రేడియేషన్ ప్రపంచంలో శాంతిని తెస్తుంది. ప్రజలకు లాభం కలిగిస్తుందని మనం ఆశిస్తాం. నీ లోలోపల కపటం పెంచుకుని, ఇతరుల్ని మోసం చేసి దోపిడీ చేయాలనుకుంటావు. లోపలా, బయటా ఒక్కటే లేనప్పుడు, దీని వలన నీకేం లాభం కలుగుతుంది? నా రేడియోషన్ వలన కొందరికి లాభం కలుగుతుంది. నేను సత్సంగంలో సత్యమే చెబుతాను. సత్పురుషుల జ్ఞానం యొక్క రేడియేషన్ ఎక్కడికి వెళ్ళినా మంచి విచారాల్ని, మంచి భావనలను వ్యాపింపజేస్తుంది. మోసగించే వారి సాంగత్యంలో మోసం లభిస్తుంది. తాగుబోతుల సాంగత్యంలోఉంటే నీవు మద్యం తాగడం మొదలుపెడతావు. ఇదే విధంగా మహాపురుషుల సాంగత్యం చేయడం వలన, వారి దర్శనం వలన నీకు మేలు కలుగుతుంది. నీవు ఎవరినైనా ప్రేమగా చూడటం ప్రారంభిస్తావు. నీవు ఎవరినైనా సోదరుణ్ణి చేసుకో, మిత్రుణ్ణి చేసుకో. లేకుంటే ఎవరినైనా నీ శత్రువును చేసుకో. ఎవరైనా సత్పురుషుని సాంగత్యం చేయి. నీ శత్రుత్వం నీకు లాభప్రదం అవుతుంది. ఎందుకంటే అతని హృదయంలో నీ పట్ల సద్విచారాలు ఉంటాయి. శత్రుత్వం ఉండదు. అతని రేడియేషన్ పనిచేస్తుంది. నేను సత్యాన్ని ప్రకటించాను. దీని వలన గురువు నా హృదయంపై ఉంచిన ఏ బాధ్యతా బరువు ఉండదు. మీరంతా నన్ను గౌరవిస్తారు. రొట్టెలు తినిపిస్తారు. డబ్బులిస్తారు. అందుకే నేను స్పష్టంగా చెబుతాను. మీకు మేలుజరగాలని, ఈ స్పష్టవర్ణన వలన కొంత హాని జరిగినా నేను దాన్ని పట్టించుకోను. సత్సంగం చేయటం నాపై ఉన్న బాధ్యత. నా విధి, నా మేలుకోసమే నా గురు మహారాజ్ నాకీ పనిని అప్పగించాడు. సత్పురుషులు తమని గురువుగా భావించమని చెప్పరు. కానీ వీరిని సోదరుడనో, మిత్రుడనో శత్రువనో భావించు. వారిని ప్రేమించటం ప్రారంభిస్తావు. నీ నావ ఒడ్డుకు చేరుతుంది. వీరి హృదయంలో నీ పట్ల కేవలం దయ, సానుభూతి ఉండాలి. ప్రేమ ఉండాలి. ఉపకారం, మేలు చేసే భావన ఉండాలి. నీవు ధనం కోరితే, ధనం లభిస్తుంది. నీవేది దానం చేస్తే నీకు అదే లభిస్తుంది. ఇళ్ళలో ప్రేమ పంచి, ఇతరులతో ప్రేమగా వ్యవహరించు. నీవేది ఇస్తే అదే వస్తువు నీకు దొరుకుతుంది. సాంసారికులకోసమే ఇవాళ నేను చాలా చెప్పాను. ఇకపైన పరమార్థం వర్ణిస్తాను. ఏ వ్యక్తి భవసాగరం దాటాలనుకుంటాడో అతను దాటుతాడు. కానీ పూర్తి సుఖం ఇక్కడ ఎవరికీ దొరకలేదు.

# తనువు, మనసు అర్పణ చేయటం

## సంత్ సద్గురు వక్త్
## పరమదయాల్ ఫకీర్‌చంద్‌జీ మహారాజ్
## సత్సంగం

(అక్టోబర్ 1968, మనుష్యబనో నుండి)

రాధాస్వామి!

**పహల్లే దాతా శిష్‌భయా, జిన్ తన్ మన్ అర్‌పా శీష్ ।**
**పీఛే దాతా గురు భయా, జిన్ నామ దియా బక్‌శీష్ ॥**

నేను పిచ్చివాడిని కావచ్చు! ఆయువు గడిచిపోయింది. రాధాస్వామి మతం, కబీర్ మతం అన్ని ధర్మాలను, సమస్త విచార ధారలను ఖండన చేయటం, విమర్శించటం నాకొక సమస్యగా మారింది. నేను సాధారణ మానవుడిని. ఆ పరమేశ్వరునిపై విశ్వాసం ఉన్న వాణ్ణి. భగవంతుని గురించి తెలియనివాడిని. నా అదృష్టం నన్ను దాతాదయాలుని చరణాలలోకి తీసుకువెళ్ళింది. అక్కడ గురుమతం, గురునామం నాకు లభించాయి. గురుత్వం లభించింది. నాకు అర్ధమైన యధార్థమైన సత్యాన్ని చెప్పాను. నేను చెప్పేదే సరైనదని నేను దావా వెయ్యను. వాదించను. ప్రస్తుతం గురు మతాలలో, అనేక శాఖలలో నామం ఇస్తున్నారు. అనేక ఆశ్రమాలు వెలిశాయి. కోట్లాది మంది గురుమతాలలో సమ్మిళితం అయి ఉన్నారు. నామాన్ని అన్వేషిస్తున్నారు. గురువు తమను కరుణించాలని అనుకుంటారు. రోజూ వందలాది మందికి గురువులు నామాదానాలిస్తుంటారు. కానీ నేను నామదానం ఇవ్వను. ఎందుకు? కారణం వినండి. ఆది సంత్ కబీర్ శబ్దం ఇది :

**పహలే దాతా శిష్‌భయా, జిన్ తన్ మన్ అర్‌పా శీష్ ।**
**పీఛే దాతా గురు భయా, జిన్ నామ దియా బక్‌శీష్ ॥**

ముందుగా తనువు, మనసును అర్పించేవాడే 'నామం' పొందటానికి అర్హుడు. తనువు, మనసు ఇవ్వడం అంటే ఏమిటి? ఎలా ఇవ్వాలి? శరీరంతో సేవించటం, మనసుతో ధ్యానించటం. ఇది తనువు, మనసు ఇవ్వడం అని ప్రపంచంలో భావిస్తారు.

కానీ నేనలా భావించడం లేదు. ఎందుకు? నేను తనువుతో సేవ చేశాను. మనసుతో ధ్యానం చేశాను. చేస్తుంటాను. దేహంతో సేవ చేయటం వలన నామం లభించిందా? సంతుల వచనాల ప్రకారం నామం శబ్దంలో ఉంటుంది. నాల్గవ పదంలో ఉంటుంది.

రాధాస్వామి దయాల్ వాణి

**" నామ రహే చౌథే పద మాహి - యహ ఢూండే తిర్ లోకే మాహీం "**

రాధాస్వామి మతానికి పునాది వేసిన మూలపురుషుడు స్వామీజీ మహారాజ్. ఆయన నామం నాల్గవ పదంలో ఉంటుందనీ, మూడు లోకాలలో వెదకుతున్నారనీ అన్నాడు. తను శరీరమూ కాదు, మనసు కాదు అనే విశ్వాసం కలగనంతవరకు ఎవరూ తనువు, మనసు ఇవ్వజాలరని నా అభిప్రాయం. ఎవరికి ఇస్తారు తనువు, మనసు? బయటి గురువు నీ శరీరాన్ని, మనసును తీసుకుంటాడా? ఇది అజ్ఞానం! హాం! ఒకటి నిజం! బయటి గురువు సత్సంగం ఇచ్చి, తన వచనాల ద్వారా సద్భావనలిచ్చి, సద్విచారాలిచ్చి నీవు తనువు కాదు, మనసు కాదు అనే నిశ్చయాన్ని కలిగిస్తాడు. ఈ నిశ్చయం జీవికి కలిగితే శారీరిక, మానసిక జీవనం కల్పితమని అర్థం చేసుకుని, దాని బంధనంలో చిక్కుబడడు. ఆ సమయంలో అతనికి తన ఆత్మావస్థ కలుగుతుంది. అదే అతనికి నామదానం. సాధారణ జనమంతా సత్సంగానికి అర్హులు తప్ప నామం పొందటానికి కాదని నేననుకుంటాను. అందుకే ఇతర గురువులిచ్చినట్లు ఎవరికీ నేను నామదానం ఇవ్వను.

**" తన్‌మన్ దియా తో భలా కియా, సిర్ కా జా సీ భార్ ।**
**క బహుం కహే కి మై దియా, ఘనీ సహేగా మార్ ॥ "**

ఏ వ్యక్తి అయినా తనువు, మనసు వివేకంతో అర్పించి ఈ దేహం, మనసు కల్పితాలు, మాయ అని అనుకున్నాడనుకుందాం. అప్పుడు అతనికి దుఃఖ సుఖాలు దేని కారణంగా కలుగుతున్నాయో, జీవితంలో ఏదైతే భారంగా ఉందో అది సమాప్తం అవుతుంది. తను వీటిని త్యాగం చేశాననే భావన ఒక వేళ కలిగితే అతనికి మళ్ళీ అతని మనసులో తనువు, మనసు సత్యం అయ్యే విశ్వాసం కలుగుతుంది. ఇక అతను జనన మరణ చక్రంలోకి వచ్చేస్తాడు. ఇలా రెండవసారి చక్రంలోకి రావటం వలన దెబ్బను సహించడం, భరించడం అవుతుంది.

కర్మ జార్ మే ఉరఝ్‌కర్ ఆయ పడీ భవధార్ ।
విషయవాసనా కే బస్ హోకర్, వ్యాకుల్ భయీ అపార్ హిరదే మే అకులాయీ ॥

"నీవు లేకుంటే నా దుఃఖాన్ని ఎవరు తొలగిస్తారని" అంటోంది ధర్మదాసు భార్య ఆమన్ దేవి. తనువు, మనసులే సత్యమని మనిషి సురత్ విశ్వసించినపుడే దుఃఖం ఉత్పన్నమవుతుంది. మరి ఈ దుఃఖాన్ని, ఎవరు దూరం చేశారు? సంత్ కబీర్ దూరం చేశాడు. ఎలా? ప్రపంచం మాయ అని తనకు అర్థమైన అంశాల్ని వివరణగా వచనాలు చెప్పి, బోధించి దూరం చేశాడు. నేను తనువును కాను మనసును కాను అన్న జ్ఞానం సత్సంగం ద్వారా దొరకనంత వరకు ఈ సుఖ దుఃఖాలు పోవు. నేను నామదానం పొంది అభ్యాసం చేసే వాడినే అయినప్పటికీ ఒకప్పుడు ఈ తనువు, మనసుల ఉనికి, జ్ఞానం నాలో నుండి పోలేదు. నేనెవరి అంతరంలోకి పోలేదు. అలాంటప్పుడు నా అంతరంలో ప్రత్యక్షమయ్యే అంశాలు, లీలలు, మాయ, కల్పితాలేనని నాకు బోధపడింది. నాకు ఈ జ్ఞానం నామం వలన ప్రాప్తించింది.

**"మేరీ సతగురు పకడీ చాఁహ్, నహీఁ తో బహజాతీ కర్మ జార్ మే ఉరఝ్....."**

ఈ ప్రపంచంలో మనిషికి శారీరిక, మానసిక సంబంధాల వలన సుఖదుఃఖాలు కలిగినప్పుడు సురత్ కలతచెందుతుంది. మనసు చలిస్తుంది. మరి ఎవరు సహాయం చేస్తారు. సద్గురువు సాయం చేస్తాడు. ఎలా? ఏ గురువైనా శిష్యుని చేయి పట్టుకుని నడిపిస్తాడంటే, చేయి పట్టుకున్నంత మాత్రాన ఆ సుఖదుఃఖాలు తొలగిపోవు. ఇది ఓ క్షణిక, కల్పిత, సాయం దొరుకుతుంది. చెయ్యి పట్టుకోవడం, భుజం పట్టుకోవడం ముంజేయి పట్టుకొని శరణు ఇవ్వటం అంటే గురువు సత్సంగంలో కూర్చోవడమని అర్థం. గురువు సత్సంగం వింటూ, ఆ వచనాల్ని స్మరిస్తూ, వర్ణిస్తూ మననం చేయాలి. ఎందుకనగా నాకు ఈ సందేశ రహస్యం, సార్‌భేదం అనగా సర్వశ్రేష్టమైన రహస్యం, అమృత రహస్యం బోధపడింది. నేను కేవలం సత్సంగం చేయిస్తాను. ఎవరైనా చైతన్యులై సత్సంగానికి అర్హులైతే వారికి నామం ప్రాప్తిస్తుంది. ఎందుకంటే తనువు, మనసు కల్పితాలేనని అర్థం చేసుకోగానే అతని సురత్ గురువు సంకేతం ఆధారంగా నామంతో అనగా శబ్దంతో కలుస్తుంది. ఇక స్మరణ, ధ్యానాల క్రమం శారీరిక, మానసిక స్థితుల్ని సంయమంగా ఉంచుతుంది. ఈ స్మరణ, ధ్యానాలే నామం కాదు. ఏ మనిషైనా ఎంత స్మరణ ధ్యానం చేసినా శారీరిక, మానసిక దుఃఖాల నుండి విముక్తి పొందలేడు. ఇది నా నిజ అనుభవం. అందుకే గురువు నీ చెయ్యి పట్టుకోవటం అంటే ఏమిటి? సత్సంగం చేయటం. కానీ దీనికి ఓ షరతు ఉంది. ఆ

గురువు నామసాధకుడై ఉండాలి. శబ్దంలో ఉండేవాడై వుండాలి. దేహాన్ని, మనసును కల్పితం అనుకోగలిగేవాడై ఉండాలి.

" గురు వహీ జో శబ్ద్ సనే హీ, శబ్ద్ బినా దూస్‌రా నహిఁ సేహీ "
మాత పితా పరివార్ సుత్, లోక్ కుటుంబ్ ధన్‌ధామ్ ।
అంత్ సమయ పరలోక్ మే కోయీ న ఆవే కామ్ ॥
॥ బంధు బేటా నా ॥

భజతే హైఁ సతనామ్ జో, జస్ మానస్ తన్ పాయ్ ॥
పాప్ కర్మ్‌సే పడత్ వే, నరక్ కుండ్ మే జాయ్ "
॥ దేఖ ఫటే ఛాతీ ॥

నాతో ఈ ఆట ఆడించిన దాతా దయాల్‌కు ధన్యవాదాలు. ఈ ఆటతో అనగా గురు పదవి బాధ్యత వలన నాకు అంతకు ముందు బోధపడని ముఖ్య విషయం బోధపడింది.

సత్ నామాన్ని వినేందుకు శబ్దంలో ఉండేందుకు ప్రయత్నిస్తుంటాను.

జబ సతగురు ఉపదేశ్‌కీ, భనక్ పడీ మెరే కాన్ ।
ఉదయ భయో విజ్ఞాన్ ఉర్, నాహిఁ భయో అభిమాన్ ॥ మతి రాతీ·మాతీ ॥

జీవికి గురువు ఉపదేశం బోధపడితే అజ్ఞానం నాశనమవుతుంది. ఎలాంటి అజ్ఞానం? దేహం సత్యమనుకునే భావన. ఇది కేవలం రాధాస్వామి సంత్ కబీర్ మతాల సందేశం, ఆదేశం మాత్రమే కాదు. దేహమూ, మనసూ మాయేనని హిందూ శాస్త్రాలు, యోగవశిష్టం కూడా చెప్పాయి. గురుమతం వారే దీనిని అర్థం చేసుకోలేకపోతే సనాతన ధర్మం వారు కూడా అర్థం చేసుకోలేరు. అంశం ఒక్కటే!

సనాతన ధర్మానికీ, రాధాస్వామి మతం, కబీర్ మతం వంటి గురుమతానికీ భేదం ఉందని నేననుకోను. తమ శాస్త్రాలు చెప్పిన విషయాల్ని క్రియాత్మక రూపంలో అర్థం చేసుకోలేకపోయారు హిందువులు. అలాగే గురుమతం వారుకూడా అర్థం చేసుకోలేకపోయారు. అందుకే నేను శిక్షణనుమార్చాను. దాని వలన మన ధార్మిక భేదభావాలు దూరం కావాలని, వాస్తవికత బోధపడాలని, అర్హులైన వారికి పని జరిగిపోవాలని నా అభిప్రాయం.

" కర్ జోరే ధరమ్ న కహే, కరుణా సింధు కబీర్
తుమ్ నహీఁ హోతే జగత్‌మే, కో హర్‌తా మేరీ పీర్
తబహీతో తేరే గున్ గాతీ " ॥

ఈ స్థూల, సూక్ష్మ పదార్థాలు లేదా శారీరిక, మానసిక స్థితి గతులన్నీ కల్పితాలు, మాయలనే జ్ఞానాన్ని గురువు మనిషికి ఇస్తాడు. ఈ జ్ఞానం వల్లనే నాకు శాంతి లభించింది. నామం నుండి నిలకడ, స్థిరత్వం లభించింది. ప్రపంచంలోని ప్రాణులు ఈ ఉన్నతమైన శిక్షణకి అర్హులుకారని అనుకుంటూ ఉంటాను. ఎందుకంటే ప్రాపంచికులు ఈ తనువు, మనసులలోనే సుఖాన్ని, ఆనందాన్ని వెదుకుతుంటారు. కోరుకుంటారు. అందుకే నేను 'మనుష్యబనో' "మనిషివికా"! అన్న నినాదమిచ్చాను. మనవతా నియమాలపై నడవటం వలన, మానవతను ఆకళింపు చేసుకొని నిజమైన మనిషిగా ఎదిగినందువలన మన శారీరిక, మానసిక స్థితులు సుఖమయం, శాంతిమయం, ఆనందమయంగా మారగలుగుతాయి. మనుష్యబనో ప్రచారం ఏనామంతోనూ ముడిపడి లేదు. ఇది మానవత కన్నా ఉన్నతమైన స్థితి. మనుష్యత్వమే, మానవత్వమే ఆత్మికతకు మూలం అంటాను నేను.

సత్సంగంలో కూర్చుని శ్రద్ధగా సద్గురువచనాలని వినటం, దర్శించటమే తనువు మనసు అర్పించటమని ఒకప్పుడు మీరే స్వయంగా చెప్పేవారు కదా ఇవాళ పై స్థాయిలో చెబుతున్నారేమని మాస్టర్ మోహన్‌లాల్ ప్రశ్నించాడు.

సత్సంగంలో కూర్చుని సంపూర్ణ నిష్టతో, ప్రేమాసక్తులతో, శ్రద్ధతో సద్గురు వచనాలను వినటం కూడా తనువు, మనసు ఇవ్వటమే అవుతుంది. నిజమే! అయితే ఆ సమయంలో అతనికి సంపూర్ణ నిశ్చయం కలిగి ఆచరణలో ఉంచి క్రియాత్మక జీవనంలో నడవడిలో మార్పు తీసుకురావటం అవసరం. సమాధిలోనో, జాగ్రదవస్థలోనో, స్వప్నంలోనో కొందరు నన్ను సందర్శిస్తారు. మరి నేను వారిలోకి వెళ్ళలేదు కదా! ఈ రహస్యాన్ని వెల్లడించడమే నేనిచ్చే నామదానం. తమలో సాక్షాత్కరించిన, తమతో మాట్లాడిన గురువు లేదా రాముడు లేక మరొకరు అసలైన, సత్యమైన భగవంతుడని అనుకున్న వారికి నామం ప్రాప్తించదు. జనన మరణాల వల్ల నుండి బయటపడలేరు. ప్రస్తుతం అనేక గురుమతాల వాళ్ళున్నారు.

రాధాస్వామి దయాలుని సందేశాన్ని, వాణిని అర్థం చేసుకొనడానికి గురువు, శిష్యుడు ఇద్దరూ యోగ్యులు కారు. స్వామీజీ మహారాజ్ స్పష్టంగా చెప్పాడు ఈ శబ్దాలలో...

ఏ మహాత్ముడైనా అసలు విషయాన్ని మరుగుపెట్టక, పరదాలు తొలగించాడా? నీ అంతరంలో నేను సాక్షాత్కరించలేదని సుస్పష్టంగా తెలిపాడా? ఇలాంటి గురువులు నామదానం ఎలాఇస్తారు? దీనివలన జనన మరణాల నుండి జీవులు బయటపడగలరా?

అందుకే నేను పారమార్థిక దృష్టి నుండి, అర్హులను దృష్టిలో పెట్టుకుని అందరికీ మేలు జరగాలన్న నిర్ణయంతో నన్ను నేను సంత్ సద్గురు వక్త్ అన్నాను.

" జిస్ పర్ దయా ఆదికర్తా కీ - వహ హై పర్ న్యామత్ పావై "

ఈ శబ్ద్‌లో మనస్సుకి సంబంధించిన విస్తారమైన వర్ణన ఉంది. దీనిని **అర్థం** చేసుకోవాలి. తెలుసుకోవాలి. నియంత్రణ చెయ్యాలి. దీనిని తెలుసుకొని, **అర్థం** చేసుకొని, నియంత్రణలోకి చేసేటందుకే జపం, తపం, సాధన, సత్సంగం మొదలైనవి నిర్దేశించబడ్డాయి. అందుకే ఈ మనస్సును పరిశోధన చెయ్యండి. పరీక్షించండి. క్రియాత్మక జీవనం ద్వారా మనసు యొక్క నిర్మాణం పటిష్టం చెయ్యండి. అందువలన మార్గం సుగమం అవుతుంది. జీవనంలో శాంతి దొరుకుతుంది. ముందుగా మీ ఇళ్ళలోని స్థితిగతుల్ని పరిశీలించండి. అత్తా కోడళ్ళు, వదినా మరుదులు, అన్నదమ్ములు ఉంటారు. ఒకరంటే ఒకరికి పడదు. ఈ వివాదాల్ని పరిష్కరించి ఆపవలసిఉంది. ఇవేవీ చేయక తాము సంత్‌మతంలోని వారమని భ్రమిస్తే పొరపాటే అవుతుంది. సంత్ మతంలో ఆచరణ ముఖ్యం. ప్రతివారూ ఆచరించవలసిందే తప్ప మాటలతో సత్యలోకం లభించదు. అందుకే మీకు సరళమైన యుక్తి చెబుతాను. దీని వలన జీవన నిర్మాణం సులభమవుతుంది. అదే ప్రేమ మార్గం. పరస్పర కలహాలు మాని ప్రేమను పంచుకునే పద్ధతి ఆచరించండి.

**అందరికీ శాంతి - అందరికీ రాధాస్వామీ**

# శ్రేష్ఠమైన సంతానం
## సంత్ సద్గురు వక్త
## పరమదయాల్ ఫకీర్‌చంద్‌జీ మహారాజ్
# సత్సంగం
### (మనుష్యబనో, సెప్టెంబరు 1968 సంచిక నుండి)

రాధాస్వామి!

ఏ ఆఫ్‌తావే సాదిక్ ! పర్దా ఉఠాదే అప్‌నా ।
ఆఁఖేఁ తరస్ రహీహై, జలవా దిఖాదే అప్‌నా ॥

ఆఫ్‌తావే సాదిక్ అంటే సత్య సూర్యుడు. వాస్తవిక సూర్యుడు. అతనెవరు? బాహ్య పూర్ణ పురుషుడు. ప్రపంచంలో ఉంటూ ప్రాపంచిక పరిజ్ఞానం కలిగి ఉండటమే గాక నాలుగవ పదం, పరమ పదానికి సంబంధించిన అనుభవజ్ఞానం కలిగిన వ్యక్తే బాహ్య పూర్ణ పురుషుడు. ఈ ప్రపంచంలో రోజులు గడపడానికీ, ఆ తరువాత కూడా సుఖశాంతులు పొందేందుకు తగిన వివేకం, జ్ఞానం, బుద్ధి, తెలివి ప్రసాదిస్తాడు. ప్రస్తుతం ప్రపంచమంతా దుఃఖమయమై ఉంది. దీనికి కారణం లోకం అజ్ఞానంలో చిక్కుబడి ఉండడమే! జీవించడానికి గల రహస్యం ఏమిటో చాలా మందికి తెలియదు. జపతపాలలో, అభ్యాస సాధనల్లోనే నా జీవితం గడిచింది. నా అనుభవాల ఆధారంతో అజ్ఞానానికి ఆవరించిన తెరలు తొలగించి సత్యమైన రహస్యం చూపిస్తున్నాను. ఆచరిస్తే మీకు మేలు జరుగుతుంది.

ప్రస్తుతం ఎందరో కుటుంబీకులు తమ సంతానం వల్లనే బాధపడుతున్నారు. అయోగ్యులైన పిల్లలతో సమస్యలను ఎదుర్కొంటున్నారు. రోగాల వలన, దారిద్ర్యం వలన కష్టాలపాలవుతున్నారు. ఈ దుఃఖాల నుండి తప్పించుకోవడానికైనా అజ్ఞానానికి గల పరదాలను తొలగించాల్సిన అవసరం ఉంది. సంతానం వలన, ఆరోగ్యం వలన, దారిద్ర్యం వలన అనేక సమస్యలు ఎదురవుతుంటాయి. అసలు ఆ సమస్యలే ఉదయించకుండా చేసుకునే జ్ఞానం మీకు లేదు.

మీలో కొందరు మీ పిల్లవాడు మీ మాట వినటం లేదనీ, అదుపులో లేడనీ బాధపడుతుంటారు. ఒకరికి ఒకరకమైన సమస్య అయితే మరొకరికి మరొకరకమైనది. ఇవన్నీ ఎందుకిలా ఏర్పడుతున్నాయి? ఆలోచించండి. నీవు గోధుమ విత్తనాల్ని నాటావు. వరిపంట పండాలని ఆశిస్తే జరిగే పనేనా? మేలిరకం విత్తనాలు నాటినా తగిన నీరు, ఎరువు సరఫరా చేయ్యకుంటే పంట పుష్కలంగా పండుతుందా? విషయం మీకు సులభంగా బోధపడాలని ఈ ఉదాహరణ చెప్పాము. సంభోగ సమయంలో స్త్రీ పురుషులు ఎటువంటి భావనలతో, ఆలోచనా విచారాలతో ఉంటే ఆరకమైన, వాటి లక్షణాలు గల ఆత్మ బ్రహ్మాండంలో నుండి వచ్చి గర్భంలో ప్రవేశించి శిశువు రూపం ధరిస్తుంది. ఆ సమయంలో తల్లి దండ్రుల భావ విచారాల ప్రభావమే సంతానం పైన ఉంటుంది. పిల్లవాడు గర్భంలో ఉన్నప్పుడు తల్లి ఎటువంటి ఆలోచనలు చేస్తే ఆ సంస్కారాలు పిల్లవాడి పై పడతాయి. అంతేకాదు శిశువు ఈ లోకంలోకి వచ్చిన వేళ అంటే జన్మించిన మరుక్షణం మొట్టమొదట పిల్లవాడిని తాకిన, ఎత్తుకున్న వ్యక్తి సంస్కారాలు ఆ శిశువుపైన ప్రసరిస్తాయి.

సంతానానికి ఎటువంటి బోధన, శిక్షణ ఇస్తే అతని జీవనం ఆ రకంగా తయారవుతుంది. మనకు యోగ్యమైన సంతానాన్ని ఉత్పన్నం చేసే పద్ధతి తెలియదు. విషయవాసనల లోలత్వానికి లొంగిపోయి అదుపు తప్పిన స్థితిలో స్త్రీ వద్దకు వెళ్తారు. తత్ఫలితంగా కలిగిన సంతానం మీకు నచ్చని రీతిలో ప్రవర్తిస్తున్నారంటే దానికి బాధ్యత మీదే. ఎందరెందరో నా దగ్గరికి వచ్చి "నా కొడుకు నేను చెప్పినట్లు వినటం లేదు, చెడిపోతున్నాడు" అని వాపోతుంటారు. అందుకే నేనీ విషయాల్ని బాహాటంగా చెబుతున్నాను.

ఈ అంశంపై మీకు కొన్ని ఉదాహరణలు చెబుతాను. దీని వలన మీకు మరింత సులభంగా బోధపడుతుంది. మహాభారతంలోని వీరాభిమన్యుని ఉదంతం మనకు తెలుసు. అతను సుభద్ర గర్భంలో ఉన్నప్పుడు అర్జునుడు చక్ర(పద్మ) వ్యూహాన్ని ఛేదించే పద్ధతి చెప్పాడు. చక్ర(పద్మ)వ్యూహం ఛేదించి లోపల ప్రవేశించాక బయటికి వచ్చే మార్గాన్ని, విద్యను అర్జునుడు చెబుతుండగా సుభద్రకి కునుకు పట్టింది. ఆమె ఆ ఉదంతం విన్లేదు. మహాభారత యుద్ధంలో చక్రవ్యూహాన్ని అభిమన్యుడు ఛేదించి శత్రు సైన్యం లోపల చొరబడ్డాడు. కానీ బయట పడే మార్గం మాతృగర్భంలో ఉన్నప్పుడు విననందున అతనికి మార్గం తెలియలేదు. ఫలితంగా శత్రువుల కుట్రకు బలయ్యాడు. ప్రాణాలు పోగొట్టుకున్నాడు.

రెండవ ఉదాహరణ అక్బర్ పాదుషాని చెప్పుకోవచ్చు. అక్బర్ తల్లి గర్భంలో ఉన్నప్పుడు ఆమె ఓ రోజు నేలపైన భారతదేశం చిత్రపటం చిత్రించసాగింది. అంతలో సామ్రాట్టు అక్కడికి వచ్చి, " బేగం! ఏం బొమ్మ చిత్రిస్తున్నావు?" అని అడిగాడు.

" ప్రభూ! నాకు పుట్టబోయే కొడుకు దేశంలో ఇంత మేరకు రాజు కావాలని నా కోరిక" అంది. ఆ సంస్కారం ప్రభావం వల్లనే అక్బర్ అనేక ఆక్రమణలుచేసి విజయాలు పొందాడు. చక్రవర్తిగా గణుతికెక్కాడు. ఇది అతను ఎలా చేయగలిగాడు? మాతృగర్భంలో ఉండగా తల్లి ఆలోచించిన పద్ధతి, భావనలు అతనిపై ప్రగాఢమైన ప్రభావాన్ని వేశాయి.

అభిమన్యుడు తల్లి గర్భంలో ఉండి విన్నంతమాత్రాన చక్రవ్యూహాన్ని ఛేదించే విద్య అలవడింది. మరి తల్లి గర్భంలో శిశువు ఉన్నప్పుడు కామాతురతతో ప్రవర్తిస్తారు. ఈ కామ ప్రభావం పసివాడిపై పడకుండా ఉండదు కదా! పడుతుంది. అవశ్యం పడుతుంది. యవ్వనానికి ముందే కామాతురులవుతారు. దానికి వశీభూతులై దురాచారాలు చేస్తారు.

ఆలోచించండి, మీ సంతానం వలన మీరు క్షోభపడుతున్నారు. ఇదెందుకు సంభవిస్తోంది? వీళ్ళంతా అదుపు తప్పిన తల్లిదండ్రుల సంతానం. ఇందులో తప్పంతా తల్లిదండ్రులదే అనవచ్చు. ఎటువంటి బీజం వేస్తే అటువంటి ఫలసాయం, పెరిగిన వాతావరణ ప్రభావాన్ని బట్టి పిల్లవాడు వివశుడై ప్రవర్తిస్తాడు. పిల్లల దోషం ఏమాత్రం లేదు. తల్లిదండ్రులు ఎటువంటి వారైతే సంతానం కూడా అలాంటిదే అవుతుంది.

ఇక నా పిల్లల గురించి చెబుతాను. దాతాదయాల్ సన్నిధికి రాకముందు నేను చిన్నప్పటినుండి శ్రీకృష్ణుని రూపంలో భగవంతుని విశ్వసించేవాణ్ణి. సదా ఆయన ధ్యానంలో ఉండేవాణ్ణి. నా తొలిశిశువు తల్లి గర్భంలో ప్రవేశించింది. ఆ రోజుల్లో కృష్ణుని రూపం పరిపూర్ణంగా ప్రకాశవంతమై నాకు దర్శనం ఇచ్చేది. "నీకు తేజోవంతుడైన పుత్రుడు ఉదయిస్తాడని" నా భార్యకు చెప్పాను. కొన్నాళ్ళకి పిల్లవాడు జన్మించినప్పుడు పక్కింట్లో ఓ వృద్ధుడైన జ్యోతిష్యుడు తారాచంద్ ఉన్నాడు " ఏమిటి అలజడి! ఆర్భాటం!! వాళ్ళింట్లో ఏమిటి విశేషం" అని తన కూతురిని అడిగాడు.

" పండిత్ మస్తరాం (నాతండ్రి) కి మనవడు పుట్టాడు" అని సమాధానం చెప్పిందామె. వెంటనే ఆయన జన్మకుండలి వేసి, "ఈ శిశువు పుట్టిన వేళలో ఉన్న

గ్రహ సంచారాన్ని బట్టి పరికిస్తే ఇతను ఓ మహారాజు అయినా అవుతాడు లేదా ఒక మహాయోగి అయినా అవుతాడు. తండ్రి, తాతలు సామాన్యకుటుంబీకులు. ఇతను బతకడం కష్టం"... అని చెప్పాడట. ఈ విషయం తెలియని మా నాన్నగారు ఆయన దగ్గరికి వెళ్ళి మనవడి జన్మకుండలి-జాతకచక్రం వేసి ఇమ్మని అడగ్గా ఆయన, " పిల్లవాడు ఎంతో భాగ్యశాలి. అతను బతికితే నీ వంశానికే ఎనలేని కీర్తి ప్రతిష్టలు సంపాదించిపెడతాడు. నీ కులం తరిస్తుంది. భారతదేశమే తరిస్తుంది. అంతటి గొప్ప వాడవుతాడు. ఐదు సంవత్సరాల తరువాత జాతక చక్రం వేయించండి" అని చెప్పాడట!! కొన్నాళ్ళకు ఆ పిల్లవాడు మరణించాడు.

నా భార్య మరోసారి గర్భిణిగా ఉన్నప్పుడు నేను 'నాకు పుట్టబోయే బిడ్డకి కామం ఉండకూడదు. క్రోధితురాలు కారాదు. లోభి కావద్దు, మదమత్సర్యాలు అంటకూడదు. అరిషడ్వర్గాలకు అతీతంగా ఉండాలని', అనుకున్నాను. ఫలితంగా జన్మించిన ఆ బిడ్డకు ఏనాడూ కోపం వచ్చేది కాదు. ఏ భావము చూపక నిర్వికారంగా ఉండిపోవటం కూడా బాధకరమే అయింది నాకు.

మరొక ఉదాహరణ వినండి. నేను గర్భంలో ఉన్నప్పుడు మా అమ్మ రైల్వే ట్రాఫిక్ మేనేజర్నీ, స్టేషన్ మాస్టర్నీ గమనించేది. నాకు కూడా ఇలాంటి కొడుకు కలిగితే బావుండునని అనుకునేది. ఆమె ప్రబలమైన కోరిక ఫలితంగా నేను స్టేషన్ మాస్టర్నయ్యాను. నా తమ్ముడు ట్రాఫిక్ మేనేజర్ అయ్యాడు.

చరిత్రలో రాజుల కథలుచదువుకున్నాం. విన్నాం. ఒక రాజు గారి భార్యకి ముగ్గురు పుత్రులు కలిగారు. ముగ్గురూ వైరాగ్యపరులు కావటం చూసి, రాజు విచారమగ్నుడయ్యాడు. తనరాజ్యానికి భావి పాలకుడు ఎవరు? రాజ్యాన్ని సంభాళించగల పుత్రుడుదయిస్తే బాగుండుననే సంకల్పం అతనికి కలిగింది. ప్రగాఢమైన కోరిక సంస్కారంగా పరిణమించి తన ఉత్తరాధికారికాగల లక్షణాలున్న పుత్రుడిని పొందాడాయన.

మన తల్లులే జాతిని నిర్మించేవారు - మార్చేవారు - వాళ్ళకిది బోధపడితే, తమ ఆలోచనా విచారాలను, సంస్కారాలను మంచివిగా మార్చుకుంటే ఉత్తమ సంస్కారాలు, సద్విచారాల్ని తమలోని శిశువుల కందించి జాతినే ఉన్నత శిఖరాలకు చేర్చగలరు. చెడు కుసంస్కారాల మురికి కలుషిత వాతావరణం తొలగిపోయి సద్భావనలు వ్యాపిస్తాయి. శ్రేష్ఠమైన సంతానాన్ని ఉత్పన్నం చేసి దేశోన్నతిని

సాధించగలిగేది తల్లిదండ్రులే. సాధు మహాత్ములు జీవించడానికి రహస్యం చూపించగలుగుతారు. పరమార్థం బోధించగలుగుతారు. జాతి నిర్మాతలు స్త్రీలే! నాయకులు చేసేలా అయితే గాంధీ, నెహ్రూ వంటి నాయకులు చేసి వెళ్ళేవారేమో! అందుకే నేను మానవమందిరంలో నోటీస్‌బోర్డ్‌లో కొన్ని అంశాలురాయించాను. విమెన్ ఆర్ బిల్డర్ ఆఫ్ ది నేషన్ . నాట్ ది లీడర్స్ అని. ఇది సంకల్ప ప్రపంచం. మనోమయ ప్రపంచం.

ఈ మధ్యే ఒక మహిళ వచ్చింది. తన కొడుకు గురించి ఫిర్యాదు చేసింది. ఎక్కడికి వెళ్ళినా ఏదో ఒక వస్తువు పడదోస్తాడని, విరగ్గొడతాడని చెప్పింది. "ఈ పిల్లవాడు నీ గర్భంలో ఉన్న రోజుల్లో నీవెవరిని ధ్యానించే దానివని" అని ప్రశ్నించాను. తను హనుమంతుని పూజించి, ధ్యానించేదానిని చెప్పింది. అయితే పిల్లవాడు చంచలంగా ఉండటం సహజమేనని చెప్పాను. తల్లిదండ్రుల భావనల, సంస్కారాల ప్రభావం ఇలా ఉంటుంది.

నీకు నీ సంతానం వలన దుఃఖం కలుగుతోంది. అలాంటప్పుడు నీకు రామనామ బోధన చేస్తే తప్పవుతుంది. దురాచారవంతుడైన కొడుకు నీ పొరపాటు వల్లనే ఇలా తయారయ్యాడని నీకు తెలియాలి. అలా తెలిస్తే నీవిక బాధపడవు. నీ ఉదాహరణ చూసి, విషయం విని ఇతరులు కూడా సత్సంతానాన్ని ఉత్పన్నం చేస్తారు.

మీపై మీరు అదుపుతప్పి, అయాచిత సంతానాన్ని కనకండి. ఇలాంటి సంతానం యోగ్యులు కావాలని, సంయమంతో వ్యవహరించాలని ఆశించటం దురాశే అవుతుంది.

శిశువు జన్మించగానే తొలిసారి ఎవరు వారిని తాకితే, వారి సంస్కారాలు పడతాయని ఇంతకు ముందు చెప్పాను. నేను చెప్పే విషయాలన్నీ అనుభవకపూర్వమైనవే! దీనికి ఒక ఉదాహరణ చెబుతాను. ఫరీద్‌పూర్‌లో నేనుండే రోజుల్లో మా ఇంటికి దగ్గర్లోనే ఓ మిత్రుడు ఉండేవాడు. వాళ్ళింట్లో ఓ శిశువు జన్మించింది. పుట్టిన తరువాత 21 రోజుల వరకూ ఆ శిశువు ఏడుస్తూనే ఉంది. నేను ఓ మహాత్ముడినని నా మిత్రుని విశ్వాసం. ఏడ్చే పాపాయిని ఎత్తుకుని మా ఇంటికి వచ్చాడు. నాకు అతని కుటుంబ స్థితిగతులు తెలుసు. విశేషమేటని అడిగాను. పాప ఏకధాటిగా 21 రోజులనుండీ ఏడుస్తోందని చెప్పాడు. పురుడుపోసిన దాయి వివరాలు అడిగాను చెప్పాడు. ఆమెకి ఏదో కష్టం వచ్చినందున ఎంతో బాధపడుతోంధని, అందుకే

ఏడుస్తూనే పురుడు పోసిందనీ, పుట్టిన బిడ్డను తొలిసారిగా తనే అందుకుని పొత్తిళ్ళలో పడుకోబెట్టిందనీ చెప్పాడు. విషయం నాకు అర్థమైపోయింది. తొలిసారిగా దాయి-ప్రభావం శిశువుపై పడిన కారణంగానే బిడ్డ ఏడుస్తోందని చెప్పాను. అతనికి కొన్ని పువ్వులిచ్చి " ఇరవై నాలుగు గంటల పాటు బిడ్డని ఈ పువ్వుల్లోనే పడుకోబెట్టు. అమ్మాయి ఏడుపు మానుతుంది" అని చెప్పాను. అమ్మాయి ఏడుపు మానేసింది.

పిల్లల విషయంలో అన్నిటి కంటే ముందుగా తల్లిదండ్రులది దోషం. రెండవది మాష్టర్లది. మూడవది ధర్మ సంప్రదాయాలది. నాలగవది గురువులది. ఇన్ని లోపాలుండగా శుభం జరగాలంటే ఎలా సాధ్యపడుతుంది?

తల్లిదండ్రులు తమ దోషభూయిష్టమైన ఆలోచనలతో భావాలతో సంస్కారాలతో ఉండి బిడ్డ గర్భంలో ఉన్నప్పుడు కామవిలాసాలలో కాలం గడిపారు. మనసులో దుర్విచారాలకు స్థానం ఇచ్చారు. ఇక పుట్టి పెరుగుతుంటే, చుట్టూరా ఉన్న సమాజం కూడా ఏమాత్రం ఆరోగ్యకరంగా లేదు. పరసరాలలోని సమాజం స్వచ్ఛంగా, కళంకరహితంగా లేదు. బళ్ళలో మాస్టర్లు ఉత్తమశిక్షణ ఇవ్వలేదు. సాధు మహాత్ములు సైతం సత్యబోధన, జ్ఞానం ఇవ్వలేదు. ఇక జీవుని ఉన్నతి జరగాలంటే ఎలా కుదురుతుంది?

అందుకే నిజ అనుభవాల ఆధారంతో చెబుతున్నాను. ప్రపంచంలో ఉంటూ 'శివసంకల్పమస్తు'ని పాటించండి. మనస్సు, వాక్కు, కర్మల ద్వారా పరిశుద్ధంగా ఉండేందుకు ప్రయత్నించండి. శుభకరమైన ఆచారాలు, ఆలోచనలు, భావనలు పెంచుకుని వ్యవహరించండి. మీరు త్రికరణ శుద్ధిగా లేకుంటే ఏ రాముడూ, ఏ గురువూ సాయపడరు. జీవనం ఎలా గడపాలో మీకు గురువు బోధిస్తాడు. సత్సంగంలో సత్యమైన జ్ఞానం, సత్యమైన బుద్ధి ఇస్తాడు. జీవించే ఉపాయం చెబుతాడు. అదుపు తప్పిన మనసుని అదుపులో పెట్టి ఏకాగ్రం చేయడానికి స్మరణ, ధ్యానం, భజన ఉండనే ఉన్నాయి.

# 'సత్ సనాతన ధర్మం' నుండి
# 'మనసా, వాచా, కాయా, కర్మణా' పవిత్రత

# సంత్ సద్గురు వక్త్
# పరమదయాల్ ఫకీర్‌చంద్‌జీ మహారాజ్
# సత్సంగం

రాధాస్వామి!

నా జీవితంలో 81 సంవత్సరాలు గడిచిపోయాయి. నా సోదరుని భార్య తాలూకు పువ్వులు తీసుకుని, నదిలో కలపడానికి హరిద్వార్ కుంభమేలాకు తొలిసారిగా వెళ్ళాను. అప్పుడు సుమారు 20-21 సంవత్సరాల వాడినేమో! నేను పూర్తిగా కల్లాకపటం లేని వాణ్ణి. నిజాయితీ పరుడను, కనఖల్‌లో పూలు వేసి మనపేరు రాయించి రావాలని నా సోదరుడు చెప్పాడు. నేను రైలు దిగగానే కొందరు చుట్టుముట్టి ఎక్కడినుండి వచ్చారు అని అడిగారు. నేను సత్యవాదిని. ఫలానా ఊరి వాడిననీ, ఇలా పూలు వేయడానికి వచ్చాననీ చెప్పాను. వచ్చిన వారిలో ఒకతను, 'నేను పండానీ..."అన్నాడు. "మా పండా ఫలానా వ్యక్తి. ఆయన కోసం చూస్తున్నాను' అన్నాను నేను. "నేనాయన గుమస్తానే. మీరు పదండి."…. అన్నాడు. నా సోదరుడు ఇచ్చిన వస్తువులన్నీ అతనికి అందించి మా పేరు నమోదు చేసుకోమన్నాను. అది హరిద్వార్ పొడిపైన ఉంది. మీరు అక్కడికి వెళ్ళండి అంటూ జట్కాబండిని మాట్లాడాడు. టాంగా వాడికి ఆరణాలుతనే ఇచ్చాడు. నేను హరిద్వార్‌కి చేరాక అక్కడి పండా నన్ను ఇష్టమొచ్చినన్ని తిట్లు తిట్టాడు. "దార్లో నీకు కలిసిన వాడు నా గుమస్తాకానే కాదు. వాడో మోసగాడు. నిన్ను దోపిడీ చేశాడు.".. అంటూ. ఇక ఇప్పుడు నా దగ్గర డబ్బేమీ లేదు. కేవలం ఓ రూపాయి పావలా ఉంది. సహరన్ పూర్‌కు నేను వెళ్ళాల్సి ఉంది. 'హరిద్వార్ నుండి సహరన్‌పూర్‌కి 12 అణాల ఛార్జి. అది నాకిచ్చి మిగతా తీసుకో. నా దగ్గర కేవలం రూపాయి పావలా ఉంది' అని ఆయనకిచ్చాను. ఆయన మా పేరు రాసుకున్నాడు. గంగామాత దగ్గరికి వచ్చి తల

వంచి 'ఓ తల్లీ! నన్ను ఇక నా జీవితంలో నీ దగ్గరికి వచ్చే అవసరాన్ని రానీయకు' అని మొక్కాను. ఆ తరువాత నేనేనాడూ గంగా తీరానికి వెళ్ళలేదు. ఇది మన దశ. నేనిక్కడికి వచ్చి 'కుంభ' చూసి అర్థం చేసుకున్నాను. ఇక్కడ తీర్థస్థానం వలన స్నానసుఖం దొరుకుతుంది. ఇది సంప్రదాయంగా వస్తున్న ఒక ఆచారం. కాని అసలైన తీర్థస్నానం సత్సంగం. అది అందరికీ దొరకదు. ఇవాళ ఆరవ సత్సంగం. నేను సంత్ మతం లేదా రాధాస్వామి మతాన్ని సనాతన మతమనే భావిస్తున్నాను. ఏది అర్థం చేసుకొన్నానో దాన్నే చెబుతున్నాను! సనాతన మతంలో సత్సంగ మహిమ ఎంతగానో ఉంది. వినండి.

" గంగ భక్తి యహ నిర్మల ధారా
సరస్వతి జ్ఞాన వైరాగ్ ।
జమునా కర్మ ధర్మ్ వ్యవహారా
ప్రేమ ప్రీతి అనురాగ్ ॥ "

నేను నా జీవితాన్ని, గతాన్ని తల్చుకుని ఆలోచిస్తుంటాను. "ఫకీర్! ఇతరులకి ఉపదేశాలిచ్చేముందు నీ ఆత్మను ప్రశ్నించుకో! సత్సంగం వలన నీకేం లభించింది? అని. సత్సంగాన్ని త్రివేణి సంగమంతో పోల్చారు పెద్దలు. గంగా యమున సరస్వతిని ఉపమానంగా చెప్పారు. గంగ మన ప్రేమ, భక్తి, యోగానికి సంబంధించిన శుభవిచారాలకు ప్రతీక. యుమున-మన కర్మలు, ప్రపంచంలో ఉన్నతి, పొట్ట పోషించుకోవడం. వగైరా ప్రాపంచిక దుఃఖాల నుండి, కర్మ బంధనాల నుండి బాధింపబడి, ఆశలు నశించిన వాడే సత్సంగానికి వస్తాడు. కొందరు శుభకర్మ చేయడానికనో, పుణ్యం వస్తుందనో సత్సంగానికి వెళ్తుంటారు. నేను కూడా ఇలాగే దాతాదయాల్ దర్బారుకు వెళ్ళాను. నిర్ధనుడను, ప్రాపంచిక బాధల వలన అశాంతిగా ఉండేది. నాలో భగవంతుని పట్ల భక్తి ప్రేమలు ఉండేవి. సత్సంగానికి రావడం వలన నాకేం లభించింది? శాంతి! ఎలా? ఈ ప్రపంచంలో ఉన్న ప్రతి జీవి తన కర్మను అనుభవించడానికే వస్తాడన్న జ్ఞానం సత్సంగ ప్రభావం వలన నాకు కలిగింది. లోగడ మనం చేసుకున్న కర్మ ఫలితమే మనకు దొరుకుతుంది. ఇది నా అనుభవం. నన్ను కలిసిన కొందరు సత్సంగీయుల వలన కూడా నాకు జ్ఞానోదయమైంది. నా దగ్గరికి ఎందరో అశాంతితో బాధపడే దుఃఖితులు వస్తుంటారు. కర్మఫలం తీరిపోయిన వారి దుఃఖాలు దూరం అవుతాయి. నేను బ్రాహ్మణుడను, అబద్ధం చెప్పను. వారి కర్మ పక్వమయ్యేస్థితిలో నా దగ్గరికి వస్తారు. వారి పనులు పూర్తవుతాయి. నేనేదో

ఆశీస్సులందించినందుకే తన పని నెరవేరిందనుకుంటారు. ఆ కీర్తి నాకు ఆపాదిస్తారు. కొందరి జన్మపత్రాలు చూశాను. వారి గ్రహస్థితిని బట్టి వారికిప్పుడు మంచి దశ వచ్చినందుకు కష్టాలు తీరిపోయాయి. అతనికి ఈ పని జరగవలిసే ఉంది. దీని వలన నాకేం బోధపడింది? ఫకీర్! ఈ ప్రపంచంలో జరిగిందీ, జరుగుతున్నదీ పూర్వజన్మముల కర్మల కారణంగానే జరుగుతోంది అని నాకు బోధపడ్డాక శాంతి దొరికింది. ఒకప్పుడు నేను మీరాబాయిలా కాళ్ళకు మువ్వలు కట్టుకుని నర్తించేవాడిని గురు మహారాజ్‌ని సేవించేవాడిని. బంగారుకిరీటం, వెండి హుక్కా, వెండి సింహాసనం చేయించి సమర్పించాను. గురుపదవిని అధిష్ఠించాక నా రూపం ఇతరులలో దర్శనమిచ్చిందని విన్నాను. "బాబాజీ! నువ్వు మాకు ఫలానా సహాయం చేశావు. చనిపోతున్న వ్యక్తినీ తీసుకువెళ్ళావు" అని కొందరు చెబుతుంటే ప్రేమ, భక్తి, యోగం అన్నీ మనసు భావనలేనన్న జ్ఞానం కలిగింది. ఈ అనుభవాల వలన శాంతి దొరికింది. నేను భగవంతుని స్మరించుకుంటాను. ఆయన నానుండి వేరే అనుకోను. ఇంకెక్కడో ఉన్నాడనుకోను.

" దిల్ మే హై తస్వీరే యార్
జబ్ జరా గర్దన్ ఝుకాయీ దేఖ్ లీ "

శరీరానికి సుఖదుఃఖాలు వస్తుంటాయి. కానీ వాటిని నేను పట్టించుకోను. గాభరా పడను. ఏడవను. ఎందుకంటే ఎవరి కర్మలు వారు అనుభవించాల్సిందేనన్న విషయం నాకు బోధపడింది. దాంతో సత్సంగం వలన నాకు శాంతి లభించింది. అందుకే నా సత్సంగాన్ని ఎవరైనా శ్రద్ధగా, ఏకాగ్రతతో వింటే, ఆ తరువాత మననం చేస్తే శాంతి లభిస్తుందని నా ఆశ.

" సత్సంగ్ తీరథ్ రాజ్ ప్రయాగ్ ।
గంగా భక్తి హై నిర్మల్ ధారా ॥
సరస్వతీ జ్ఞాన్ వైరాగ్ ।
జమునా కర్మ ధర్మ వ్యవహారా ॥
ప్రేమ ప్రీతి అనురాగ్ ।
ఘట్ విశ్వాస్ ధరో పద్ దృఢతా ॥
గురుపద పూరణ్ రాగ్ " ॥

'గురు పదం' అంటే ఏమిటి? దాతాదయాల్ చరణాలు కావు. గురుపదం-

పదం అనగా పదవి. జ్ఞానం, సత్యమైన వివేకం, సత్యమైన బుద్ధి పేరే గురునామం. ఇవన్నీ కలిగినప్పుడే, గురు పదవి. ఉదాహరణకు డిప్యూటీ కమీషనర్ పదవి, స్టేషన్ మాస్టర్ పదవి. పదవికి అర్థం స్థితి. కొందరు లోకులు గురువుల పాదాలనే సేవిస్తూ మరణించినా శాంతి దొరకలేదు.

సత్సంగాలు అనేక రకాలు. కొన్ని సత్సంగాల్లో వీర రసం - కొన్ని ప్రేమ రసం, కొన్ని భక్తి రసంతో నిండి ఉంటాయి. ఒక్కో సత్సంగం ఒక్కో రసంతో కూడి ఉంటుంది. నా సత్సంగం త్రివేణీ సంగమం. ఇది శాంతి నిస్తుంది. ఎందుకంటే నేను ప్రారంభంలో ఉండే శ్రేణులన్నీ దాటి వచ్చిన వాణ్ణి. ప్రేమ, భక్తి, వీర రసాల సత్సంగాలు పూర్తయ్యాయి. ఇప్పుడు వృద్ధాప్యం వచ్చింది. వృద్ధుడు చిన్న పిల్లలా ఆటలాడాలని ఎవరైనా ఆశిస్తే అది తప్పే. ఆడాలనుకున్నా ఆడలేడు. అందుకే నా స్థితి మారింది. కొద్దో గొప్పో 'బుద్ధి' గలవారే నా దగ్గర నుండి లాభం పొందే వీలుంది. సాధన చేసిన వారే, అనుభవాలు పొందిన వారే అర్థం చేసుకుంటారు.

సత్సంగ మహిమ ఏమిటి? సనాతన ధర్మాలలో సత్సంగ మహిమ కొనియాడబడింది. సత్సంగం వలన నాకేం లభించింది. చిన్నతనం లో కాళ్ళకి మువ్వలు కట్టుకుని ప్రేమలో లీనమై నర్తించేవాడిని. గురుమహరాజ్ దాతా దయాల్‌ని విపరీతంగా ప్రేమించాను. భక్తి, ఆనందం పొందాను. ఇప్పుడు వృద్ధాప్యం వచ్చింది. శాంతి దొరికింది.

సనాతన ధర్మం అంటే ఏమిటనేది ఈనాటి సత్సంగ విషయం. ఒకటి సత్సంగ మహిమ, అది మీకు చెప్పాను. భక్తి రసానికి చెందిన వారు రాసలీల చూసి రసానందాన్ని అనుభవిస్తారు. ప్రేమ రసం వారు మరో తరహా ఆనందాన్ని పొందుతారు. ఎవరి శ్రేణిలో వారు సరైన స్థానంలోనే ఉన్నారు. ఎవరిదీ తప్పుకాదు. నేనెవరినీ చెడు అనను. ఎవరినీ మంచి అనను. నా సత్సంగం జ్ఞానరసాన్ని ప్రసాదిస్తుంది. శాంతిరసాన్ని ఇస్తుంది. వివేక రసం ఇస్తుంది. దీనిని అర్థం చేసుకుంటే మనిషి జీవనం సుఖమయం ఆనందమయం, సమృద్ధి అయి చివరకు మోక్షం ప్రాప్తిస్తుంది.

సనాతన ధర్మాల్లో మరొక సభ్యత ఉంది. వేదాల్ని చదవండి. మనస్సు, వాక్కు, కర్మల నుండి పవిత్రంగా, నిర్మలముగా ఉండమని అవి చెబుతున్నాయి. త్రికరణశుద్ధిగా ఉండాలని బోధిస్తున్నాయి. వాక్కు, కర్మలనుండి పవిత్రంగా ఉండకపోతే ఏమవుతుంది? అనే ప్రశ్న వేసుకుంటాను. కర్మతో పవిత్రంగా ఉండకపోతే పోట్లాటవుతుంది. నేను నిన్ను తిట్టాను. నీవు నన్ను తిట్టావు. దాంతో నేను ఓకగ్ర

తీసుకుని కొట్టాను. చెడు కర్మ చేసినందుకు ఫలం, ప్రతిక్రియ అలా ఉంది. కాని మనస్సుతో, వచస్సుతో మనం శుద్ధిగా ఎందుకు ఉండాలి? అనేది ఒక ప్రశ్న! అపవిత్రమైన ఆలోచనా విచారాలు పెట్టుకోవద్దని ఒకరికి చెప్పాం అనుకుందాం. ఏమవుతుంది? దాని వలన నీకేం నష్టం అని అతను ప్రశ్నించవచ్చు. ఆ నష్టం ఏమిటో చెబుతాను వినండి. అపవిత్ర విచారాలు, ద్వేషం, ఈర్ష్య, విరోధం, ఏవగింపు వంటివి మనసులో పెట్టుకుని లోలోపల విసుక్కోవడం, కోపగించుకోవడం, ఇతరులకు చెడు కోరటం చేసే మనిషి తను ప్రత్యక్షంగా ఎవరికీ హాని చేయకపోయినా, నోరు విప్పి ఏమి అనకపోయినా ప్రపంచంలో చెడు వ్యాపింపచేస్తున్నాడు. ఇది మనో విజ్ఞానం. నా మాటల్ని శ్రద్ధగా విని ఆలోచించండి. మనిషి మనసులో స్ఫురించే విచారాల ఆకృతి ముందుగా మస్తిష్కంపైనే పడుతుంది.

స్వప్నావస్థలోకి వెళ్ళినప్పుడు ఆయా చెడు విచారాలు మరో ఆకారంలో ఆ మనిషికి కనిపిస్తాయి. చాలా మందికి కలలో తేళ్ళు, పాములు కన్పిస్తాయి. బావిలో పడినట్లు కలవస్తుంది. భయానకమైన విపత్తులు వస్తుంటాయి. అవి ఎందుకు వస్తాయి? మనసు పవిత్రంగా లేని వారికే ఇలాంటి స్వప్నాలు వస్తుంటాయి. అపవిత్ర విచారాలు, ఏహ్య భావన, శత్రుత్వం వంటి ఆలోచనలకు మనసులో చోటిచ్చే వారికే ఈ దశ ఎదురవుతుంది. మనసు స్వచ్ఛంగా ఉంచుకునేవారు కలలో గాలిలో ఎగురుతున్నంత అనుభూతిని పొందుతారు. లేదా వారికలల్లో ఎవరో దేవత కన్పిస్తుంది. లేదా మంచి మంచి దృశ్యాలు కన్పిస్తాయి. స్వప్నంలో భయపడుతున్నామంటే మనసు పవిత్రంగా, స్వచ్ఛంగా లేనట్లే అనుకోవాలి. విషయవాసనల గురించి, కామభోగాల గురించి ఆలోచిస్తే రాత్రి వాటికి సంబంధించిన కలలే వస్తాయి. అందుకే మనో వాక్కాయ కర్మలతో పరిశుద్ధంగా ఉండమని సనాతన ధర్మం చెబుతుంది. నువ్వొకవేళ సాధన అభ్యాసం చేస్తుంటావు. నీ విచారాలు మరొక వైపుకు పోతుంటాయి. నీ చిత్తవృత్తి నిలవదు. మనసు చంచలం అవుతుంది. నీ మేధస్సుపై పడిన సంస్కారాలే ఆ సమయంలో నీకు జ్ఞాపకానికి వస్తుంటాయి. అందుకే మనసును నిర్మలంగా ఉంచుకోవటం తప్పనిసరి.

ఇక మనసు శుద్ధిగా ఉంచుకోవడం వల్ల మరొక లాభం కూడా ఉంది. అంత్య సమయంలో దేహం విడిచి వెళ్ళి పోయేటప్పుడు జీవితమంతా చేసిన ఆలోచనా విచారాలే రూపం ధరించి ఎదుటికి వస్తాయి. ఏహ్య భావన, తిరస్కారం, ద్వేషం వంటి ఆలోచనా విచారాలతో జీవనం గడిస్తే చివరి క్షణాలలో నీ కోసం యమదూతలు వస్తారు. ప్రాణం విడిచి పోయేటప్పుడు పలురకాల జ్ఞాపకాలు వస్తాయి. యమదూతలు

పదం అనగా పదవి. జ్ఞానం, సత్యమైన వివేకం, సత్యమైన బుద్ధి పేరే గురునామం. ఇవన్నీ కలిగినప్పుడే, గురు పదవి. ఉదాహరణకు డిప్యూటీ కమీషనర్ పదవి, స్టేషన్ మాస్టర్ పదవి. పదవికి అర్థం స్థితి. కొందరు లోకులు గురువుల పాదాలనే సేవిస్తూ మరణించినా శాంతి దొరకలేదు.

సత్సంగాలు అనేక రకాలు. కొన్ని సత్సంగాల్లో వీర రసం - కొన్ని ప్రేమ రసం, కొన్ని భక్తి రసంతో నిండి ఉంటాయి. ఒక్కో సత్సంగం ఒక్కో రసంతో కూడి ఉంటుంది. నా సత్సంగం త్రివేణీ సంగమం. ఇది శాంతి నిస్తుంది. ఎందుకంటే నేను ప్రారంభంలో ఉండే శ్రేణులన్నీ దాటి వచ్చిన వాణ్ణి. ప్రేమ, భక్తి, వీర రసాల సత్సంగాలు పూర్తయ్యాయి. ఇప్పుడు వృద్ధాప్యం వచ్చింది. వృద్ధుడు చిన్న పిల్లలా ఆటలాడాలని ఎవరైనా ఆశిస్తే అది తప్పే. ఆడాలనుకున్నా ఆడలేడు. అందుకే నా స్థితి మారింది. కొద్దో గొప్పో 'బుద్ధి' గలవారే నా దగ్గర నుండి లాభం పొందే వీలుంది. సాధన చేసిన వారే, అనుభవాలు పొందిన వారే అర్థం చేసుకుంటారు.

సత్సంగ మహిమ ఏమిటి? సనాతన ధర్మాలలో సత్సంగ మహిమ కొనియాడబడింది. సత్సంగం వలన నాకేం లభించింది. చిన్నతనం లో కాళ్ళకి మువ్వలు కట్టుకుని ప్రేమలో లీనమై నర్తించేవాడిని. గురుమహరాజ్ దాతా దయాల్‌ని విపరీతంగా ప్రేమించాను. భక్తి, ఆనందం పొందాను. ఇప్పుడు వృద్ధాప్యం వచ్చింది. శాంతి దొరికింది.

సనాతన ధర్మం అంటే ఏమిటనేది ఈనాటి సత్సంగ విషయం. ఒకటి సత్సంగ మహిమ, అది మీకు చెప్పాను. భక్తి రసానికి చెందిన వారు రాసలీల చూసి రసానందాన్ని అనుభవిస్తారు. ప్రేమ రసం వారు మరో తరహా ఆనందాన్ని పొందుతారు. ఎవరి శ్రేణిలో వారు సరైన స్థానంలోనే ఉన్నారు. ఎవరిదీ తప్పుకాదు. నేనెవరినీ చెడు అనను. ఎవరినీ మంచి అనను. నా సత్సంగం జ్ఞానరసాన్ని ప్రసాదిస్తుంది. శాంతిరసాన్ని ఇస్తుంది. వివేక రసం ఇస్తుంది. దీనిని అర్థం చేసుకుంటే మనిషి జీవనం సుఖమయం ఆనందమయం, సమృద్ధి అయి చివరకు మోక్షం ప్రాప్తిస్తుంది.

సనాతన ధర్మాల్లో మరొక సభ్యత ఉంది. వేదాల్ని చదవండి. మనస్సు, వాక్కు, కర్మల నుండి పవిత్రంగా, నిర్మలముగా ఉండమని అవి చెబుతున్నాయి. త్రికరణశుద్ధిగా ఉండాలని బోధిస్తున్నాయి. వాక్కు, కర్మలనుండి పవిత్రంగా ఉండకపోతే ఏమవుతుంది? అనే ప్రశ్న వేసుకుంటాను. కర్మతో పవిత్రంగా ఉండకపోతే పోట్లాటవుతుంది. నేను నిన్ను తిట్టాను. నీవు నన్ను తిట్టావు. దాంతో నేను ఓకర్ర

తీసుకుని కొట్టాను. చెడు కర్మ చేసినందుకు ఫలం, ప్రతిక్రియ అలా ఉంది. కాని మనస్సుతో, వచస్సుతో మనం శుద్ధిగా ఎందుకు ఉండాలి? అనేది ఒక ప్రశ్న! అపవిత్రమైన ఆలోచనా విచారాలు పెట్టుకోవద్దని ఒకరికి చెప్పాం అనుకుందాం. ఏమవుతుంది? దాని వలన నీకేం నష్టం అని అతను ప్రశ్నించవచ్చు. ఆ నష్టం ఏమిటో చెబుతాను వినండి. అపవిత్ర విచారాలు, ద్వేషం, ఈర్ష్య, విరోధం, ఏవగింపు వంటివి మనసులో పెట్టుకుని లోలోపల విసుక్కోవడం, కోపగించుకోవడం, ఇతరులకు చెడు కోరటం చేసే మనిషి తను ప్రత్యక్షంగా ఎవరికీ హాని చేయకపోయినా, నోరు విప్పి ఏమి అనకపోయినా ప్రపంచంలో చెడు వ్యాపింపచేస్తున్నాడు. ఇది మనో విజ్ఞానం. నా మాటల్ని శ్రద్ధగా విని ఆలోచించండి. మనిషి మనసులో స్ఫురించే విచారాల ఆకృతి ముందుగా మస్తిష్కంపైనే పడుతుంది.

స్వప్నావస్థలోకి వెళ్ళినప్పుడు ఆయా చెడు విచారాలు మరో ఆకారంలో ఆ మనిషికి కనిపిస్తాయి. చాలా మందికి కలలో తేళ్ళు, పాములు కన్పిస్తాయి. బావిలో పడినట్లు కలవస్తుంది. భయానకమైన విపత్తులు వస్తుంటాయి. అవి ఎందుకు వస్తాయి? మనసు పవిత్రంగా లేని వారికే ఇలాంటి స్వప్నాలు వస్తుంటాయి. అపవిత్ర విచారాలు, ఏహ్య భావన, శత్రుత్వం వంటి ఆలోచనలకు మనసులో చోటిచ్చే వారికే ఈ దశ ఎదురవుతుంది. మనసు స్వచ్ఛంగా ఉంచుకునేవారు కలలో గాలిలో ఎగురుతున్నంత అనుభూతిని పొందుతారు. లేదా వారికలల్లో ఎవరో దేవత కన్పిస్తుంది. లేదా మంచి మంచి దృశ్యాలు కన్పిస్తాయి. స్వప్నంలో భయపడుతున్నామంటే మనసు పవిత్రంగా, స్వచ్ఛంగా లేనట్లే అనుకోవాలి. విషయవాసనల గురించి, కామభోగాల గురించి ఆలోచిస్తే రాత్రి వాటికి సంబంధించిన కలలే వస్తాయి. అందుకే మనో వాక్కాయ కర్మలతో పరిశుద్ధంగా ఉండమని సనాతన ధర్మం చెబుతుంది. నువ్వొకవేళ సాధన అభ్యాసం చేస్తుంటావు. నీ విచారాలు మరొక వైపుకు పోతుంటాయి. నీ చిత్తవృత్తి నిలవదు. మనసు చంచలం అవుతుంది. నీ మేధస్సుపై పడిన సంస్కారాలే ఆ సమయంలో నీకు జ్ఞాపకానికి వస్తుంటాయి. అందుకే మనసును నిర్మలంగా ఉంచుకోవటం తప్పనిసరి.

ఇక మనసు శుద్ధిగా ఉంచుకోవడం వల్ల మరొక లాభం కూడా ఉంది. అంత్య సమయంలో దేహం విడిచి వెళ్ళి పోయేటప్పుడు జీవితమంతా చేసిన ఆలోచనా విచారాలే రూపం ధరించి ఎదుటికి వస్తాయి. ఏహ్య భావన, తిరస్కారం, ద్వేషం వంటి ఆలోచనా విచారాలతో జీవనం గడిస్తే చివరి క్షణాలలో నీ కోసం యమదూతలు వస్తారు. ప్రాణం విడిచి పోయేటప్పుడు పలురకాల జ్ఞాపకాలు వస్తాయి. యమదూతలు

వచ్చి పట్టుకు వెళ్ళారని చెబుతారు కొందరు. బయటినుండి ఎవరైనా వచ్చారా? లేదు. బయటినుండి వస్తారనే నేను కూడా ఒకప్పుడు అనుకునే వాణ్ణి. కానీ కొందరి మృత్యు అనుభవాలు విన్నాక నా కళ్ళు తెరుచుకున్నాయి. కొందరు చనిపోయేటప్పుడు బాబా ఫకీర్‌చంద్ వచ్చాడని చెప్పారని వాళ్ళ దగ్గరగా ఉన్న వాళ్ళు నాకు చెప్పారు. నేను హోషియార్‌పూర్లో ఉన్న వాడిని అక్కడికి వెళ్ళలేదు. మరి వాళ్ళకు నా రూపంలో కన్పించిందెవరు? ఇందౌర్ సంఘటన మొన్న కూడా మీకు విన్పించాను. వీటన్నిటి వల్ల నేనొక నిశ్చయానికి వచ్చాను. ఇవన్నీ మన మనసు విచారాలే ఆలోచనలే. మనసు నిర్ణయాలే, మనసు తలపులే! మనస్సును స్వచ్ఛంగా, శుద్ధిగా ఉంచుకున్న వారు ధన్యులు. ధర్మాత్ముల్ని తీసుకువెళ్ళడానికి ఎవరు వస్తారు? దేవతలు, ధర్మరాజు దూతలు, చక్కని ముఖాలు కలిగిన వారు వస్తారు. నీ తలపులే, విచారాలే సుందరాకృతిని ధరించి ధర్మరాజు దూతలుగా నీ ఎదుటికి వస్తాయి. నీ ఆలోచనా విచారాలే రూపాలు ఏర్పర్చుకుని నిన్ను భయపెడతాయి. హెచ్చరిస్తాయి. అందుకే మరణసమయంలో మనిషికి మంచి భావనలు అందిస్తుంటారు. దైవస్మరణ చేస్తుంటారు. పారాయణాలు, పవిత్ర గ్రంథపఠనాలు చేస్తుంటారు. ఆవుని గుర్తు చేస్తారు. నిన్ను తీసుకువెళ్ళడానికి గురువు వచ్చాడనో, రాముడు వచ్చాడనో, శివుడు వచ్చాడనో, దేవి వచ్చిందనో చెబుతుంటారు? ఎందుకు? అతను లౌకిక జ్ఞాపకాలను వదిలి తన విశ్వాసానుసారం ఏదో ఒక రూపాన్ని కనుల ఎదుట నిల్పుకునే అవకాశం ఇలా కలుగుతుంది. అతని మనసు ఒక రూప ధ్యానంలో లగ్నం అవటం వలన ఏమవుతున్నది? నిన్ను బాధించే రకరకాల జ్ఞాపకాలు, యమధర్మరాజు ఆకృతుల నుండి తప్పించుకోగలుగు తావు. అందుకే హిందువులు వ్యక్తి మరణ సమయంలో గోవును ఎదుటికి తెచ్చి దాని తోకను తాకిస్తారు.

మనసును పవిత్రంగా ఉంచటం వలన భయపెట్టే దుష్ట స్వప్నాలు రావు. మంచి కలలు వస్తాయి. రెండవది అభ్యాసంలో చిత్తం ఏకాగ్రమవుతుంది. అంత్య సమయంలో యమరాజు వలన కలిగే దుఃఖాల్ని తప్పించుకోవచ్చు. సనాతనధర్మాలు మనకు సరిగ్గా బోధించాయి. కానీ వాటిని మనం అనుసరించటం లేదు. ఇక వర్తమాన విజ్ఞానానుసారం కూడా మనసు శుద్ధిగా ఉంటే నీవు ఆలోచించేదీ, నీవు పలికేదీ అంతా బ్రహ్మాండంలో వ్యాపిస్తుంది. మన విచారాలు, మాటలు కర్మలు వ్యర్థం కావు. బ్రహ్మాండంలో ఉంటాయి. మన చిత్తవృత్తికి అనుకూలంగా ఉన్న వారెవరైనా ఉంటే మన విచారాలు రూపధారణ చేసి వారిపై ప్రభావం చూపుతాయి. అందుకే వాయుమండలం శుద్ధిగా ఉండాలి. 'అహింసా పరమోధర్మః' ప్రాచీన కాలంలో జైన ఋషులు బౌద్ధ ధర్మాచార్యులు తపస్సు చేసిన ఆశ్రమాల్లో, తపోవనాలలో

క్రూరజంతువులు సైతం వాటి సహజ స్వభావమైన క్రూరత్వాన్ని, పరస్పర ద్వేషాల్ని వదులుకుని కలిసి ఉన్నాయి. అందాకా ఎందుకు? ఇటీవల నేను ప్రత్యక్షంగా చూసిన విషయమే చెబుతాను. హోషియార్‌పూర్‌కి సమీపంలో 5-6 మైళ్ళ వైశాల్యంలో ఒక పూదోట ఉంది. అక్కడొక సాధువు ఉండేవాడు. ఆ తోటలో పాములు, కొన్ని క్రూరజంతువులు, ఆవులు, జింకలు తిరిగేవి. ఒకటి మరొక దానికి ఎలాంటి హాని కలిగించేది కాదు. సాధువు మహామహితాత్ముడనీ, ఆయనలో సిద్ధి శక్తులున్నాయని మేం అనుకున్నాం. ఆ ఆశ్రమంలో రెండు పాములున్నాయి. ఒకటి ఆకుపచ్చని పాము చెట్లలో తిరిగేది. ఆయన రమ్మనగానే అవి వచ్చేసేవి.

ఇది ప్రత్యక్ష ప్రమాణం. నేను కళ్ళారా చూసింది. ఒక చోట ఒక మనిషి ఉన్నాడు. అతనెటువంటి వాడయితే అటువంటి రేడియేషన్ అతని చుట్టూరా వ్యాపిస్తుంది. ఇతరులు ఎవరైనా అతని ఇంట్లోకి వెళ్తే వెళ్ళిన వారిపై ఆ పరిసరాలలోని రేడియేషన్ ప్రభావం చూపుతుంది. నీవు ఒక వేళ అపవిత్ర మురికి దుష్ట ఆలోచనా విచారాలు గలవాడివైతే నీ నోటితో నీవేం పలకకున్నా, నోరు విప్పి మాట్లాడకున్నా, ఎవరికీ  ఏ హానీ చేయకపోయినా నీ మనస్సు అపవిత్రంగా ఉన్నందున అక్కడి వాయు మండలం అపవిత్రమవుతుంది. ఎవరైనా అక్కడికి వస్తే నీ అపవిత్ర విచారాల ప్రభావాన్ని పొందక తప్పదు.

నా స్వంత విషయాన్ని చెబుతాను. ఒకసారి దాతాదయాల్ దర్బారుకు వెళ్ళాను. 20-25 మంది సత్సంగీయులు కూర్చుని ఉన్నారు. ఇప్పుడు నేను మాట్లాడుతున్నట్లు దాతాదయాల్ మాట్లాడుతున్నాడు. నేను వెళ్ళి సత్సంగంలో కూర్చున్నాను. నా మనసులో అపవిత్రమైన ఆలోచనలు చెలరేగాయి. వాటిని నిరోధించాలనుకున్నా ఆపలేకపోయాను. ఏదో చెబుతున్నవాడల్లా అకస్మాత్తుగా దాతాదయాల్ నావైపు చూస్తూ "చూడు! సత్సంగానికి వచ్చి అపవిత్రమైన ఆలోచనా విచారాలు చేయకూడదు. వాయుమండలం కలుషితమవుతుంది" అన్నాడు. అయినా నా మనసు పర్యటిస్తూనే ఉంది. అదుపుచేయలేకపోయాను. ఆయన మళ్ళా "ఫకీర్! నీకే చెబుతున్నా" అని హెచ్చరించారు. నేను నా మనసును ఆపాలని చాలా ప్రయత్నించాను. కానీ అది నా వశం కాలేదు. అక్కడ మేనేజరుగా ఉన్న బన్సీధారీలాల్‌తో దాతా అన్నారు. "బన్సీధారీలాల్ ! ఈ ఫకీర్ను తీస్కెళ్ళు. అక్కడ నిల్చోబెట్టు. ఇతని తలపై వంద చెప్పు దెబ్బలు కొట్టు.  సత్సంగానికి వస్తాడు. సత్సంగ వాతావరణాన్ని కలుషితం చేస్తాడు..". అన్నారాయన. నాకు గతం జ్ఞాపకం వస్తోంది. నా చేయి పట్టుకుని బయటకు తీస్కెళ్ళసాగారు. అక్కడ ఎంతో ప్రతిభావంతుడైన పండిత్ విష్ణుదిగంబర్ కూర్చుని ఉన్నాడు. ఆయనా నా చెయ్యి

పట్టుకున్నాడు. సత్సంగం సమాప్తం కాగానే దాతాదయాల్ పాదాలపై వాలి ఏడ్చేశాను. "మహారాజ్! మనసు చాలా చంచలమైనది. నా వశంలో లేదు" అన్నాను.

ఓ సత్సంగీయులారా! నేను మీకేం ఇవ్వగలను? నేను అపవిత్రుడను. కానీ నా అనుభవాల వలన చెబుతున్నా మనసు ప్రభావం ఇతరులపై పడుతుంది. మీ ఇళ్ళను చూడండి. ఓ ఇంట్లో స్త్రీ గయ్యాళి అయి సదా ఎవరిపైనైనా మండి పడుతూ ఉంటుందనుకుందాం. ఆ ఇంట్లో వారెవరూ ఆ ప్రభావం నుండి తప్పించుకోలేరు. కొందరి ముఖం చూస్తే మనసు ప్రసన్నమవుతుంది. మరి కొందరిని చూస్తే ఇందుకు విరుద్ధంగా జరుగుతుంది. ఇదేమిటి? ఇది మనస్సు, వచన, కర్మల నియమం. ఇది ప్రభావం చూపిస్తోంది. సైన్స్ ప్రమాణం ఇస్తాను. నీవు ఏదో ఆలోచిస్తుంటావు. నీవు చనిపోయినా నీ ఆలోచనా ప్రభావం నీవు నివసించిన ఇంట్లోని వాయుమండలంలో ఉంటుంది. తన అపవిత్ర ఆలోచనల ప్రభావం ఎవరిపైన ప్రసరించదనుకుంటాడు మనిషి. అపవిత్రమైన మనసు గల వారు లోకంలో అపవిత్రతను వ్యాపింపజేస్తారు. మంచి మనసు గలవారు ప్రపంచంలో పవిత్రతను, నిర్మలత్వాన్ని వ్యాపింపచేస్తారు. అందుకే మనసు, వచన, కర్మల నుండి శుద్ధిగా ఉండమని సనాతన ధర్మం బోధిస్తున్నది. ధార్మిక జగతి దృష్టి కోణం నుండి గాక ఇక ప్రస్తుత విజ్ఞాన నియమాల్ని ఉదహరిస్తాను. గత సంవత్సరం ఒక పత్రికలో చదివాను. రష్యాలో విజ్ఞానవేత్తలు ఒక యంత్రం కనిపెట్టారు. దానిని అభివృద్ధి చేస్తున్నారు. ఒక గొప్ప వ్యక్తి ఉంటాడు. అతను ఉన్నతమైన మేధస్సుతో తెలివైన ఆలోచనలు ఎన్నో చేశాడు. రీసెర్చి చేశాడు. అవన్నీ అతని మెదడులో నిక్షిప్తమై ఉన్నాయి. అతను తన ఆలోచించిన వన్నిటినీ కాగితాలపై రాయలేదు. ఇతరులకి చెప్పలేదు. ఈ యంత్రం ఏం చేస్తుంది? అతని ప్రాణాలు వెళ్ళిపోయేటప్పుడు ఈ యంత్రాన్ని అతని మెదడుపైన పెడతారు. స్క్రీన్ కెమెరా పనిచేస్తుంటుంది. ఆ మేధావిలోని సంకల్ప వికల్పాలు, ఆలోచనలు, రీసెర్చి వివరాలు సర్వం రాతలోనూ, ఫోటోల్లోనూ స్క్రీన్‌పైన వస్తాయి. మనిషి ప్రాణాలు పోయినా అతని ఆలోచనలు రికార్డయ్యాయి. హిందూశాస్త్రం ఎంతటి ఉన్నతమైన శిక్షణ నిచ్చిందో దీని వలన నిరూపణ అవుతోంది. అందుకే మనోవాక్కాయకర్మలచే పరిశుద్ధంగా ఉండాలి. ఒకటి హిందూ శాస్త్రాల కథనం. మరొకటి సైన్స్ కథనం. అందుకే నేను కూడా ప్రయత్నిస్తుంటాను. నా సత్సంగం, జ్ఞానం, వివేకం, బుద్ధి తత్త్వాలతో కూడి ఉంటుంది. నేను ఏ శ్రేణిలో ఉన్నానో దానికి సంబంధించిన మాటలే చెబుతాను. ఇదే దాతాదయాల్ తన శబ్దాలలో చెప్పాడు.

# ఎన్నికలు
# సంత్ సద్గురు వక్త్
# పరమదయాల్ ఫకీర్‌చంద్‌జీ మహారాజ్
# సత్సంగం

**1966**

రాధాస్వామి!

నా జీవితం ఆ పరమాత్మని అన్వేషణలో గడిచింది. విధి నన్ను దాతాదయాల్ మహర్షి శివబ్రతలాల్ మహారాజ్ చరణాలలోకి చేర్చింది. నిబలులు, అబలులు, అజ్ఞానులకు సహాయమందించమని దాతా నాకెందుకీ పని అప్పగించాడో తెలియదు. ఈ విశ్వంలో జరుగుతున్నదంతా విధి ఆడించే లీలయే! ప్రపంచం ఒక నియమానుసారం నిర్మించబడి ఉంది. కారణం లేకుండా ఏ పనీ జరగదు. ఒక విధంగా ప్రపంచం సంకల్పమయం, మనోమయం అని చెప్పవచ్చు. ఈ జగతి యొక్క నియమావళిని ఆది మనువు రూపొందించాడు.

ప్రపంచం యొక్క, ముఖ్యంగా భారతదేశపు దుర్దశ, చూసి, మానవజాతి ఎందుకింత పతనమైందోననే ఆలోచన వస్తూంటుంది. ఎందుకంటే.... ఆదిమనువు ఏర్పర్చిన నియమాల్ని మనం పాటించటం మానివేశాం.

ఎన్నికలు వస్తున్నాయి. నా గురువు దాతాదయాళ్‌జీ మహారాజ్ జగత్ కళ్యాణం అనగా విశ్వశ్రేయస్సుకు సంబంధించిన పని చేయమని నాకు డ్యూటీ అప్పగించాడు. దాన్ని పాటిస్తూ ఎన్నికలకు సంబంధించిన నా భావాల్ని, ఆలోచనల్ని వ్యక్తం చేయాలనే ఊహ వచ్చింది.

నా మాటలు వినే వాళ్ళెవరూ లేరని నాకు తెలుసు. ఎవరైనా విన్నా వాటిని గురించి తీవ్రంగా ఆలోచించరు. అయినా నా భావాల్ని వెల్లడించటం నా కర్తవ్యమనే భావిస్తున్నాను.

ప్రజాతంత్ర విధానాల్ని అనుసరించి దేశాన్ని సురక్షితంగా ఉంచడానికి, ప్రభుత్వాల్ని నడపడానికి ప్రజలచే నాయకులు ఎన్నికలలో ఎన్నుకోబడతారు. ఫలితంగా

ప్రజలెన్నుకున్న నాయకుల చేతులకే రాజ్యతంత్ర్య బాధ్యతలు అప్పగించబడతాయి. సుఖశాంతులు పొందడానికి మనిషి చేసే ప్రయత్నాలు, ఉపాయాలు ప్రకృతి నియమానుసారంగా, నీతిబద్ధంగా జరుగుతున్నాయా లేదా అని నేతలు పరిశీలించాలి. ఇది వారి ముఖ్యకర్తవ్యం. నీతి తప్పకుండా నియమాల్ని అనుసరించి సత్యమార్గంలో నడిచేందుకు వాళ్ళు ప్రజల్ని ప్రోత్సహించాలి. నడిపించాలి.

కానీ అసలు చిక్కేమిటంటే పగ్గాలు అదిలించేవారే అనగా ఈ నేతలే సత్సంప్రదాయాలకి నియమబద్ధులై ఉండరు.వారికి ప్రకృతి నియమాల పరిజ్ఞానం ఉండదు. నియమాల్ని, నీతి సూత్రాల్ని పాటించని ఇలాంటి వ్యక్తుల ఆచరణ వలన, వారి వ్యక్తిత్వం వలన ప్రజలకి సరైన మార్గం లభిస్తుందని ఆశించటం వ్యర్థం. వారు మార్గదర్శకులు కావటం అసంభవం. ప్రస్తుత ఎన్నికల ప్రణాళిక ఎట్టి పరిస్థితులలోనూ శాంతిని తీసుకురాజాలదు. నేను చెబుతున్నదంతా ఆత్మిక, మానసిక జగత్తు యొక్క చట్టాన్ని నియమాన్ని అర్థం చేసుకునే చెబుతున్నాను. ఈ పార్టీల, ఎన్నికల ప్రణాళిక ఒక తీయని విషం. ఎందుకంటే ఈ జగత్తు మనసుకు, సంకల్పానికి సంబంధించినది. ప్రతి ఒక్కరూ తమ తమ ఆలోచన విచారాలతో, భావాలతో, సంకల్పాలతో తనదైన ఓ ప్రపంచాన్ని ఏర్పాటు చేసుకుంటారు. ఎన్నికలలో ప్రజలు ఒకరికి విరుద్ధంగా మరొకరు ఈర్ష్య ద్వేషం భావనలు పెంచుకుంటూ ఉంటారు. వారి ఈ దుష్ట విచారాలు, దుర్భావనలు, దురాలోచనలు బ్రహ్మాండంలోకి వ్యాపిస్తాయి. వాటి పరిణామం అందరికీ దుఃఖకారణమే అవుతుంది. "**జైసాఖ్యాల్, వైసా హాల్! జైసీ మతీ వైసీ గతి, జైసీ కర్నీ, వైసీ భర్నీ**" ప్రస్తుత ఎన్నికల ప్రణాళిక సమస్త మానవజాతికి ఘాతకంగా తయారవుతోంది. మరి దీని నుండి తప్పించుకునే ఉపాయమేమిటి? ప్రతి రోగానికీ చికిత్స ఉండనే ఉంటుంది. కానీ చికిత్స పొందగోరే వ్యక్తికి మంచి వైద్యుడు లభించటం చాలా అవసరం. అతను రోగికి సరైన వైద్యం అందివ్వాలి. నన్నడిగితే ఈ పార్టీల ఎన్నికల్ని నిలిపి వేయాలంటాను. కాంగ్రెస్ ఉండవద్దు. జనసంఘ్ ఉండవద్దు. లేదా మరోపార్టీ ఉండకూడదు. ప్రతి ఒక్క ప్రాంతం నుండి, గ్రామం నుండి, నగరం నుండి యోగ్యుడైన వ్యక్తిని ఎన్నుకోవాలి. ఆ వర్గమే శాసనాల పనులు నిర్వర్తించాలి.

## ఎన్నికలలో విద్వేష భావనల పరిణామం

ప్రస్తుత ఎన్నికల ప్రణాళిక ఓ తీయని విషమని చెప్పాను. ఎన్నికల కంటే ముందే ఎన్నికలను పురస్కరించుకుని విభిన్న పార్టీల్లో పరస్పరం ఈర్ష్య ద్వేషాలు,

కలహాలు పెరుగుతుంటాయి. వారి మనస్సుల్లోని ద్వేషభావాలు, కఠోరత్వం, కలుషిత వాతావరణాల దుష్పరిణామం చాలా తీవ్రంగా ఉంటుంది. మానవజాతి భవితవ్యం అపాయకరస్థితిలో కన్పిస్తోంది నాకు. భూకంపాలు, వరదలు, రోగాలు, ఆకలి చావులు, ఉపద్రవాలు, అశాంతి మొదలైన దృశ్యాలు ప్రపంచంలో అనేకం కన్పిస్తున్నాయి. ఎందుకంటే మనిషి మేధస్సు లోపల, అతని అచేతనమైన మనస్సులో చెడు విచారాలు నిండి ఉన్నాయి. చెడు విచారాలు. ప్రకృతిలోని విపరీత విచారాలు మనిషిలో పుట్టినప్పుడు వాటి ప్రభావం అతని శరీరంపై, వాతావరణంపై పడతాయి. వాతావరణమంతా కలుషితమై పోతుంది. దూషిత వాతావరణంలో ఏ మనిషిదైనా, దేశానిదైనా అభివృద్ధి జరగదు. ప్రస్తుతం సమస్త విశ్వం విపత్కర పరిస్థితుల్లో ఉంది. ఇందుకు నేను ఏ చికిత్స చూపించగలుగుతున్నాను? మనిషి తన ఆలోచనా విచారాల్ని, భావాల్ని, సంకల్పాల్ని, ఇచ్ఛల్ని పవిత్రంగా, శుద్ధంగా ఉంచుకోవాలి. తన వ్యవహారాన్ని సరళంగా ఉంచుకోవాలి. ద్వేషం, ఈర్ష్య, లోభాల్ని త్యజించాలి. వాతావరణం పరిశుద్ధమవుతుంది. దేశం బాగుపడుతుంది. విశ్వంలో తనకై తాను శాంతి వస్తుంది. నేను మీకు చేతావని ఇచ్చాను. ముందు జాగ్రత్తగా మేల్కొల్పాను. తప్పించుకోగలిగితే తప్పించుకో. నా పని పిలుపు ఇవ్వటం వరకే!

విశ్వ కళ్యాణం, విశ్వశ్రేయస్సు సంతుల, సత్యమైన సాధుమహాత్ముల చేతిలో ఉంది. కాని సారజ్ఞానాన్ని అర్థం చేసుకోలేనందున ప్రస్తుత సాధు, సంతులు కూడా సాధు సంతుల అసలు రూపాన్ని అర్థం చేసుకోలేదు. వాళ్ళు తమ నిజ స్వరూపాల్ని అర్థం కేసుకుని కర్తవ్యపాలన చేస్తే బాగుంటుంది. నేను నా అనుభవాల ఆధారంగా అర్థం చేసుకున్న విషయాలు చెబుతున్నాను. శబ్ద ప్రకాశాలలో వ్యక్తమయ్యే తత్వమే నా అస్తిత్వం. నాదేకాదు. అందరి అస్తిత్వం శబ్ద ప్రకాశాల స్వరూపాలే! జీవుడు తన ప్రతిబింబమే అయిన మాయఛాయలు, స్థూల ప్రకృతిలో ఉన్నప్పుడు అందులో కలిసిపోయినప్పుడు ఆ కలయిక కారణంగా మననం,చింతన, బుద్ధి, అహంభావం పుడుతుంది. ప్రస్తుత యుగంలో మానవజాతి మేధస్సు ఈ మాటల్ని అర్థం చేసుకునే స్థితిలో లేదు. దుష్పరిణామాలు అధికమైనప్పుడు ప్రజలు ఇటువైపు దృష్టి సారిస్తారేమో! చిన్నా చితకా రోగం వస్తే ఏ మనిషైనా లెక్క చేయడు. కానీ అది పెరిగినప్పుడు దాని వైపు శ్రద్ధ చూపించటం ప్రారంభిస్తాడు. అందుకే ఎన్నికల ప్రణాళికని మార్చి యోగ్యుల్నీ, బుద్ధిమంతుల్నీ, సదాచారవంతుల్నీ ఎన్నుకుని అధికారంలోకి తేవాలంటున్నాను - దీనిని జనం ఒప్పుకోరిప్పుడు. గుణవంతులైన

మంచి వ్యక్తులు కలిసి మెలిసి ప్రభుత్వాన్ని కొనసాగిస్తే సత్ పరిణామాలు కలుగుతాయని పదేపదే చెబుతున్నాను. దేశభక్తుడినైన కారణంగా సలహా చెప్పటం నా కర్తవ్యంగా భావిస్తున్నాను. ఈ కలుపుగోలు ప్రభుత్వం కూడా అశాశ్వత చికిత్స. సంపూర్ణ, శాశ్వత చికిత్స కాదు.

మరి స్థాయి చికిత్స, సంపూర్ణ చికిత్స ఏదీ అంటే ఆటో డెమాక్రసీయేనని చెప్పక తప్పదు. కానీ దీనివైపుకు జనం ఇప్పుడే తలవొగ్గరు రారు. అనేక కష్టాలు పడిన తరువాత వస్తారు. భగవద్గీతలో శ్రీకృష్ణుడు అర్జునుని భ్రాంతులు దూరం చేయడానికి తన విరాట్ స్వరూపం చూపించాడు. దీని ద్వారా అర్జునునిలో విశ్వాసాన్ని దృఢతరం చేశాడు. సాధారణజనం ఇప్పుడు కర్మ, జ్ఞానయోగ సంబంధమైన సూక్ష్మవిచారాల్ని అర్థం చేసుకోలేరు కానీ స్థూల విషయాన్ని అర్థం చేసుకోగలరు కదా! కౌరవులు, పాండవులు చిన్న నాట ద్రోణాచార్యుని వద్ద శాస్త్ర విద్యలను అభ్యసించారు. ఇద్దరి గురువూ ఒక్కడే! కానీ వాళ్ళు కలిసి చదువుకుంటున్నా, ఆడుకుంటున్నా ఒకరిపట్ల మరొకరు ద్వేషం పెంచుకున్నారు. ఒకరిని మరొకరు అసహ్యించుకునేవారు. ఈ విధంగా చిన్నతనం నుండే కౌరవ పాండవులలో ఈర్ష్య, ద్వేషం పుట్టి ఆ ద్వేషాన్ని ఇరువైపుల వారి మనసుల్లోనూ రగులుతుండేది. సమయం వచ్చినప్పుడది వ్యక్తమైంది. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న పార్టీలు జనసంఘ్, ప్రజాసోషలిస్టు పార్టీ, కాంగ్రెస్, అకాలీ, కమ్యూనిస్టు మొదలైనవాటిలో ప్రస్తుతం రగిలే పగ, వైరం, ద్వేషం, మహాభారతంలోని కౌరవపాండవుల ద్వేషంలాగే ఉంది. కౌరవ, పాండవుల ద్వేషాగ్నికి ఏ ఫలితం, పరిణామం వెలువడిందో, సరిగ్గా అటువంటి పరిణామమే భారతదేశ పార్టీలకూ లభిస్తుంది. ఇది ప్రకృతి నియమం. మనిషిపైన ఇతర మానవుల ప్రభావం పడుతూ ఉంటుంది. చూడటం వలన, వినటం వలన, స్పర్శించటం వలన ప్రభావితమవుతుంటారు జనం. ఆ ప్రభావాలకు లోనై మనస్సు పనిచేస్తుంటుంది. ప్రస్తుతం దేశంలో ఉన్న అశాంతికి మూలకారణం బాహ్య ప్రభావాలే. ఐక్యత, ప్రేమ, శాంతియుత వాతావరణం ఉంటే ప్రజల మనసుల్లో సుఖదాయకమైన ప్రశాంతస్థితి ఉత్పన్నమవుతుంది. లేకుంటే దుర్భరంగా మారుతుంది. వార్తాపత్రికల ద్వారా పరస్పర ఆరోపణలు, ఖండనలు చేస్తుంటారు. అవి ప్రజల మనస్సు, మేధస్సులపై ప్రభావం చూపి పరివర్తన తెస్తుంది. ఒకటి మరొదానికి విరుద్ధంగా ఇతరుల దోషం చూడటంలో సాయపడుతుంది. ఈ తప్పుడు ప్రచారాలు చేసే వార్తలపై, వ్యాఖ్యలపై అదుపు జరిగితే దేశం బాగుపడుతుంది. కానీ ప్రతీ వ్యక్తికీ భావాభివ్యక్తీకరణ చేసే స్వతంత్ర్యం

ఉందని మనకు చట్టం ఉంది. ఒకరు మరొకరికి కీడు చేసి తమ స్వార్థం పండించుకునేటట్లయితే ఆ స్వేచ్ఛ ఎందుకు? మరొకరికి చెడు చేసేందుకు ఉపయోగపడే వాక్ స్వాతంత్ర్యం లేకుంటేనే మంచిది.

కర్మ లేదా సంప్రదాయాల నియమపాలన వల్ల దీనికి చికిత్స జరిపే వీలుంది. ఎందుకంటే అన్ని ధర్మాల మూల సిద్ధాంతం ఒక్కటే. ఏ ధర్మమూ, ఏ సంప్రదాయమూ ఒకరినొకరు ద్వేషించుకొమ్మని చెప్పదు. అన్ని పార్టీల నాయకులు తమ అనుయాయులలో తప్పుడు సంస్కారవైర భావనలు నింపుతుంటారు. మరి ఇక ఆ సంస్కారాలెక్కడికి పోతాయి? వృధా కావుకదా? అందుకే నేను "మనిషివి-కా!" అనే నినాదమిచ్చాను. మానవత నియమాలు, సిద్ధాంతాలను ప్రచారం చేశాను. ఎన్నికలు వస్తున్నాయి? గత ఎన్నికలలో ఏం జరిగింది? ఇప్పుడేం జరుగుతోంది? అందరికీ తెలుసు. కాంగ్రెస్‌కు విరోధులు పెరిగారు.మనం మంచిని మాత్రమే స్వీకరించి ఊరుకోము. కాంగ్రెస్ చేసిన మంచి పనుల్ని తల్చుకోము. దోషాల్ని వెదకుతుంటాం. దోషాల్ని మాత్రమే వేదికి పట్టుకునేందుకు ప్రయత్నిస్తాం. ఇతర పార్టీలది కూడా ఇదే పరిస్థితి. కాంగ్రెస్ గెలిచినా, మరో పార్టీ అధికారంలోకి వచ్చినా ఆయా పార్టీల వాళ్లు సదాచారుల్నీ, యోగ్యుల్నీ మంత్రిమండలిలోకి తీసుకోవాలి. వారే పార్టీకి చెందినవారైనా కానీ...! ఆ వ్యక్తుల మంచితనం నుండి లాభపడాలి. చైనాను-యునైటెడ్ అసెంబ్లీలో చేర్చుకోవాలని అనేక రాష్ట్రాలు ప్రయత్నించినా చేర్చుకోకపోవడానికి కారణం అమెరికాయే.

ఇప్పుడుకూడా విశాల దృక్పథం గల సహృదయులు చైనాను కలుపుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారు. ముందే కలుపుకుంటే బహుశా లాభం కలిగేది! దేశ పురోగతి అందరి చేతుల్లో ఉంది. ఏదో ఒక పార్టీ చేసే ఒంటరి పని సంపూర్ణ లాభకారి కాదు.

ఇది గాక, ఒక వేళ అన్ని పార్టీలు కలిసిన ప్రభుత్వం ఏర్పరిస్తే విరోధ పార్టీల వ్యర్థ ప్రేలాపనలు తగ్గుతాయి. అధికార మదం, ధనమదం, శక్తిమదం, మనిషిని సమతాస్థితిలో ఉండనీయదు. బుద్ధిని పనిచెయ్యనివ్వదు.

## శాసన కర్తవ్యం

మానవజీవనాన్ని,శారీరిక చైతన్యతనూ వికసితం చేసి అవసరమైన సహాయం అందించటం శాసనం లేక అధికారం యొక్క అసలు లక్ష్యం కావాలి. మనిషి జీవితం దేహానికే పరిమితం కాదు. ఏ శాసనమైనా శారీరిక స్థూల పదార్థాల ఉన్నతి, వికాసం

వరకే పరిమితమైతే అది మనిషికి సుఖశాంతుల్నీ ఆనందాన్నీ ఇవ్వజాలదు. అందుకే ధర్మాలన్నీ ఏకం కానంత వరకు శాంతి రావటం జరగదు. ఈ వాక్కులు నేను సత్‌జ్ఞానం ప్రాప్తించుకున్న తర్వాత చెబుతున్నవే! శాసనంలోకి (అధికారంలోకి) రావలసిన ధర్మం ఏమిటి? అది ఎలాంటిది? అనే ప్రశ్న వస్తుందిపుడు. మనిషిని మానసిక, ఆత్మిక రూపాల్లో ప్రసన్నుడిగా ఉంచగలగే నియమాలు, సిద్ధాంతాలు, కర్మలు ఏమిటి?

శిక్షణ ప్రణాళికను మార్చమని నేను సంత్ కృపాల్‌సింగ్‌కు చెప్పాను. ప్రపంచంలో శాంతిమయ జీవనం గడపడానికి ఏం చేయాలి? హిందూ, ఇస్లాం, బుద్ధ, జైన, సిఖ్, క్రైస్తవం మొదలైన ఏ ధర్మాల ప్రచారమూ ఉండకూడదు. వీటిని మననం చేయటం వలన, క్రియాత్మకం చేయటం వలన మనిషి శారీరిక దృష్టి కోణం నుండే గాక మానసిక, ఆత్మిక మనోవిజ్ఞానాల్ని అర్థం చేసుకోగలిగిన వారే అధికార వర్గంలో ఉండాలి. ఇటువంటి ఏర్పాటు జరగకుంటే దేశంలో శాంతి రాజాలదు. మానసిక, శారీరికశాంతులు రావు - ఆత్మిక శాంతి ఉండదు. భౌతిక పదార్థాల స్థూల ఉన్నతి ఎంత జరిగినా అది మనసుకు శాంతి నివ్వజాలదు.

సంత్ మతంలో ఉన్న శాఖలు, మండలాలు, తెగలు అన్నిటికన్నీ ఒకే వేదిక పైకి రావాలి. సంత్ మతం అంటే ప్రస్తుతం ఉన్న రాధాస్వామి మతం, కబీర్ మతం, నానక్ మతం మొదలైన వాటికే పరిమితం కాదు. ఆ మాటకొస్తే అన్ని సంప్రదాయల్లోనూ సంతులున్నా శబ్ద ప్రకాశాల అనుభవం పొందిన వారే అసలైన సంతులు. పరమతత్వము, నిజస్వరూపము సమస్త సృష్టి రచనకు, బ్రహ్మాండ లోకాలకూ ఆధారుడుగా ఉన్న అకాలపురుషుని అనుభవం పొందిన మహానుభావులు శాసనంలోకి రావాలి. నాకు ఇప్పటికీ జ్ఞాపకం. నేను కండియా స్టేషన్లో అసిస్టెంట్ స్టేషన్ మాస్టరుగా ఉన్నప్పుడు ఒకసారి నేను విశ్రాంతి విడిదికి వెళ్ళాను. అక్కడ పావురాల్ని, పిల్లుల్ని పెంచుతున్న ఖాన్ సామా ని చూశాను. రెండు పిల్లులు పడుకుని ఉండగా నాలుగు పావురాలు ఆ పిల్లులపై కూర్చుని ఆడుకుంటున్నాయి. పిల్లులకీ, పావురాలకీ ప్రకృతి సహజంగా వైరం. కానీ అక్కడ కలిసి ఆడుకుంటున్నాయి. ఎందుకంటే తమ యజమాని ఒక్కడేనని వాటికి తెలుసు. ప్రస్తుతం సంతులు కూడా ఒకరు మరికరిపట్ల ఈర్ష్య పడుతుంటారు. ఒక సంప్రదాయవాదులు మరొక సంప్రదాయానికి విరుద్ధంగా ప్రచారాలు చేస్తుంటారు. మీరే ఆలోచించండి. వీళ్ళంతా ఒక్క భగవంతుని నమ్మేవారేనా? భగవంతునిపై విశ్వాసం కలవారైతే ఇటువంటి చేయకూడని పన్లు

చేస్తారా? ఆపరమాత్ముడు మనకందరికీ యజమానే! ఈ విశ్వానికే కాదు, సమస్త బ్రహ్మాండాలకు కూడా అధిపతే! అయన్ని కొందరు రాముడని పిల్చుకుంటే మరికొందరు అల్లా అంటారు. కొందరు రాధాస్వామి అని స్మరిస్తారు. ఆ అధిపతి, ఆ పరమాత్ముడు జనన మరణాలకు అతీతుడు. ఇటువంటి పరమతత్వాధారుని ఆదర్శంగా, ఇష్టునిగా చేసుకోనంత వరకు మనిషి సుఖంగా ఉండజాలడు. జనన మరణాల బంధనం నుండి విముక్తుడు కాడు. సృష్టిలో శ్రేష్ఠుడైన వాడు మనిషి. ఎప్పటివరకైతే కనిపించే భగవంతుడైన సాటి మనిషిని సేవించక, అతని బాధల్ని, కష్టాల్ని దూరం చేసేటందుకు ప్రయత్నించక, అతనికి సుఖశాంతులివ్వాలని లక్ష్యం చేసుకోనప్పటి వరకు ఈ కొట్లాటలు, అశాంతి సమాప్తం కావు. కాంగ్రెస్ గానీ, మరో పార్టీ గానీ లక్ష ప్రయత్నాలు చేసినా శాంతిస్థాపన కాజాలదు. కేవలం సంత్ మహాత్ములే సమ దృష్టితో, సాటి మనిషిలో పరమాత్ముని సందర్శించగలరు. సంత్ మతం లేదా పూర్ణ పురుషుల శిక్షణ వ్యాపించనంత వరకు సామాజిక రాజనైతిక మార్గంలో శాంతి స్థాపన జరగదు.

జరుగుతున్న భౌతిక ఉన్నతి అభినందించదగిందే. కానీ మనిషి మానసిక, ఆత్మికస్థితి చాలా దిగజారింది. ఇది అందరికీ అనుభవంలోకి వస్తున్నదే! ప్రస్తుతం దేశం నలుమూలలా అశాంతి వ్యాపించి ఉంది. కాంగ్రెసుకు విరుద్ధంగా పిలుపులు వినవస్తున్నాయి. ఒకవేళ కాంగ్రెస్ పోయి మరొక పార్టీ గద్దె ఎక్కినా దాని పరిస్థితి కూడా దీనిలాగే తయారవుతుంది. ఇంతకంటే హీనస్థితి కూడా రావచ్చు. ఎందుకంటే సాధారణ జనానికి మనసు యొక్క శక్తులు, మనసు యొక్క రూపాలు, మనస్సుకు సంబంధించిన విస్తార జ్ఞానం లేవు. సంకల్పమే అసలైన మూలం. అందుకే నాయకులు "శుభసంకల్పమస్తు" సిద్ధాంతాల వైపుకు ప్రజల ఆలోచనల్ని మళ్ళించే అవసరం ఉంది. మంచి సంతానాన్ని పొందే ఆలోచనలు పెంచాలి. పంటలు పండించినప్పుడు మేలు రకపు దిగుబడిని ఆశిస్తారు. ఆరోగ్యమైన, మంచి పశువుల్ని సమకూర్చాలని చూస్తారు. పదునైన ఆయుధాల్ని తయారుచేస్తారు. మరి సంతానం విషయంలో ఈ జాగ్రత్త ఎందుకు తీసుకోరు? మంచి యోగ్యులైన సంతానాన్ని కనాలని ఎందుకు భావించరు? సంతానానికి శుభసంస్కారాలు, శుభ విచారాలు ఇవ్వటం వైపు ఆసక్తి చూపించటం ఈ దేశపథ ప్రదర్శకుల కర్తవ్యం కాదా? ఉత్తమ సంతానమే భవిష్యత్తులో విశ్వంలో శాంతిని తీసుకురాగలుగుతుంది.

ఏ పనిలో ఎవరు నిపుణులో వారికి ఆయా పనుల్ని, శాఖల్ని అప్పగించాలి. ఉదాహరణకి వైస్‌ఛాన్సలర్లకో, శాస్త్రాధ్యయన పండితులకో, విద్యాశాఖను విద్యామంత్రి పదవిని అప్పగించాలి. బాధ్యతాయుతంగా ఉద్యోగ నిర్వహణ చేసి రిటైర్ అయిన రైల్వే ఆఫీసరును రైల్వేమంత్రిగా నియమించాలి. ఇలాగే ప్రతి విభాగంలో మంత్రులు ఆయా శాఖల్లో నిపుణులై జీవనం గడిపిన వారే అయి ఉండాలి. ఇటువంటి శాసన ప్రణాళిక దేశంలో శాంతి, సుఖం, సమృద్ధి తీసుకువస్తుంది. దేశంలో శాంతి రాకకు కారణం అవుతుంది. ధార్మిక విచారాల వాళ్ళు చాలా వరకు భావుకులై ఉంటారు. భావుకతలో వాళ్ళు ఇతరులని కూడా తమలాగే తయారు చేయాలనుకుంటారు. ఈ భావనలే జీవనం. కానీ భావనా జగతిలో ఎవరైనా సత్యపథ ప్రదర్శకులు దొరకకుంటే మనిషి అతని ఆజ్ఞలో ఉండడు. ఈ భావనలు లాభానికి బదులు హాని కలిగిస్తాయి. ఈ రక్తపాతం, ధార్మిక పోట్లాటలు ఈ భావనల కారణంగానే అవుతాయి. అందుకే జీవించి ఉన్న శాంతమూర్తి సలహాపై నడవటం పరమావశ్యకం. అందుకే నేను పదే పదే చెబుతున్నాను. దేశం యొక్క పగ్గాల్ని ఎవరైనా (ధర్మస్వరూపుని) పూర్ణ పురుషుని ఆధీనం చేసి ఆయన సలహాపై ప్రభుత్వం నడిపించాలి. ప్రతి మండలం, గ్రామాలకు సంబంధించిన వ్యవహారాలు ఆ ప్రాంతంలోని విశేష అనుభవశాలి సలహాలపైనే జరగాలి. మానవత సిద్ధాంతాల్ని త్రికరణ శుద్ధిగా ఆచరించే యోగ్యులే ఎన్నికలలో నిలవాలి.

నోట్:- **1981**లో అమెరికాలో తన శరీరం త్యజించే కొన్ని రోజుల ముందుగా పరమదయాల్ మహారాజ్ తన ఉత్తరాధికారి మానవదయాల్ డాక్టర్ ఐ.సి. శర్మ మహారాజ్ గారితో మర్సి హాస్పిటల్‌లో చెప్పిన ఈ మాటలు అందరూ గమనించాలి.

*"శర్మా! ఈ శతాబ్ది అంతంలో విశ్వంలో పెద్ద ప్రమాదం వస్తుంది. భూకంపాలు, వరదలు వంటి ప్రకృతి కోపానికి సగం జనాభా గురై సమాప్తమవుతుంది. ఈ భయంకర ప్రళయం నుండి భారతదేశం కూడా తప్పించుకోజాలదు. ఈ వినాశనం తరువాత సత్య మానవతా ధర్మం యొక్క స్థాపన అవుతుంది. అప్పుడు విశ్వంలో శాంతి నెలకొంటుంది. ఇంతకంటే ముందు శాంతి రాదు".*

# బసంత పంచమి
# సంత్ సద్గురు వక్త
# పరమదయాల్ ఫకీర్‌చంద్‌జీ మహారాజ్
# సత్సంగం

**(హన్మకొండ 3-2-1979)**

రాధాస్వామి!

నేను నా ఆత్మను ప్రశ్నిస్తాను.

"ఫకీర్‌చంద్! నీ రూపం ఎందరిలోనో ప్రకటమవుతుందని చెబుతున్నారు. నువ్వు వాళ్ళ అంతరంలోకి వెళ్తున్నావా? అని నన్ను నేను నిలదీసుకుంటూ ఉంటాను. నిజానికి నేనెవ్వరి ఆంతర్యంలోకీ వెళ్ళటం లేదు. సహాయం అందించను. దీనిని బట్టి నాలో ప్రకటమైన రూపాలు కూడా నా మనస్సు ఆలోచనా విచారాలే నన్న నిర్ధారణకి వచ్చాను"

నేను సత్యానికి పరదాలు కప్పి దాచదలచుకోలేదు. కబీర్, దాతాదయాల్ ఈ విషయంలో సైగ చేసి తెలిపారు. కాని స్పష్టంగా చెప్పలేదు. ఇదే అర్థం వచ్చేలా వేరే మాటల్లో మరుగున పెట్టి తెలిపారు. కాని నేను చెబుతున్నంత సూటిగా చెప్పలేదు. ఒకవేళ ఈనాడు కబీర్ జీవించి ఉంటే నేనాయన్ని నిలదీసేవాణ్ణి. "నువ్వు అసలు సంగతిని మరుగుపెట్టి, సూటిగా స్పష్టంగా చెప్పక నా జీవితాన్ని ఎందుకు కష్టనష్టాల పాల్జేశావని అడుగుదామన్పిస్తూ ఉంటుంది. శరీరాన్ని త్యజించే ముందు శిక్షణలో మార్పు తెమ్మని దాతాదయాల్ నన్ను ఆదేశించాడు. నేను శిక్షణని మారుస్తున్నాను.

"ఫకీర్! సత్యమైన సద్గురువు నీకు సత్సంగి రూపంలో దర్శనమిస్తాడు" అని ఆయన చెప్పాడు. అందుకే మీరే నా సత్యసద్గురువులు. మీ వల్లనే నా కళ్ళు తెరుచుకున్నాయి. మీకు సహాయపడిన రూపం నాదే కావచ్చు. కానీ నేను కాదు. అటువంటప్పుడు నాలో ప్రగటమైన రూపాలన్నీ నా ఆలోచనా విచారాలే నన్న వాస్తవంపై నాకు నమ్మకం కుదిరి తీరాలి. ఆలోచనా విచారాల్లో చాలా బలం ఉంది. నువ్వెలా ఎలా ఆలోచిస్తావో అలా అలా జరుగుతూ ఉంటుంది. మంచి ఆలోచించినా, చెడు ఆలోచించినా...! నేను నా జీవితంలో ఎదుర్కొన్న ఒక అనుభవం చెబుతాను

వినండి.... నా చిన్నప్పుడు వజీర్‌చంద్ అని నాకంటే చిన్నవాడు తమ్ముడు ఉండేవాడు. ఓ రోజు మేమిద్దరం ఆడుకుంటున్నాం. ఆటల్లో అతను కిందపడ్డాడు. నేను అతనిపై పడ్డాను. ఇది మా అమ్మ చూసింది. కింద పడ్డప్పుడు తమ్ముడికంటే నాకే ఎక్కువగా దెబ్బ తగిలింది. కాని మా అమ్మ వచ్చి నన్ను నాలుగైదు చెంప దెబ్బలు కొట్టింది. మళ్ళీ వజీరుచంద్‌ను, నాకిచ్చి ఎత్తుకుని ఆడించమంది. నేను రొట్టెలు చేయవలసి ఉంది అంటూ వంటింట్లోకి వెళ్ళిపోయింది. నాకు దుఃఖం ఉబికి వచ్చింది. అయినా తమ్ముణ్ణి ఎత్తుకుని అక్కడి నుండి ఇంటి బయటికి వచ్చేశాను. ఆ క్షణంలో భగవంతుని ఇలా ప్రార్థించాను. " ఓ రామా! వీడి కారణంగా రోజూ నేను దెబ్బలు తినవలసి వస్తోంది. వీణ్ణయినా చంపెయ్యి లేదా నన్నయినా చంపేసెయ్" అనుకున్నాను మౌనంగా. ఆరు నెలల లోపే నా తమ్ముడు చనిపోయాడు. చూడు! ఆలోచనలో, విచారంలో ఎంత బలం ఉన్నదో? ఏదైనా ఒక కోరికను తీసుకుని అభ్యాసంలో కూర్చో. సహస్రదళ కమలం స్థానంలో సాధన చేస్తే నీ కోరిక సఫలమవుతుంది. సఫలం కాకుంటే అది నీ సాధనలోనో, నీలోనో ఉన్న లోపమే తప్ప ఇచ్చేవాడిది కాదు. అడగండి! లభిస్తుంది. అడిగే పద్ధతిలో అడగండి. తలుపు తట్టండి - తెరుచుకుంటుంది. ఎవరితో నైనా శత్రుత్వం పెంచుకొనడానికి అభ్యాసం చెయ్యకండి. అది నీ శత్రువుకి నష్టం కలిగించడమే గాక నీకూ నష్టం కలిగిస్తుంది. ఎవరికీ చెడు కోరవద్దు. నీ నడవడిను శుద్ధిగా ఉంచుకో. నీకేది లభించినా అది పూర్వజన్మ కర్మఫలమో లేక ఈ జన్మ కర్మఫలమో లభిస్తున్నది. కర్మభోగం ఎవరినీ విడిచిపెట్టలేదు. బాబా సావన్ సింగ్ కాన్సర్‌తో మరణించాడు. తులసీదాస్ స్థితి ఏమైంది? నా స్థితి ఏం కానుందో నాకు తెలియదు. సంత్ చేతిలో ఏదైనా బాగుచేసే శక్తి ఉంటే తన వ్యాధిని తాను తగ్గేలా చేసుకోడా? తమ దుఃఖాన్ని దూరం చేసుకోలేని గురువులు నీకు తగ్గించగలుగుతారని ఎలా అనుకుంటావు? ఈ మోసగాళ్ళైన గురువులు మనల్ని దోచుకుతిన్నారు. మనం మన పిల్లల కడుపులు కొట్టి రూపాయలందిస్తుంటాం. కొందరు గురువులు అంటుంటారు. 'నామదానం తీసుకో. నీ చరమదశలో గురువు వచ్చి నిన్ను సత్‌లోకానికి తీసుకుపోతాడు' అని. ఇది పచ్చిఅబద్ధం. ఈ దోపిడీ గురువుల నుండి తప్పించుకొనండి. రూపాయలివ్వడం వలన "అనామి" ధామానికి చేరుకునేలా అయితే, సత్ లోకానికి వెళ్ళగలిగితే, నావతీరం చేరితే ఈ పెద్ద పెద్ద షావుకారులు లక్షల రూపాయలిచ్చి భవసాగరాన్ని దాటిపోయేవారు. మానవతామందిరంలో పది గదులు కట్టించడం వలన, బాబా ఫకీరుకు బట్టలివ్వటం వలన నీ జనన మరణాల పరిభ్రమణం ఆగదు. చావు పుట్టుకల నుండి తప్పించుకోలేవు.

మరి ఎవరు సాయపడతారు అనే ప్రశ్నకు సమాధానం ఉంది. నీవు చేసిన శుభకర్మలకు ఫలితంగా ఏదో ఒక రూపంలో నీకు సహాయం అందుతుంది. నేను స్పష్టంగా, సూటిగా చెబుతున్నాను. ముసుగుల్లో, పరదాల్లో దాచదలచుకోలేదు. ఒక వేళ తెరలు పెడితే నేను చిక్కువడిపోతానని నాకు తెలుసు. ఎవరి వస్తువునూ తీసుకోకండి. ఒక వేళ తీసుకుంటే వారి రుణంలో నువ్వుండిపోతావు. ఈ టోపీని నాకొక సత్సంగి ఇచ్చాడు. నేను నిరాకరించాను. వద్దన్నాను. అతడు బలవంతపెట్టాడు. అతనికి నేను నా మరో టోపీ ఇచ్చి అతనిచ్చిన టోపీ తీసుకున్నాను. సికింద్రాబాద్‌లో భోజనం చేశాను. దానికి బదులుగా అక్కడ పది రూపాయలిచ్చి వచ్చాను. ఎవరిదైనా తీసుకుంటే అది వాళ్ళకి మళ్ళీ తీర్చక తప్పదు. తీర్చవలసి వుంటుంది. ఎవరి దగ్గరా వడ్డీ తీసుకోరాదు. బ్యాంక్ వడ్డీ తీసుకోవటం కూడా పాపమేనంటాన్నేను. నీ రొట్టె నువ్వు సంపాదించుకుని తిను. ఇతరులకి సహాయం చెయ్యి. తల్లి దండ్రి, అన్నా, చెల్లి, ముసలి అత్తమామలకి సేవ చెయ్యి. పరస్పరం ప్రేమగా వ్యవహరించు. ఏ ఇంట్లోనైతే భార్యాభర్తలకీ, తండ్రీకొడుకులకీ, అన్నదమ్ములకీ మధ్య కలహాలున్నాయో ఆ ఇంట్లో ఏదో ఒక రకమైన నష్టం కలిగితీరుతుంది. అందుకే ఇళ్ళలో శాంతి నెలకొని ఉండేలా చూడండి. మనసును శుద్ధిగా ఉంచుకొనండి. ఎవరితోనూ మోసం దగా చేయకండి. బ్రహ్మచర్యాన్ని పాటించండి. పిల్లల్ని పిల్లల దృష్టితోనే కనండి. మీరు స్వార్థంతో స్త్రీ దగ్గరికి వెళ్తారు. పిల్లవాడు కడుపులోకి వచ్చాడు. ఏ పిల్లవాడినైతే నువ్వు ఆహ్వానించలేదో, వాడి దగ్గర నుండి 'ప్రేమ' లభించాలని ఎందుకు ఆశిస్తావు? ఆహ్వానించని తల్లిదండ్రుల పట్ల పిల్లలు విముఖంగా ఉంటారు. నేను నా సిగ్గు విడిచి, ముఖాన్ని నలుపు చేసుకుని నా వ్యక్తి గత జీవితానుభవం చెబుతున్నాను. వేరే ఏ గురువులైనా ఇలా చెప్పుకుంటారా? నాకొక కుమార్తె ఉంది. ఆ అమ్మాయి కావాలని నేను కానీ, నా భార్య కానీ అనుకోలేదు. ఆ అమ్మాయి గర్భంలో ప్రవేశించినపుడు ఆ సంతానం వద్దనుకుని నా భార్య మందు లేవో వేసుకుంది. అయినా ఆ అమ్మాయి జన్మించింది. చిన్నప్పటినుండి ఆ నా కూతురు తల్లికి ఎదురు సమాధానాలు చెబుతుండేది. తల్లి ఒకటంటే రెండు కటువైన జవాబులిచ్చేది. "ఊరందరికీ నీతులు బోధిస్తావు. ఇంట్లో కూతుర్ని పట్టించుకోవు" అని నా భార్య నన్ను నిలదీసి ప్రశ్నించేది.

ఒకరోజు మా అమ్మాయిని పిల్చి అడిగాను. "బిడ్డా! విషయమేమిటి? ఎందుకు మీ అమ్మతో పోట్లాడుతుంటావు" అన్నాను.అందుకు ఆమె "నాన్నగారూ! ఇలా పోట్లాడొద్దని, తగవు వేసుకోవద్దని, ఎదురుజవాబు లివ్వవద్దని నేనెన్ని సార్లో

అనుకుంటాను. తరువాత ఏడుస్తుంటాను. ఆ క్షణంలో నాకేమవుతుందో కానీ.. వద్దనుకున్నా ఆగలేను. అమ్మతో పోట్లాడుతుంటాను...'' అంది. బాధపడుతూ. చూడండి! ఇలా ఎందుకు జరిగింది? అ అమ్మాయి జన్మించబోయినపుడు నా భార్య ఆహ్వానించలేదు. బిడ్డరాకకు సంతోషించలేదు. రాకుంటే బాగుండుననుకుంది. రానివ్వకుండా నిరోధించేందుకు ప్రయత్నించింది. పిలవని పేరంటంగా అయాచితంగా వచ్చిన ఇలాంటి సంతానానికి కన్నవారిపై ప్రేమ ఎలా ఉంటుంది? అందుకే తల్లిదండ్రుల మాటలు, అభిప్రాయాలు వారికి నచ్చవు.

ఎవరి మనసూ నొప్పించకు, నువ్వు కాలిపో-కానీ ఇతరుల్ని కాలనివ్వకు, బాధలకు, మంటలకు నువ్వు ఆహుతి అయినా సరే కానీ నీ వలన ఇతరులకి బాధలు మంటలు అంటనివ్వకు. పిల్లలకేమీ తెలియదు అనుకోకు. వారి మనస్సుల్ని నొప్పించకు. ఎంతగావాళ్ళు వేధించినా కొట్టవద్దు. ఒకవేళ కొడితే ఆక్షణంలో వారి మనసులోనుండే వెలువడిన 'హాహా కారం' నిన్ను తినేస్తుంది. ఎవరితోనూ ఈ హాహాకారం తీసుకోకు. తను చేస్తున్నది తప్పని పిల్లవాడికి తెలియదు. అటువంటప్పుడు నువ్వు దండిస్తే ఆ పాపం నీదే అవుతుంది. నువ్వు కన్నవాడే అవుగాక! నువ్వు పోషిస్తున్న వాడే అవుగాక! వాడి మనస్సును దుఃఖపెట్టే హక్కు నీకు లేదు. వాడిని బాధపెట్టటం కూడా పాపమే! నిజానికి పిల్లల్ని కనటమే మహాపాపం. నన్ను సద్గురువుగా భావించేవారిని నా సద్గురువుగా భావిస్తాను. నేనిక్కడి నుండి ఇప్పుడు బొంబాయికి వెళ్తున్నాను. అక్కడ నిర్మలాదేవిని కలుసుకుంటాను. ఆమెకి నమస్కరిస్తాను. "బిడ్డా! నువ్వు నా సద్గురు"వని చెబుతాను. ఎందుకు? ఆమె ఉత్తరం రాసింది. ఆమె బొంబాయి నుండి శ్రీనగర్‌కి వెళ్ళిందట. అక్కడ వరదలు వచ్చాయి. ఆమె నీళ్ళలో నిల్చోగానే కాలుజారిందట. ఆమె నీళ్ళలో కొట్టుకుని పోసాగింది. సుడిగుండంలో నిర్మలాదేవి మునిగి చనిపోయే ప్రమాదం ఎదురైంది. అప్పుడు ఆ క్షణంలో నేనామెచెయ్యి పట్టుకుని ఒడ్డుకు లాక్కువచ్చి నీవింకా పని చెయ్యవలసి ఉంది అని చెప్పానట! ఒక పెట్టె నిండా ఆల్బొకారాపళ్ళు, మరో పెట్టెనిండా యాపిల్‌పళ్ళు పంపించి ఉత్తరం రాసింది. "నేను చెయ్యవలసిన పని ఏమిటో చెప్పమని".... ఈ విషయాలేవీ నాకు తెలియదు. మరి నేను వెళ్ళానని ఎట్లా ఒప్పుకుంటాను? నేను పోలేదు. ఆ పోయిందెవరో, ఆమె ఇంకా ఏం పని చెయ్యవలసి ఉందో నాకు తెలియదు. ఇదంతా ఆమె విశ్వాసానికి, ప్రేమకు ఫలితం! ఒక వేళ నేనీ సత్యాన్ని మరుగుపరిచి పరదాలో ఉంచితే ఈ ప్రాపంచిక వ్యామోహంలో చిక్కు[illegible]తాను. మరో జన్మ ఎత్తవలసి

వస్తుంది. ఇప్పుడు - నేను వణికిపోతుంటాను. ఎక్కడ మళ్ళీ జన్మమెత్తవలసి వస్తుందోనని. పుడితే ఏం సుఖం చెప్పండి! తొమ్మిదినెలలు తల్లి గర్భంలో కాళ్ళు పైకి, తలకిందికి చేసి ఉండాలి. పుట్టినప్పటినుండి కష్టాలే కదా! మళ్ళీ పుడితే ఎలా అని భయపడుతుంటాను. పసి తనంలో ఏం నొప్పో చెప్పడానికి మాటలు రావు. రోగం ఒకటైతే తల్లి మరో మందు వేస్తుంది. మరికాస్త పెరిగాక స్కూలుకు పంపిస్తుంది. అక్కడ మాస్టరు కొడతాడు. ఇంట్లో అమ్మ చేత దెబ్బలు తినాల్సి వస్తుంది. చిన్న వయసులో ఇలా జరిగితే పెరిగి పెద్దయ్యాక భార్య వస్తుంది. రక్తం పీలుస్తుంది. అందుకే ఈ మోహపాశాల్లో నేను చిక్కుకోదలచుకోలేదు. మా అమ్మ చనిపోయినప్పుడు కూడా నేను ఏడవలేదు. తండ్రిపోయాడు. ఏడవలేదు. భార్యపోయింది. ఏడవలేదు. నా సద్గురువు దాతా దయాల్ పోయాడు అప్పుడూ నేనేడవలేదు. కాని ఒక అమ్మాయి పెళ్ళైపోతుంటే కన్నీళ్ళు పెట్టుకున్నాను. ఇంటికి వచ్చాక స్పృహ వచ్చినట్లయింది. ఎందుకిలా జరిగింది నా ప్రమేయం లేకుండానే కంట నీరొచ్చిందెందుకని ఆలోచించాను. పడిపోయాను. మోహంలో చిక్కుకున్నాను. గురువెవరు? సాకార స్థూల రూపం కాదు. గురుచరణాలు ప్రకాశం. ప్రకాశమే గురు చరణాలు. సహస్రదళ కమలం స్థానంలో మనసును ఏకాగ్రం చేసి మూర్తిని, రూపాన్ని ప్రగటించుకోండి. ఏ కోరికతో అభ్యాసానికి కూర్చుంటే ఆ కోరిక సఫలం అవుతుంది. నన్ను విశ్వసించుమనీ, నా రూపం తయారుచేసుకొమ్మని నేను చెప్పను. నీకు ఎవరిపై నమ్మకం ఉంటే వారిని నమ్ముకో. పరిపూర్ణంగా నమ్ముకో. రాముడు, కృష్ణుడు, హనుమంతుడు, దుర్గ ఎవరినో ఒక్కరినో పూజించు. పూర్ణంగా విశ్వసించు. ఇవాళ రాముణ్ణి, రేపు కృష్ణుణ్ణి ఎల్లుండి దుర్గను పూజించటం వలన లాభం ఉండదు. చాకలి వాడి కుక్క ఇటూ ఇంటికీ, అటురేవుకీ కాక అటు ఇటూ తిరిగినట్లు వృధా అవుతుంది. నేను అమూల్యమైన ముత్యాల్ని విరజిమ్ముతున్నాను. ఈ ముత్యాల్ని గ్రహించే శక్తి మీలో లేదని నాకు తెలుసు. కానీ నేను చెబుతున్నాను. చెప్పవలసి వస్తోంది. ఇది నా కర్మం. నా గురువు నా మెడలో తాడు వేశాడు. ఆజ్ఞ ఇచ్చాడు. శిక్షణను మార్పమన్నాడు.

" తూతో ఆయా నర దేహీ మే ధర ఫకీర్ కా బేషా
దు:ఖీ జీవ్ కో అంగ్ లగాకర్ లేజా గురుకీ దేశా "

ఆయన నాకు మూడు పనులు అప్పగించాడు. ఒకటి (1) నిబల, అబల, అజ్ఞానులైన జీవులకి సహాయమందించి ఉద్ధరించమని, (2) రెండవది - జగత్

కళ్యాణానికి దోహదపడమని (3) మూడవది జీవులను భవసాగరం నుండి దాటించమని. గురువంటే గురువు శరీరం కాదు. చర్మంతో చేసిన ఈ చెయ్యి కాదు. అంగ్ లగాకర్ లేజా గురుకీ దేశా అన్నాడు మరి! అంటే గురువచనాలే.

బచన్ సునే - సున్ సున్ కర్ నిత్
మన్ మే గునే - గున్ గున్ కర్ లే ......

గురువు వచనాలను విని, మననం చేసుకొని ఆచరించు. జీవితంలో, అనుభవంలో ఆచరణలో పెట్టకుంటే, ఆచరించకుంటే లాభమేమీ లేదు.

మనస్సు యొక్క ప్రవృత్తులు నాలుగు. అనేక వాదం, ఏకతావాదం, ద్వైతవాదం, అద్వైత వాదం. అనేక వాదమంటే ఏమిటి? మనస్సు ఆలోచనా విచారాలు అనేకం మీరు చూస్తుంటారు. దార్లో వెళ్తున్నప్పుడూ, ఇంట్లో ఉన్నప్పుడూ, సదాసర్వదా మనస్సు ఎంతగా ఆలోచిస్తుందో అందరికీ తెలిసిందే. దార్లో వెళ్ళేటప్పుడు కొందరు వేళ్ళు లెక్కపెట్టుకుంటూ పోతుంటారు. కొందరు తమలో తామే ఏదో మాట్లాడుకుంటూ ఉంటారు. అప్పుడు వారిమనస్సు పరిపరివిధాల ఆలోచిస్తుంటుంది. ఇది అనేకవాదం.

ఇక ఏకతావాదం. ఏకతా వాదమంటే ఏమిటి? ఏదో ఒక ఆకృతిని మనసులో నిల్పుకుని దానిని గురించే ఆలోచిస్తూ మనస్సు నిమగ్నమవటం ఏకతా వాదం. ఇక ద్వైత వాదం గురించి ఆలోచిస్తే ద్వైతం అంటే రెండు. ఇక్కడ రూపదర్శనం అవుతుంది. ఇది ద్వైతవాదం. ఈ ప్రదర్శనంతో ఆనందం పొందుతారు. చివరిది. అద్వైత వాదం. అక్కడ రూపులేదు. రంగు లేదు. నీవు లేవు, నేను లేను.

మీరు ప్రపంచంలో ఉంటున్నారు. ప్రపంచంలో జరిగే స్థూల సంఘటనల్ని ఉదాహరణగా చెబితే పై వాదాలు మరింత సులభంగా మీకు బోధపడతాయను కుంటున్నాను.

అనేక వాదం:- ఉదాహరణకు పెళ్ళిని తీసుకోండి. పెళ్ళికి చాలా మంది హాజరవుతారు. ఎందరెందరో, ఎన్నెన్నో రకాల వ్యక్తులు, అలంకరణలు, ఆలోచనలు విభిన్నమైన అనేక రకాల వారు కన్పిస్తారు. ఇది అనేక వాదానికి ఉదాహరణ. ఏకవాదం అంటే వివాహానంతరం అందరూ వెళ్ళిపోగా పెళ్ళి కొడుకు - పెళ్ళి కూతురు పురుషుడు - స్త్రీ ఇద్దరే మిగిలిపోతారు.

మూడవది ద్వైతవాదం. ఇక్కడ పెళ్ళి కొడుకు, పెళ్ళి కూతురు అంటే భార్యాభర్తలిద్దరూ ఒకర్నొకరు చూసి ఆనందం పొందుతారు. నాలుగవది అద్వైత

వాదం. కొన్ని రోజుల తదుపరి ఒకరిపై మరొకరికి మోహం తొలగిపోతుంది. అద్వైత వాదంలోకి వెళ్ళాక ఇది బోధపడుతుంది. నీవెవరివో అర్థమవుతుంది. నేనెవరినో నాకు తెలిసిపోయింది. నేను సముద్రంలోని బిందువుని. ఏ ఇంటినుండి, ఏ అగమధామం నుండి ఈ లోకంలోకి వచ్చానో ఆ ఇంటికి, నిజగృహానికి వెళ్ళాలని మనసారా వాంఛిస్తున్నాను. మీరెవరైనా మీ నిజగృహానికి చేరుకునే తపనతో నా దగ్గరికొస్తున్నారా? రావటం లేదు. మీరు ఈ లోకంలోని వస్తువులు కావాలని కోరికలతో నా దగ్గరికి వస్తుంటారు. భగవంతుడు ఎక్కడో లేదు. ఎక్కడున్నాడు? నీలో నాలో అందరిలో ఆత్మరూపంలో ఉన్నాడు. ప్రతి ఒక్క ఆత్మ ఆ పరబ్రహ్మ స్వరూపమే! ఎలాగైతే సూర్యుని కిరణాలు భూమిపై ప్రసరించి మళ్ళీ సాయంత్రం సూర్యునిలో విలీనమవుతాయో ఈ ఆత్మలు కూడా పరమాత్ముని నుండి వెలువడి భూమిపైకి వచ్చాయి. ఇవి మళ్ళీ ఆయనలో విలీనం కావల్సి ఉంది. పరమాత్ముడు ఇక్కడుండడు. ఒకవేళ సూర్యుడు భూమి పైకి వస్తే ఎవరూ బ్రతకజాలరు. అలాగే పరమాత్ముడు ఇక్కడికి వస్తే ఎవరూ మిగలరు. అన్నీ సర్వం సహా తనే విశ్వవ్యాప్తిగా నిండిపోతాడు.

ఏదైనా వస్తువును గట్టిగా పట్టుకుంటే నీ ముఖం ఎర్రగా మారుతుంది. అవునా? అలాగే అన్ని ఇంద్రియాల్ని ఏకాగ్రం చేసి అభ్యాసంలో కూర్చుంటే మనస్సు ఇంద్రియాల ఏకాగ్రత వలన ఎరుపుదనం ప్రభవిస్తుంది. అప్పుడు నీకు దర్శనం లభిస్తుంది. నీవు నదిలో స్నానం చెయ్యకపోతే కనీసం తీరంలోనైనా కూర్చో. అలలనైనా చూడగలుగుతావు. నేనేం చెబుతున్నానో ఆలోచించు ఎలక్ట్రోమోటివ్ ఫోర్స్ నుండి విద్యుత్తు వచ్చినట్లే పరమాత్మ నుండి కాంతి వస్తుంది. పరమాత్మణ్ణి ఎలక్ట్రోమోటివ్ ఫోర్స్ అనవచ్చు.

నేను చెబుతున్నదే నిజమని, ఇదే ఆఖరు నిర్ణయం అని నేను అనను. నా కర్తమైన విషయం మీకు చెప్పాను. మీకు నచ్చితే, ఇష్టమైతే ఆలోచించండి. లేకుంటే లేదు. నా సత్సంగానికి రమ్మని నేనెవ్వరినీ పిలవడానికి వెళ్ళను. మనసైతే రండి. లేకుంటే మానేయండి. మీకిష్టముంటే మందిరానికి నాలుగు పైసలివ్వండి. లేకుంటే ఇవ్వకండి. మందిరం నడవకపోతే మూసేస్తాను. మందిరం మోహంలో పడి నా జన్మను దుర్వినియోగపరుచుకోను. ప్రస్తుతం కొందరికి సత్సంగానికి రావడం అలవాటైపోయి వస్తుంటారు. చూద్దాం. హోషియార్‌పూర్ నుండి ఓ కోతి వచ్చిందట. ఎలా ఆడుతుందో అని వస్తారు. నా ప్రవచనాలను విని ఇంటికి వెళ్ళి ఆలోచించండి. ఆచరించండి. ఉద్ధరింపబడతారు. లేకుంటే లేదు. ఇది మీమీ ఇష్టం.

ఇది జీవన్ముక్త అవస్థ. ప్రపంచమంతా మాయ. అంటే జగత్తు మిథ్య కాదు. మీలో చెలరేగే ఆలోచనలు మిథ్య. నేను అనామిధామం నుండి ఫకీర్ దేహంలో వచ్చాను. అందరితో మధురంగా మాట్లాడండి. ఎవరి మనసునూ నొప్పించకండి. ఇళ్ళల్లో శాంతిని నెలకొల్పండి. మనస్సు, వచనం, కర్మలతో పరిశుద్ధంగా ఉండండి. మీ రొట్టె మీరే సంపాదించుకుని తినండి. ఎవరిపైనా ఆధారపడి భారం వెయ్యకండి. మోసగాళ్ళైన గురువుల వలలో చిక్కుకుని జీవితాలను వ్యర్థ పరచుకోకండి. మీ అంతరంలో కూర్చుని ఆ భగవంతుని సత్యమైన మనస్సుతో ప్రార్థించండి. మీ పిలుపులో ఆర్తి ఉంటే ప్రకృతి ఏదో ఏర్పాటు చేస్తుంది. ఇచ్చేవాడు మీ అంతరంలోనే ఉన్నాడు.

అందరికీ శాంతి - అందరికీ రాధాస్వామి.